ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 27, పేజీలు : 12 వెల : 6.50

ఇ-సంజీవని యాప్‌తో 10 కోట్ల మందికి లబ్ధి 5లో

సముద్రంలో ఓడ మునక: 43 మంది మృతి

# సిసోడియా అరెస్టు

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక మలుపు

### 8 గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి ఢిల్లీ డిప్యూటీ సిఎంను అరెస్టు చేసిన సిబిఐ

### ఈ కేసులో ఇప్పటిదాకా అరెస్టయినవారు 12 మంది

### ఢిల్లీ అంతటా భారీ భద్రత



ఆదివారం సిసోడియాను అరెస్టుచేసి తీసుకెళుతున్న పోలీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం ఆదివారం నాడు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో మొదటి నుంచి మొదటి ముద్దాయిగా సిబిఐ చెబుతూ వచ్చిన ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను ఎనిమిదిన్నర గంటల సుధీర్ఘ విచారణ తరువాత సిబిఐ అధికారులు ఆదివారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో అరెస్టు చేశారు. ఉదయం నుంచి ఢిల్లీలో జరిగిన నాటకీయ పరిణామాల మధ్య 11 గంటల సమయంలో సిసోడియా భారీ కాన్వాయ్‌తో సిబిఐ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లారు. అంతకు ముందే ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈరోజు తనను అరెస్టు చేసే అవకాశాలున్నాయని, తాను జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా వున్నానని తెలిపారు. సిసోడియా అరెస్టుతో ఈ కేసులో సిబిఐ అరెస్టు చేసిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఇంతకు ముందు విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, గోరంట్ల బుచ్చిబాబులను అరెస్టు చేసిన సిబిఐ తాజాగా ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను కటకటాల్లో నెట్టింది. కాగా సిసోడియా అరెస్టుపై ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు. కేంద్రంలోని బిజెపి సర్కారు కావాలనే తమను టార్గెట్ చేసిందని, దీనివల్ల వారికి ఒరిగేది ఏమీ వుండదని ఆయన అన్నారు. కాగా సిసోడియాను సోమవారం నాడు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచనున్నారు.

మరోవైపు సిసోడియాను మరింతగా విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని సిబిఐ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేయనుంది. సిసోడియా అరెస్టు క్రమంలో సిబిఐ ప్రధాన కార్యాలయ సమీపంలో 144 సెక్షన్ అమలు చేశారు. సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో సిబిఐ విచారణకు సంబంధించి దాదాపు ఏడాది తరువాత కీలక పరిణామాలు ≫2





# మార్చి 14 నుంచి అసెంబ్లీ సమావేశాలు

## 17న బడ్జెట్ సమర్పించే అవకాశం

## తొలిరోజునే కొత్త గవర్నర్ ప్రసంగం

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు మార్చి14న జరుగనున్నాయి, ఈ సమావేశాల్లో తొలి రోజునే శాసనసభ, శాసన మండలిలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. గవర్నర్ ప్రసంగానికి 15వ తేదిన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ప్రవేశపెడతారు. అదే రోజున ముఖ్య మంత్రి వైఎస్ జగన్ సమాధానం ఇస్తారు. సభలను 10 నుంచి 12 రోజుల్లో ముగించే దిశలో కార్యాచరణ రూపొందించారు. సమావేశాల్లో కీలకమైన బడ్జెట్‌ను 17వ తేదిన ప్రవేశపెడతారు. సమావేశాలకు ఉగాది సందర్భంగా మార్చి22న,ఆ మరుసటి దినాన శెలవులను ఇచ్చే అవకాశాలున్నాయి. విశాఖలో మార్చి 28,29 తేదిల్లో జీ-20 సదస్సులు జరుగుతాయి. ఆ దృష్ట్యా అసెంబ్లీ సమావేశాలను వాటికన్నా ముందుగా 25వతేది, తప్పితే 27వ తేదిన ముగిస్తారు. ఈ సమావేశాల్లో పరిపాలనా వికేంద్రీకరణ,రాజధానుల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించే అవకాశంగాని, తీర్మానం చేసే అవకాశంగాని లేదంటున్నారు.

ఈ వ్యవహారం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఆ దిశలో చర్చ అనవసరం అని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అయితే విశాఖపట్టణానికి తాను కార్యనిర్వాహణ అంశాల పరంగా వెళ్లడం, తన మజిలీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై సిఎం జగన్ ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశాలున్నాయని ≫2



# జోడో-2కు రాహుల్ సిద్ధం

## ఈసారి తూర్పు నుంచి పశ్చిమకు యాత్ర

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 26:** భారత్‌జోడో యాత్రను విజయవంతంగా ముగించిన ఎఐసిసి మాజీఅధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఈసారి తూర్పు నుంచి పశ్చిమప్రాంతానికిపాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. భారత్‌జోడో యాత్రను అన్ని వాతావరణాల్లోను విజయవంతంగా ముగించిన కారణంగా ప్రజలసమస్యలను మరింతగా అవగాహన చేసుకునేందుకు వీలయిందని, విద్వేష ప్రచారాలు, నిరుద్యోగం ఏ స్థాయిలో ఉందోకూడా ప్రజలు తెలియ జెప్పారని ఎఐసిసికార్యదర్శి జైరామ్‌రమేష్ చెప్పారు. ఒక తపస్య మాదిరిగా రాహుల్ భారత్ జోడోయాత్రను ముందుకు తీసుకెళ్లార న్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహించిన ఈ జోడోయాత్రలో వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు వివిధ రంగాలప్రముఖులు కూడా పాల్గొన్నా రన్నారు. ఇపుడు తూర్పునుంచి పశ్చిమ ప్రాంతానికి యాత్ర నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు వేస్తోందన్నారు. అరుణా చల్‌ప్రదేశ్‌లోని పాశి ఘాట్ నుంచి గుజరాత్ లోని పోర్బందర్‌వరకూ ఈ యాత్ర జరుగుతుందని తెలిపారు. ఈయాత్ర జోడోయాత్ర కంటే ≫2

# లారీని ఢీకొన్న కారు

## కుప్పంలో దుర్ఘటన

## ముగ్గురు విద్యార్థులు మృతి

**కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలో గుడుపల్లె మండలం శెట్టిపల్లి వద్ద ఆదివారం వేకువ జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వైద్య విద్యార్థులు, ఓ ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం చెందాడు. ఈసంఘటనకు సంబంధించి రూరల్ సిఐ రియాజ్ అహ్మద్, గుడుపల్లె ఎస్సై రామాంజనేయులు తెలిపిన మేరకు వివరాలిలా.. నెల్లూరు జిల్లా పెనుంబర్తి గ్రామానికి చెందిన సచీంద్రరెడ్డి కుమారుడు శ్రీవికాస్‌రెడ్డి (21), అన్నమయ్య జిల్లా రెడ్డి వారిపల్లికి చెందిన సుబ్బారాయుడు కుమారుడు తలారి ప్రవీణ్‌కుమార్ (24)లు కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో చదువుతున్నారు. వీరిలో శ్రీవికాస్‌రెడ్డి ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం, ప్రవీణ్‌కుమార్ మూడో సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్నాడు. వీరిలో ఒకరి జన్మదినం నేపథ్యంలో మదనపల్లి మిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో చదువుతున్న ≫2

# ఎస్సీ, ఎస్టీల పరిరక్షణకు చర్యలు

## ● అత్యాచార నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు ● అత్యాచారం, హత్యకు గురైనవారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ● బాధితులకు రూ. 10 లక్షల దాకా పరిహారం: సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక పరిరక్షణ కోసం పూర్తి స్థాయి కార్యచరణను ప్రభుత్వం చేపట్టింది. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు ఆయా కేసుల విచారణ వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంది. ఈ కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంది. ఈ కేసులో దోషులు తప్పించుకోకుండా అన్ని సాక్ష్యాధారాలను సేకరించాలని సిఎం జగన్ పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. అంతేకాకుండా ఎస్టీ,ఎస్సీ అత్యాచార నిరోధక చట్ట పరిధిలో కేసుల విచారణ వేగవంతంగా జరగాలని ఎపి సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరగాలన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఈ అంశంపై స్పష్టమైన విధి,విధానాలతో కార్యచరణకు దిగాలన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై.వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులకు వ్యతిరేకంగా రూపొందించిన చట్టంపై ప్రజలందరికి, కీలకంగా దళిత, గిరిజన, ఆదివాసీ వర్గాలకు విస్తృత ప్రచారంద్వారా అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను అడ్డుకునేందుకు యత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేసేందుకు పూర్తి స్థాయి నిఘాను ఏర్పాటు చేసింది. ఎస్టీ.,ఎస్సీ అత్యాచార చట్టాల పరిధిలో ఏ కేసు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఎస్టీ,ఎస్సీ వర్గాలకు చెందిన బాలికలపై లైంగిక వేధింపులు, దాడులు, అత్యాచార ఘటనల్లో దోషులను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని నిర్ణయం తీసుకుంది.

అంతేకాకుండా ఈ కుటుంబాలకు తక్షణం నష్టపరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది.ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అన్ని సందర్భాల్లో అండగా నిలిచేందుకు వీలుగా అత్యాచార నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు.ఎస్సీ,ఎస్టీఅత్యాచార నిరోధక చట్టం అమలు, ఆయా ఫిర్యాదుల పరిష్కారంలో సాధిస్తున్న ఫలితా ≫2

# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ: మంత్రులు

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** 2024లో జరగనున్న ఎన్నికల్లో కూడా వార్‌వన్‌సైడ్‌గానే ఉంటుందని వైఎస్సార్సీ మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో తామే గెలుస్తామని, 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తే అందులో 11మంది బిసిలేనని తెలిపారు. జగన్ సంక్షేమపథకాలే గెలిపిస్తాయని అభిప్రాయం వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సినవ్యూహం, అభ్యర్థులతో కలసి ప్రచారం తదితర అంశాలపై ఆదివారం తిరుపతిలోని ఓ హోటల్‌లో ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, రాష్ట్రమంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, ప్రభుత్వ విప్,చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీమంత్రి,ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి,ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన రెడ్డి, ఆదిమూలం, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వత ≫2

# చర్చలు కాదు.. జీతాలు కావాలి


## కిరాణా కొట్టువారు ప్రభుత్వ ఉద్యోగులను చులకన భావంతో చూస్తున్నారు : ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు

## సమస్యల పరిష్కారం కోసం మార్చి9 నుంచి దశల వారీ ఆందోళన



**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో జరిపిన చర్చల వలన ఎటువంటి ప్రయోజనం లేదని ఎపి ఉద్యోగులు సంయుక్త కార్యచరణ సమితి(ఎపిజెఎసి) అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. మంత్రుల బృందంతో మాటలు ఛాయ్ బిస్కెట్ సంప్రదింపులే తప్ప ఫలితం లేనివన్నారు. విజయవాడ రెవెన్యూ భవన్‌లో ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలప చర్చించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిందిచాలు ఇక ఉద్యమ కార్యచరణ చేపడదామన్నారు. మార్చి 9,10 తేదిల్లో నల్లబ్యాడ్జీ ధరించి నిరసన నిర్వహించాలన్నారు. మార్చి 13,14న కలెక్టరేట్లు, ఆర్డీవో కార్యాలయాల వద్ద భోజన విరామ సమయంలో ఆందోళన చేపడతామన్నారు. మార్చి 15,17,20 తేదిల్లో అన్ని జిల్లా కలెక్టరేట్లవద్ద ధర్నాలు నిర్వహించాలన్నారు. మార్చి 21 నుంచి ఉద్యోగ సమయ వేళల్లోన పనిచేసేలా వర్క్ రూల్ అమలుచేయాల్నారు.మార్చి 21 నుంచి సెల్‌డౌన్, అన్ని ప్రభుత్వ యాప్‌లను బంద్ చేస్తామన్నారు. మార్చి24న హెచ్‌వోడీ కార్యాలయాల వద్ద ధర్నాలు,మార్చి 27న కరోనాతో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను పరామర్శిస్తామన్నారు. ఏప్రిల్1న చనిపోయి ఉద్యోగుల కుటుంబాలు సహా సమస్యల్లో ఉన్న ఉద్యోగులు కుటుంబాలు సహా సమస్యల్లో ఉన్న ఉద్యోగుల కుటుంబాలన పరామర్శిస్తామన్నారు.

ఏప్రిల్ 3న ఛలో స్పందన కార్యక్రమం ద్వారా మెమోరాండం ఇస్తామన్నారు. ఏప్రిల్ 5న రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో మలిదశ ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామన్నారు.తమ సమస్యల పరిష్కారంపై ఇక రాజీలేని పోరు సాగుతుందన్నారు.ఇప్పటికే ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిబ్రవరి13న ఏపీజెఏసీ 50 పేజీల వినతి పత్రం ఇచ్చామన్నారు. ఐనా ఎలాంటి స్పందన లేదన్నారు. ఉద్యోగులు చట్టబద్దంగా దాచుకున్న డబ్బును రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందన్నారు. న్యాయబద్దంగా రావాల్సిన జీతభత్యాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను చులకనగా భావిస్తోందన్నారు. ఉద్యోగులు ఎంతో ఓర్పుతో ఎదురు చూస్తుంటే దాన్ని చేతగానితనంగా చూస్తోందన్నారు. చలో విజయవాడ కార్యక్రమం జరిపి ఏడాది గడిచినా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించలదన్నారు. మంత్రుల బృందంతో జరిపిన చర్చలన్ని టీ.బిస్కెట్లు తంతుగా మారిందని బొప్పరాజు పదే,పదే వ్యాఖ్యానించారు.నెల్లో 20వ తేది వరకు ఉద్యోగులకు జీతాలు ఇస్తునే ఉన్నారన్నారు. జీతాలు రాకపోవడంతో ఆర్థిక సమస్యలతో ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కిరాణా కొట్టువారు కుడా ప్రభుత్వ ఉద్యోగులను చులకన భావంతో చూస్తున్నారన్నారు.మా ఉద్యమానికి అన్ని ప్రజా సంఘాలు సహకరించాలని, ఉద్యోగ సంఘాలు కలిసి రావాలని కోరుతున్నామన్నారు.



ఆదివారం ప్రధాని మోడీతో భేటీ అయిన గవర్నర్ అబ్దుల్ నజీర్

# ప్రధాని మోడీతో గవర్నర్ నజీర్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. శనివారం నుంచి ఆయన ఢిల్లీలో పర్యటిస్తున్నారు.తన పర్యటనలో రెండవ రోజైన నేడు ఆయన ప్రధాని నరేంద్రమోడీని కలుసుకున్నారు.ఏపీ గవర్నర్‌గా బాధ్యతలను స్వీకరించిన జస్టిస్ అబ్దుల్ నశీర్‌ను ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు.అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపీ గవర్నర్ బాధ్యతలు తనకు అప్పగించినందుకు జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు.మోడీకి పుష్ప గుచ్ఛానీ,జ్ఞాపికను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అందజేసారు.ఈ సందర్భంలో ప్రధాని నరేంద్రమోడీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కొద్ది సేపు మర్యాద పూర్వకంగా సంభాషణ కొనసాగించారు.తన ఢిల్లీ పర్యటనలో భాగంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌ను కలుసుకున్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్‌కు ఆయన అభినందనలు తెలిపారు.



# కళాతపస్వి విశ్వనాథ్ సతీమణి జయలక్ష్మి కన్నుమూత

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కళాతపస్వీ, ప్రముఖ దర్శకుడు, దర్శకదిగ్గజం కాశీనాధుని విశ్వనాథ్ కుటుంబంలో మరో విషాదం చోటుచేసుకుంది. ఈ నెల 2న కె.విశ్వనాథ్ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన చనిపోయిన 24 రోజులకే ఆదివారం ఆయన అర్ధాంగి జయలక్ష్మి(86) తీవ్ర గుండె పోటుతో తుదిశ్వాస విడిచారు. కొన్ని రోజుల వ్యవధిలోనే కె.విశ్వనాథ్ దంపతులు ఈ లోకాన్ని వీడడం వారి కుటుంబ సభ్యులను మరింత విచారానికి గురిచేస్తోంది.కె.విశ్వనాథ్ మరణించినప్పటి నుంచి ఆమె తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జయలక్ష్మి ≫2

# టిడిపికి అధికారంవస్తే స్వర్ణముఖిపై శాశ్వత కాజ్‌వే: లోకేష్

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగుసంవత్సరాల వైఎస్సార్సీ అసమర్థ ప్రభుత్వం పోవాలని, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం రావాలని తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారిని వేడుకున్నట్లు టిడిపి యువనేత నారాలోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా 28వరోజు ఆదివారం ఉదయం మాజీమంత్రి అమరనాథరెడ్డి, చిత్తూరుజిల్లా పార్లమెంట్ ఇన్‌ఛార్జి, చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పులివర్తినాని, రాయలసీమ మీడియా ఇన్‌ఛార్జి శ్రీధర్‌వర్మతో కలసి తిరుచానూరు పద్మావతి అమ్మవారినిదర్శించుకున్నారు. అనంతరం తిరుచానూరు సమీపంలోని తనపల్లి వద్ద 2021లో వరదలకు కొట్టుకుపోయిన స్వర్ణముఖి కాజ్‌వేను పరిశీలించారు. గతవరదలకు కొట్టుకుపోయిన స్వర్ణముఖి 7లో కాజ్‌వేలు ≫2

# హైదరాబాద్‌లో మెడికో ప్రీతి మృతి

## ఐదు రోజులు మృత్యువుతో పోరాడి తుదిశ్వాస



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి26:** వైద్య విద్యార్థిని ప్రీతి ఐదురోజులుగా మృత్యువుతోపోరాడి ఆదివారంరాత్రి మృతి చెందింది. సీనియర్ వేధింపులు తట్టుకోలేక వరంగల్ ఎంజీఎంలో ఆత్మహత్యకు యత్నించిన పీజీ వైద్య విద్యార్థినికి నిమ్స్‌లో చికిత్స అందించారు. ఆరోగ్యం మరింత క్షీణించడంతో రాత్రి 9.10 గంటలకు ఆమె తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ప్రకటించారు. కాకతీయ మెడికల్ కాలేజీల్లో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతిని సీనియర్ పీజీ విద్యార్థి సైఫ్ కొన్నాళ్లుగా వేధిస్తుండటంతో తాళలేక ఆమె హానికరమైన ఇంజెక్షన్ చేసుకుని బలవన్మరణానికియత్నించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన ప్రీతికి... తొలుత వరంగల్ ఎంజీఎంలో చికిత్స ≫2



కేంద్రమంత్రి అమిత్‌షాను కలిసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

# అమిత్‌షాతో గవర్నర్ నజీర్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నూతన గవర్నర్ అబ్దుల్ నజీర్ తన ఢిల్లీ రెండవ రోజు పర్యటనల్లో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత నజీర్ తొలిసారిగా ఢిల్లీవచ్చారు. ఇప్పటికే ఆయన రాష్ట్రపతి,ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి నరేంద్రమోడీని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ క్రమంలోనే ఆయన అమిత్‌షాను కలిసి పుష్పగుచ్ఛాన్ని, జ్ఞాపికనుఅందజేసారు. కొద్ది సేపు అమిత్‌షాతో మర్యాద పూర్వకంగా ముచ్చటించారు.

# హైదరాబాద్‌లో మెడికో ప్రీతి మృతి

≫ అందించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తీసుకొచ్చారు. ఆమె ప్రాణాలు కాపాడేందుకు నిమ్స్ వైద్యుల బృందం ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. కాగా, ప్రీతి మృత దేహాన్ని అధికారులు అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించాల్సి ఉండగా, భారీ పోలీసుల బందో బస్తుతో మృతదేహాన్ని తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా, ప్రోటోకాల్ ప్రకారం కుటుంబ సభ్యులు సంతకం చేయకుండా ప్రతీ మృతదేహాన్ని తరలించేందుకు వీలు లేదు. దీంతో నిమ్స్‌లో ఐసియు లోనే ప్రీతి మృత దేహం ఉంది. ప్రీతి ఎలా చనిపోయిందో చెప్పకపోతే ప్రీతి మృతదేహాన్ని తీసుకెళ్లబోమని తల్లిదండ్రులు చెప్పగా, మృత దేహాన్ని తీసుకెళ్లకపోతే ప్యాక్ చేస్తామని ఐసియులోని కొందరు డాక్టర్లు నోరు జారడంతో తల్లిదండ్రులు కోపోద్రిక్తులయ్యారు.

ప్రీతి ఏ విధంగా చనిపోయిందో, ఐదు రోజుల పాటు జరిగిన ట్రీట్‌మెంట్ ఏంటో డాక్టర్లు మీడియాకు స్వయంగా తెలియజేయాలని ప్రీతి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. గిరిజన సంఘాల నేతలు, వివిధ పార్టీల నేతలు నిమ్స్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రీతి ఆత్మహత్య ఘటనపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని, విచారణ వేగవంతంగా జరిగేలా కమిటీని నియమించాలని నేతలు డిమాండ్ చేశారు. రాత్రి పొద్దుపోయే వరకు నిమ్స్ వద్ద ఉద్రిక్తత కొనసాగింది. ప్రీతి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రీతి కుటుంబానికి రూ.5కోట్ల ఆర్థిక సహాయం చేయాలని, వారి కుటుంబంలో ఒకరి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

దీంతో నిమ్స్ ఉద్రిక్తతకు కారణమైన గిరిజన సంఘాల నేతలను,వివిధ పార్టీల నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వం స్పష్టమైన హామి ఇవ్వకుండా ప్రీతి మృతదేహాన్ని తరలింపును ఒప్పుకునేది లేదని తల్లిదండ్రులు ఆందోళన చేయగా, వారికి నచ్చ చెప్పేందుకు అధికారులు యత్నాలు చేస్తున్నారు. రాత్రి పొద్దుపోయాక ప్రీతి మృత దేహాన్ని బయటకు తరలించేందుకు వైద్య సిబ్బంది,పోలీసులు యత్నించగా, తల్లిదండ్రులు అడ్డుకున్నారు. దీంతో లోపలికి తీసుకెళ్లారు. మరోవైపు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజీ వద్ద పోలీసు బందబోస్తు ఏర్పాటు చేశారు.

# సిసోడియా అరెస్టు

≫ చోటుచేసుకున్నాయి. ఈ కేసులో సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా పేరును మొదటి ముద్దాయిగా చూపడం తెలిసిందే. అయితే సిసోడియాను అరెస్టు చేసేందుకు సిబిఐకి ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో ఆ విభాగం ఏమీ చేయలేక పోయిందనే వార్తలు వచ్చాయి. సిసోడియా ఇంటితో పాటు కార్యాలయంలో పలుదఫాలు తనిఖీలు చేయడం తెలిసిందే. ఇదే సమయంలో సిసోడియాను పలుమార్లు సిబిఐ విచారించడం విదితమే. సోదాల్లో ఏమీ దొరకలేదని సిసోడియా మీడియాకు చెప్పగా సిబిఐ అధికారులు దీనిపై మౌనం వహించారు.

ఇదే సమయంలో ఈ కేసులో సిబిఐ ఇప్పటి వరకు ముగ్గురిని అరెస్టు చేయగా ఈడీ ఎనిమిది మందిని అరెస్టు చేసింది. ఇదే సమయంలో సిబిఐతో పాటు ఈడీ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పలు ఛార్జిషీట్లు దాఖలు చేసినా ఇందులో ఎక్కడా సిసోడియా పేరును ప్రస్తావించక పోవడంతో ఆయన అరెస్టు వుండక పోవచ్చని ఆప్ కార్యకర్తలు భావించారు. ఇదే సమయంలో ఈ కేసులో సిబిఐతో పాటు ఈడీ అరెస్టు చేసిన వారిలో అరబిందో ఫార్మ డైరెక్టర్ శరత్‌చంద్రా రెడ్డి, విజయ్ నాయర్, సమీర్ మహేంద్రు, అభిషేక్ బోయినపల్లి, గోరంట్ల బుచ్చిబాబు, ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి తదితరులు వున్నారు. ఇదిలావుండగా ఢిల్లీ రాష్ట్ర డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను సిబిఐ అధికారులు ఇప్పటి వరకు అనేకసార్లు విచారించడంతో పాటు ఆయన ఇంటితో పాటు కార్యాలయంలో పలు దఫాలు సోదాలు కూడా నిర్వహించారు. అయితే తాజాగా ఈ కేసులో మాగుంట రాఘవను ఈడీ అరెస్టు చేసిన తరువాత వెలుగు చూసిన దక్షిణాది గ్రూపు లింకుల ఆధారంగా సిసోడియాను ఈ నెల 19వ తేదీన విచారణకు రావాలని సిబిఐ ఆదేశించింది.

అయితే ఢిల్లీ రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో తాను బిజీగా వున్నానని, ఆ రోజు విచారణకు రాలేనని సిసోడియా చెప్పడంతో పాటు నెలాఖరులోగా మరో రోజున విచారణకు వస్తానని చెప్పారు. సిసోడియా విజ్ఞప్తి మేరకు సిబిఐ అధికారులు ఆదివారం నాడు విచారణకు రావాలని తాఖీదులు జారీ చేశారు. సిబిఐ నోటీసులకు అనుగుణంగా సిసోడియా ఉదయం 11గంటల సమయంలోభారీ కాన్వాయ్‌తో బయలుదేరి సిబిఐ కార్యాలయానికి వచ్చారు. అయితే అంతకు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను ఈరోజు సిబిఐ అరెస్టు చేసే వీలుందని, తాను జైలుకు వెళ్లేందుకు రెడీగా వున్నానని తెలిపారు. తనను కావాలనే సిబిఐ చేత కేంద్రంలోని బిజెపి సర్కారు అరెస్టు చేయిస్తోందని ఆయన ఆరోపించారు. తాను జైలుకు వెళితే అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన ఆప్ కార్యకర్తలను కోరారు. ఢిల్లీ ప్రజలతో ఆప్ కార్యకర్తలు సంయమనంతో వుండాలని ఆయన కోరారు. ఇలా సిసోడియా మీడియాతో మాట్లాడిన తరువాత 11 గంటల సమయంలో సిబిఐ కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఆయన్ను రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో అరెస్టు చేశారు.మరోవైపు సిసోడియా సిబిఐ కార్యాలయా నికి బయలుదేరే సమయంలో ఢిల్లీ సిఎం ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా మీడియాతో మాట్లాడుతూ బిజెపి సర్కారుపై దుమ్మెత్తి పోశారు. అధర్మ యుద్ధంలో బిజెపి తమను అకారణంగా వేధించడంతో పాటు అక్రమ అరెస్టులకు పాల్పడు తోందని ఆయన అన్నారు. దేశం కోసం, సమాజం బాగుకోసం సిసోడియా జైలుకు వెళ్లడం ఎంత మాత్రం శాపం కాదని ఆయన తెలిపారు.

## గెలిపిస్తాయి..

≫ నేని చంద్రశేఖర్‌రెడ్డి,స్థానిక సంస్థల నుండి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంతో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష నిర్వహించామన్నారు. వారివారి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పూర్తిగా సహకరిస్తారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంఖాయమని అన్నారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూన్నా ప్రతిపక్షాల కళ్ళకు కనిపించట్లేదని ఎద్దేవాచేశారు. ప్రతిపక్షాల తీరును రాష్ట్రప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఎన్నికల హామీలు నెరవేర్చారని తెలిపారు. మ్యానిఫెస్టోలో ఇచ్చినహామీల్లో 98.4శాతంజగన్ అమలు చేశారని తెలిపారు.

ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే వందశాతం గెలవబోతున్నామని స్పష్టం చేశారు. తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాలుగుస్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ సమావేశాలు

≫ అధికార పార్టీ నేతలు అంటున్నారు.ఈ నేపథ్యంలోనే ఈ నెల 29న పదవి కాలం ముగియ నున్న శాసనసభనుంచి ఎన్నికైన ఏడుగురు ఎంఎల్‌సిల పదవికాలం ముగుస్తుంది.ఈ సమావేశాలు జరుగుతుండగానే ఏడుగురి ఎంపిక కోసం ఎన్నికలు జరుగుతాయంటున్నారు. వాస్తవానికి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 27నుంచి ప్రారంభమవుతాయని తొలుత ప్రకటించారు.



రాయ్‌పూర్‌లో మూడోరోజు జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో సోనియాగాంధీకి మంచినీరు అందిస్తున్న రాహుల్

# ఎస్సీ, ఎస్టీల పరిరక్షణకు చర్యలు

≫ లపై సిఎం జగన్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నత పోలీసు అధికారులకు కీలకమార్గ దర్శకాలు జారీ చేసారు. ఎస్టీ,ఎస్టీ వర్గాలకు సంబంధించి వచ్చిన అత్యాచారఘటనలు,ఇతరంశాలపై ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని ఈ సందర్భంగా సిఎం జగన్ స్పష్టం చేసారు. ఈ కేసుల్లో ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత ఫిర్యాదుదారుల పట్ల పోలీసు స్టేషన్‌లో మానవతాదృక్పథంతో వ్యవహరించాలన్నారు. తమ హక్కుల రక్షణకు పోలీసులు, ఇతర యంత్రాంగం అండగా నిలుస్తాయనే నమ్మకం ఎస్సీ,ఎస్టీ వర్గాల ఫిర్యాదు దారులకు కలగాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా,బాదితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగంకలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు.ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. ఎస్సీ,ఎస్టీల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు.ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ శోచనీయ పరిస్థితులుండవన్నారు. జరిగిందేదో జరిగిపోయిందన్నారు.ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్ఓపి పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా, లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు.లోటు పాట్లును మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు.అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో బాధితులకు రూ.10లక్షల నష్ట పరిహారం ఇస్తున్న ఎకైక ప్రభుత్వం దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ అని ప్రశంసించారు.ఆరేళ్ల డేటాను చూస్తే 2021లో ఎస్సీ,ఎస్టీల హత్య కేసుల్లో కేసుల్లో భారీ తగ్గుదల కన్పించిందన్నారు.ఆస్తులకు నిప్పుపెట్టిన కేసుల్లో 46శాతానికిపైగాఇతర ఐపీసీ కేసుల్లో 11శాతంపైగా ఎస్సీ,ఎస్టీ 18శాతం పైగా తగ్గుదల కన్పించిందన్నారు.గతంలో ఈ కేసుల దర్యాప్తుకు 178 నుంచి 264 రోజులు పట్టేదన్నారు.అయితే గత ఏడాది ఈ కేసులను 50 రోజుల్లో పరిష్కరించడం జరిగిందన్నారు.

గతంలో ఆయా కేసుల్లో చార్జీ షీటు నమోదులో 55శాతం కుదాలేని పరిస్థితులున్నాయన్నారు. ఎస్టీ,ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్రచరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిననిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమవారైనాసరే, సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంద న్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం, హత్యకు గురైనవారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. ఎస్సీలకు,ఎస్టీలకు అన్యాయం జరుగు తుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన,బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు.చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ,నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కులకు భంగం వాటిల్లితే సహించేది లేదన్నారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పై.సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామ న్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశంకావాలన్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధకచట్టంపరిధిలో కేసులపైజరిగే సమీక్షలో పాల్గొనాల న్నారు. ఈ సమావేశాల నివేదికలు ఎప్పటికప్పుడు సీఎంవోకి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## స్వర్ణముఖిపై శాశ్వత కాజ్‌వే: లోకేష్

≫ కొట్టుకుపోయాయని, తాత్కాలికంగా పైపులు,మట్టి పోసి వదిలేశారని స్థానికులు తెలిపారు. పూర్తి స్థాయిలో పటిష్టమైన కాజ్‌వేలు నిర్మించలేకపోవడంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని తనపల్లి ప్రజలు లోకేష్‌కు వివరించారు. ఈ విషయంగా యువనేత మాట్లాడుతూ అసమర్థ వైసిపి పాలన,అవగాహన లేని సిఎం జగన్ వల్ల ఈ దుస్థితి ఏర్పడిందన్నారు.కాజ్‌వేలు కొట్టుకుపోయి ఏడాది అవుతున్నా కనీసం ప్రభుత్వం శాశ్వత పరిష్కారానికి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యని శాశ్వతంగా పరిష్కరిస్తామని, కాజ్‌వేలు పటిష్టంగా నిర్మిస్తామని లోకేష్ భరోసానిచ్చారు.

## రాహుల్ సిద్ధం

≫ కొంతమేర భిన్నంగా ఉంటుందన్నారు. ఈ యాత్రలో అడవులు నదులు కూడా ఉంటాయని, ఇదొక భిన్నమైన యాత్ర అని అన్నారు.

**ఆదాని,మోడీ బంధంపై నిరంతరం ప్రశ్నిస్తాం**

ఆదాని కుంభకోణంపై నిజాలు వెల్లడించేంతవరకూ తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ వెల్లడించారు. కాంగ్రెస్ ప్లీనరీ సందర్భంగా ఆయన రాయ్‌పూర్‌లోమాట్లాడుతూ ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంలో వాస్తవాలు బయటికి రావాలని, బిజెపి నాయకులు పార్లమెంటులో ఆదానికి మద్దతుగా నిలుస్తున్నారని ఆయన విమర్శించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తపస్య పాద యాత్రను కొనసాగించేందుకు పార్టీ ఒక ప్రణాళికను రూపొందించాలని సూచించారు. భారత్ జోడో యాత్రతరహాలో ఏవిధంగా దేశంమొత్తం పాలు పంచుకుందో అదేవిధంగా తపస్య యాత్రకూడా ఉండాలనిసూచించారు. ఆదానితో ప్రధానికి ఉన్న సంబంధాలపై పార్ల మెంటులో ప్రశ్నిస్తే తమ ప్రసంగం మొత్తం రికార్డులనుంచి తొలగించారని, ఆదానిపై నిజాలు వెల్లడించేంతవరకూ పార్లమెంటులో వేలాదిసార్లు అయినా ప్రశ్నిస్తునే ఉంటామన్నారు.

# జయలక్ష్మి కన్నుమూత

≫ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వెంటనే కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రికి తరలించగా కొద్దిసేపటికే ఆమె చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విశ్వనాథ్ 20ఏళ్ల వయసులో జయలక్ష్మిని వివాహం చేసుకున్నారు. అప్పటికి తాను స్థిరపడకపోయినా అమ్మానాన్నలు చెప్పడంతో వివాహానికి అంగీకరించారు. సినిమా విషయాలను విశ్వనాథ్ ఎప్పుడూ ఇంట్లో చర్చించేవారు కాదు. 'నా భార్య నా సినిమాలు చూసి అలా ఉన్నాయి'..ఇలా ఉన్నాయి అని విశ్లేషించదు, బాగుంది అని మాత్రం చెబుతుంది' అంటూ ఓ సందర్భంలో విశ్వనాథ్ తన సతీమణి గురించి చెప్పడం గమనార్హం. జయలక్ష్మి స్వస్థలం కర్నూలు జిల్లా కాగా ఆమె తండ్రి ఒక రైల్వేస్టేషన్ మాస్టర్. ఆమెకు ఇద్దరు కుమారులు రవీంద్రనాథ్ విశ్వనాథ్, నాగేంద్రనాథ్ విశ్వనాథ్, ఒకు కుమార్తె పద్మావతి విశ్వనాథ్‌తో పాటు ఆరుగురు మనవరాళ్లు ఉన్నారు. ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. వీరంతా చిత్ర పరిశ్రమపై ఆసక్తి లేకపోవడంతో వారికి వారివారి ఇష్టమైన రంగాల్లో స్థిరపడ్డారు. కాగా కె.విశ్వనాథ్ పెద్దకుమారుడు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఆయన వచ్చిన తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిసింది. జయలక్ష్మి మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# లారీని ఢీకొన్న కారు

≫వారి బంధువు అయిన రాజ ంపేటకు చెందిన రమణయ్య కుమారుడు కళ్యాణ్ (19) వీరిని కలిశాడు. ఆదివారం వేకువజామున వీరు ముగ్గురు కలసి కారులో కుప్పం వైపు బయలుదేరారు.కారును శ్రీవికాస్‌రెడ్డి నడుపుతుండగా ముందర వెళ్తున్న ఓ లారీని వీరు ముగ్గురు ప్రయాణిస్తున్న కారు ఢీకొందని తెలిపారు. లారీని ఢీకొన్న కారు మరలా కుడివైపు రోడ్డుపై బోల్తాలు పడుతూ రాగా ఎదురుగా వచ్చిన మరో లారీ ఢీకొందన్నారు. దీంతో సంఘటనా స్థలంలోనే ముగ్గురు విద్యార్థులు మృతి చెందినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించి మృతదేహాలను పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆస్పత్రికి పోలీసులు తరలించారు. గుడుపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ సంఘటనపై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం తనను కలచి వేసిందని చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన సంతాపం తెలియజేశారు.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:26/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 743941
2nd Prize Rs.7000/- 22671
3rd Prize Rs.3500/-
00707 04985 13512 20527 20839
25890 33422 52774 81595 82083
4th Prize Rs.200/-
1580 2308 3033 3623 3663 4928 6558
6962 8205 8700
5th Prize Rs.100/-
0759 3051 3151 3367 3749 3771 4275
6378 8754 9084
6th Prize Rs.50/-
0007 0690 2396 3549 5023 6623 8871
0012 0735 2482 3555 5117 6680 8886
0099 0972 2653 3851 5227 6865 8952
0156 1067 2658 3906 5565 6921 9069
0190 1698 2899 3923 5728 7335 9098
0193 1785 3028 4005 5747 7444 9151
0229 1806 3118 4157 5858 7617 9331
0401 1865 3123 4232 5899 7934 9507
0415 1905 3226 4320 5975 7964 9859
0426 1939 3267 4472 6013 8106 9934
0428 2050 3396 4519 6118 8221
0432 2063 3414 4531 6200 8246
0582 2073 3474 4569 6429 8342
0659 2107 3516 4699 6465 8388
0670 2162 3522 4869 6483 8627

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 964175
2nd Prize Rs.7000/- 88647
3rd Prize Rs.3500/-
07121 23203 25940 38133 80392
85102 87733 91871 94123 98653
4th Prize Rs.200/-
1962 3826 4415 4746 4946 5487 6619
7270 8068 9193
5th Prize Rs.100/-
0956 1196 1228 3104 3495 3940 5461
6021 6296 9416
6th Prize Rs.50/-
0053 1468 2602 4496 5914 7361 8656
0081 1554 2731 4560 6069 7397 8749
0096 1790 2741 4579 6148 7467 8773
0184 1791 2855 4957 6237 7507 8992
0233 1830 3172 5059 6404 7521 9046
0338 1975 3378 5092 6496 7612 9296
0439 1976 3435 5191 6497 7726 9400
0447 2089 3439 5313 6785 7888 9489
0551 2135 3468 5404 6809 7898 9736
0557 2248 3490 5446 6849 8050 9770
0829 2265 3577 5515 7029 8104
0921 2322 3603 5535 7053 8154
0950 2431 3802 5669 7157 8263
1314 2476 4045 5823 7160 8298
1342 2550 4066 5890 7189 8431

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:26/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 168738
2nd Prize Rs.7000/- 31803
3rd Prize Rs.3500/-
13659 21919 25712 28359 36828
39884 41680 57912 66364 91414
4th Prize Rs.200/-
0338 0344 0889 1784 2111 2665 3333
4892 9642 9746
5th Prize Rs.100/-
1049 2094 2377 4513 4923 5182 5747
6087 7604 9489
6th Prize Rs.50/-
0075 0858 3069 4292 6172 7746 9145
0091 1170 3244 4570 6194 7938 9192
0101 1261 3248 4663 6221 8029 9331
0205 1286 3276 4842 6280 8067 9397
0266 1293 3454 4880 6386 8148 9458
0393 1401 3562 5056 6471 8155 9490
0398 1413 3610 5149 6646 8170 9662
0475 1672 3652 5166 6686 8495 9666
0499 1856 3683 5250 6860 8652 9687
0531 1897 3728 5346 6976 8748 9948
0602 2255 3753 5406 7217 8789
0664 2303 3756 5605 7378 8887
0792 2470 3984 5978 7407 8944
0794 2867 4159 5990 7453 9020
0837 2868 4250 6043 7613 9075

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 639627
2nd Prize Rs.7000/- 91849
3rd Prize Rs.3500/-
04693 05064 32546 50715 50773
62353 79183 89400 91160 94540
4th Prize Rs.200/-
1238 1320 2256 6467 6932 7289 7448
8193 8793 9422
5th Prize Rs.100/-
0019 1239 1732 2549 4951 7387 7825
7927 9275 9509
6th Prize Rs.50/-
0122 1468 3254 4722 5737 7530 9229
0144 1840 3257 4741 5782 7639 9312
0230 1919 3315 5004 6127 7723 9370
0292 2054 3398 5109 6445 7756 9395
0362 2174 3732 5247 6451 7800 9502
0693 2345 3810 5341 6464 7977 9506
0751 2473 3846 5372 6503 8276 9606
0778 2708 3865 5454 6732 8768 9684
0881 2779 3924 5480 6781 8859 9686
0884 2890 4256 5557 6941 8902 9717
0980 2924 4390 5566 7054 8979
1093 2935 4432 5661 7063 9043
1159 3055 4441 5673 7234 9156
1369 3105 4488 5685 7245 9198
1410 3241 4611 5691 7433 9204

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:26/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 298264
2nd Prize Rs.7000/- 59165
3rd Prize Rs.3500/-
08966 21172 26778 39370 39626
56719 72064 73915 85663 98991
4th Prize Rs.200/-
0091 1624 2077 2079 2133 3151 3788
4443 4521 5902
5th Prize Rs.100/-
0054 0749 0823 2216 2228 2244 2696
3701 4146 5376
6th Prize Rs.50/-
0060 1559 3367 4290 5487 7180 8859
0170 1584 3558 4412 5577 7235 8955
0211 1585 3645 4452 5670 7624 9162
0226 1890 3672 4483 5686 7650 9170
0570 1903 3673 4517 5809 7713 9176
0624 2007 3687 4564 5856 7716 9278
0679 2178 3841 4575 5874 7725 9419
0706 2208 3871 4787 5982 7864 9779
0718 2388 3878 4813 6153 7971 9928
0806 2502 3944 4961 6284 8014 9984
0816 2531 4053 5194 6386 8170
1235 2558 4138 5287 6405 8334
1316 2684 4248 5393 6920 8527
1372 3223 4253 5406 7000 8537
1451 3325 4287 5465 7172 8613

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 413792
2nd Prize Rs.7000/- 18792
3rd Prize Rs.3500/-
01960 08688 27827 34646 45864
71003 74818 75334 81021 92768
4th Prize Rs.200/-
0169 0697 0773 1375 2671 3473 4673
7301 9836 9884
5th Prize Rs.100/-
0686 1064 1300 1369 2386 6640 6925
7185 7584 8945
6th Prize Rs.50/-
0134 1654 2882 3697 5893 7806 9153
0166 1781 2929 3886 6022 7866 9346
0193 1941 2952 3897 6099 7910 9366
0202 1992 2979 4105 6232 7931 9447
0217 2031 3013 4388 6444 8333 9472
0312 2068 3049 4835 6603 8384 9697
0468 2103 3150 4881 6684 8701 9804
0668 2106 3173 4906 6839 8805 9922
0830 2110 3321 4997 6891 8849 9973
1020 2131 3396 5176 7006 8918 9979
1045 2135 3407 5496 7393 8956
1136 2225 3412 5607 7417 8987
1276 2368 3547 5645 7500 8999
1559 2404 3585 5672 7528 9012
1590 2520 3667 5729 7615 9079

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:26/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 924910
2nd Prize Rs.7000/- 48988
3rd Prize Rs.3500/-
02047 04585 40454 50178 51207
52595 68288 69295 78634 94907
4th Prize Rs.200/-
0410 3449 3485 3773 5061 7063 8070
8546 9646 9728
5th Prize Rs.100/-
3345 3831 5726 6165 6380 6971 7395
8376 9742 9994
6th Prize Rs.50/-
0117 1483 3292 4516 5902 7285 8895
0242 1523 3309 4556 6056 7385 8953
0278 1541 3408 4608 6164 7614 9031
0603 1670 3498 4625 6188 7676 9252
0650 1840 3579 4650 6215 7893 9383
0752 1884 3655 4743 6309 7900 9390
0763 1945 3688 4785 6321 8052 9443
0795 1969 3819 4937 6354 8286 9640
0989 2099 3861 5030 6474 8309 9803
0997 2200 3942 5039 6475 8336 9811
1132 2438 4221 5131 6669 8421
1157 2549 4279 5208 6757 8456
1172 2708 4336 5241 6828 8579
1309 2714 4493 5269 6902 8766
1360 3017 4498 5495 6962 8821

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 548523
2nd Prize Rs.7000/- 88206
3rd Prize Rs.3500/-
01257 03677 13542 16885 17756
59484 67773 68633 83688 89617
4th Prize Rs.200/-
1122 1140 2914 4263 4944 5358 6872
6881 7621 8511
5th Prize Rs.100/-
1215 2709 4184 4454 5333 6183 6294
7017 8987 9700
6th Prize Rs.50/-
0073 1698 3097 4397 5732 7523 8756
0094 1918 3110 4407 5968 7570 8865
0338 1958 3310 4671 6032 7672 8930
0460 2008 3361 4890 6189 7774 9158
0826 2031 3399 4891 6363 7803 9567
0871 2059 3459 4894 6648 7889 9619
0887 2167 3519 4897 6660 7910 9843
0920 2173 3818 4904 6755 7934 9878
0963 2226 3877 5106 6836 8004 9901
1059 2474 3952 5154 6955 8173 9903
1141 2597 3986 5222 6979 8185
1380 2841 4142 5276 6996 8374
1514 2848 4188 5515 7028 8432
1621 2936 4217 5528 7220 8505
1668 3016 4369 5625 7365 8544

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:26/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 279387
2nd Prize Rs.7000/- 83811
3rd Prize Rs.3500/-
12816 32929 58451 58977 64452
70658 76168 79279 84661 96239
4th Prize Rs.200/-
0875 0988 1006 1310 2640 2641 2983
3024 3571 4541
5th Prize Rs.100/-
0685 0785 1059 1925 2718 3256 3532
4128 6177 6408
6th Prize Rs.50/-
0027 0649 2421 4740 5831 7363 9237
0044 0830 2444 4885 6037 7435 9276
0047 1164 2511 4890 6192 7546 9389
0050 1270 2579 4905 6383 7604 9477
0206 1470 2725 5035 6406 7875 9586
0241 1605 2779 5092 6540 7945 9598
0293 1622 2796 5118 6564 7990 9603
0356 1668 3103 5257 6648 8255 9635
0365 2044 3578 5260 6723 8292 9683
0410 2104 3799 5266 6727 8294 9904
0458 2129 3896 5353 6813 8695
0489 2261 3905 5559 7172 8705
0494 2295 4002 5625 7190 9055
0624 2316 4005 5690 7284 9086
0626 2408 4287 5779 7285 9150

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 948772
2nd Prize Rs.7000/- 85186
3rd Prize Rs.3500/-
04604 10460 14216 22125 25914
28799 34719 42562 77860 93440
4th Prize Rs.200/-
0403 0416 2646 3783 4618 5522 6654
8424 9000 9841
5th Prize Rs.100/-
3093 6619 6693 6837 7722 8245 8631
8821 8829 9614
6th Prize Rs.50/-
0112 1108 2651 4106 5734 7117 8960
0143 1157 2700 4428 5814 7144 9142
0194 1312 2849 4431 5825 7260 9205
0196 1388 2875 4572 6024 7403 9266
0316 1471 2887 4616 6201 7449 9451
0329 1486 2905 4872 6448 7479 9673
0369 1495 2930 4888 6471 7522 9829
0448 1588 2932 5221 6477 7682 9831
0470 1618 3049 5234 6600 7737 9951
0541 2097 3084 5347 6912 7905 9983
0719 2131 3278 5433 6921 8291
0814 2204 3547 5470 6965 8413
0831 2234 3750 5560 7045 8643
0878 2303 3877 5663 7076 8773
1007 2399 4001 5703 7109 8938

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:26/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 672401
2nd Prize Rs.7000/- 83970
3rd Prize Rs.3500/-
15945 26429 37202 48749 59273
61329 61829 72646 83189 94481
4th Prize Rs.200/-
0033 0278 1137 2892 4534 5345 5947
8143 8335 9030
5th Prize Rs.100/-
0562 1757 2830 3490 4593 4696 7469
8199 9068 9756
6th Prize Rs.50/-
0001 1162 2657 4529 6104 7960 9041
0123 1306 3097 4586 6308 8038 9117
0183 1500 3122 4745 6418 8073 9328
0298 1517 3215 4942 6503 8102 9347
0309 1722 3243 5027 6594 8153 9482
0325 1927 3392 5097 6732 8169 9500
0342 1938 3574 5192 6972 8276 9572
0481 1979 3616 5252 6991 8340 9666
0532 2036 3869 5259 7104 8363 9703
0566 2067 3945 5456 7182 8603 9917
0601 2098 4084 5569 7283 8612
0669 2137 4107 5652 7305 8839
0923 2196 4118 5733 7482 8855
0946 2341 4143 5901 7683 8962
1149 2509 4409 6062 7863 8981

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 469442
2nd Prize Rs.7000/- 93989
3rd Prize Rs.3500/-
14246 14895 25641 36301 47630
47905 58920 69899 71690 82348
4th Prize Rs.200/-
0382 3352 4008 4158 4698 5957 6303
6792 7913 9614
5th Prize Rs.100/-
0108 1515 2173 3563 4903 6181 8437
8548 9171 9927
6th Prize Rs.50/-
0075 1262 3050 4977 6545 7710 9224
0082 1743 3496 5146 6581 8000 9284
0110 1797 3608 5241 6735 8079 9291
0198 1888 3861 5367 6839 8081 9292
0217 2197 3929 5535 6852 8218 9415
0262 2289 4013 5559 6960 8514 9510
0414 2366 4137 5569 7188 8704 9626
0429 2468 4371 5571 7381 8727 9678
0449 2489 4375 5645 7424 8801 9881
0625 2579 4412 5687 7623 8808 9926
0812 2690 4424 5830 7637 8811
0832 2712 4426 5856 7638 8951
1011 2858 4440 5932 7674 8975
1030 2913 4671 6114 7684 9048
1171 2915 4709 6119 7698 9110

## వారం - వర్జ్యం

**27-2-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
అష్టమి తె.05-18; కృత్తిక ఉ.08-55
వర్జ్యం రా.01-43 ల 03-23
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రశంసలు లభిస్తాయి.

**వృషభం:** ధన లాభాలుంటాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మిథునం:** అధికారం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**కర్కాటకం:** దుర్మార్గులతో కలహాలకు అవకాశాలున్నాయి.

**సింహం:** గౌరవ మర్యాదలు లభిస్తాయి. పదోన్నతి లభిస్తుంది.

**కన్య:** రుణాలు బాధిస్తాయి. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ధన లాభాలుంటాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** ఆర్థికంగా బాగుంటుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మకరం:** వృత్తి ఉద్యోగాల్లో ఉన్నవారికి బాగుంటుంది. ఆర్థిక లాభం.

**కుంభం:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**మీనం:** ఉద్యోగులకు పదోన్నతి సూచనలున్నాయి. ఒత్తిడి ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వేదం జీవన నాదం - శాంతికి చిహ్నం

## దక్షిణ కైలాసంలో వేద సభ



వేద సభలో పాల్గొన్న మూడు రాష్ట్రాల వేదపండితులను సత్కరిస్తున్న ఆలయాధికారులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో భారీ ఎత్తున వేదసభను ఏర్పాటు చేశారు. ధూర్జటి కళాప్రాంగణంలో ఈ సభను నిర్వహించారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి ప్రత్యేంగా వేదపండితుల్ని రపించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ వేద సభలను ఏర్పాటు చేసి నిర్వహించారు. ఆలయానికి చెందిన వేదపండితులు అలయ పౌరోహితులు అర్ధగిరి సారధ్యంలో ఈ వేదసభకు సంబంధించి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వి కె సాగర్ బాబులు అనుమతించారు. మహాశివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని శివప్రసాద్ శర్మ ఇఓతో చర్చించారు. మహాశివరాత్రి తరువాత ఏర్పాటు చేయటం ఇదే మొదటి సారి. ఇఓగా వికె సాగర్‌బాబు బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎన్నో సంస్కరణలు, ఎన్నో ధార్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుదుతున్నారు. ధూర్జటి కళాప్రాంగణంలో వేద పండితులు వేదాల్ని పఠిస్తుండగా సభలో పాల్గొన్న వారు తన్మయత్వంతో ఆలకించారు. అప్పటి వరకు ఇటు ఎండ, అటుచలికి తల్లడిల్లిన వారు ఒక్క సారిగా ఆకాశంలో మేఘాలు, చల్లదనాన్ని పరచుకోవటం గమనించారు. కొత్త ధర్మకర్తల మండలి, కొత్త ఇఓ పర్యవేక్షణలో విజయ వంతంగా జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా 'వేద సభను' ఏర్పాటు చేయటం పట్ల పలువురు అభినందించారు.

**విశ్వశాంతికే వేదసభ:శివప్రసాద్ శర్మ**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని ఇఓకు సూచించిన ఆలయ వేదపండితులు హెచ్‌వి శివప్రసాద్‌శర్మ వేదసభకు సంబంధించి వివరిస్తూ ఇది లోకకళ్యాణార్థం, విశ్వ శాంతి కోసం ఏర్పాటు చేసినట్లు వివరించారు. దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో రాహుకేతుదోష నివారణ పూజలు విశేషంగా జరుగుతున్నాయి. కాబట్టి ఇలాంటి సభలతో ఉపశమనం ఉంటుందన్నారు. దేశం, రాష్ట్రం, జిల్లా, మనఊరు సుభిక్షంగా ఉండాలనే మహోన్నత లక్ష్యంతో ఆలయం తరఫున ఏర్పాటు చేశామన్నారు. 13 రోజుల పాటు ఈ దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో ఉత్సవర్లకు శాంతి హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద సభను ఏర్పాటు చేయటం అదృష్టమన్నారు.

ఋుగ్వేదం, శుక్ల యజుర్వేదం, కృష్ణ యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం, వేద స్వస్తి, ఆశీర్వాదం నిర్వహించారు. ఈ వేదసభకు శివప్రసాద్‌శర్మ, హేమంత్‌కుమార్, సంఘమేశ్వరశాస్త్రి, దేవస్థానం వేదపండితులు, శ్రీశైలం, విజయవాడ, అన్నవరం, సింహచలం, అన్నవరం, కాణిపాకం వచ్చిన నుంచి 60 మంది వేదపండితుల్ని రప్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ వికె సాగర్ బాబు దంపతులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఏర్పాట్లును ఆలయ అధికారులు పర్యవేక్షించారు.



ఆలయంలో శయనోత్సవానికి పట్టు పాన్పులు అందిస్తున్న లోకేష్ యాదవ్

### స్వామి అమ్మవార్ల శయనోత్సవానికి

## పరుపులు బహూకరణ

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ ఏడాది లోకేష్‌యాదవ్ శయన మందిరాన్ని మరమ్మత్తులు చేయించారు. అలాగే పురాతన కాలం నాటి అద్దాలను మార్చారు. ధార్మిక కార్యక్రమాల్లో లోకేష్ యాదవ్ తనదైన శైలిలో విరాళాల్ని అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాతల్ని సాదరంగా ఆహ్వానించి భాగస్వాముల్ని చేయటంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబు చొరవ చూపారు. ఈ నేపథ్యంలో శనివారం శయనోత్సవం నిర్వహించారు. ఈ సేవకు పట్టణానికి చెందిన వైఎస్సార్సీ బిసి నాయకుడు, యాదవ సంఘానికి చెందిన లోకేష్‌యాదవ్ స్వామి అమ్మవార్ల శయనోత్సవానికి పరుపులు, దిండ్లు బహూకరించారు. గత 10 సంవత్సరాలుగా లోకేష్ యాదవ్ శయనోత్సవానికి స్వామి అమ్మవార్లకు ఈ సేవలందిస్తున్నారు. ఇఓ వారి సిబ్బంది అందించారు. వారికి ప్రత్యేక దర్శనంతో పాటు వేద పండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

### సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశంలోనే తెలంగాణ

## రోల్‌మోడల్

### తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం



**తిరుమల, ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్‌మోడల్‌గా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. తన నేతృత్వంలోని రాష్ట్ర బిసి కమిషన్ ఈ వర్గాల వికాసం నేపథ్యంగా పలు అంశాలపై అధ్యయనం కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్‌గా నియామకమైన తరువాత మరోసారి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఇది మూడవసారి అని ఆయన తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నారని, కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. తెలంగాణా ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆత్మసంతృప్తినిచ్చిందని డాక్టర్ వకుళాభరణం అన్నారు. ఆదివారం ఉదయం తన అనుచరులతో కలిసి డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శేషవస్త్రం బహుకరించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పాలకులు ప్రశ్నించే తత్వాన్ని సహించలేకపోతున్నారు

### యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్



యుటిఫ్ జిల్లా కౌన్సిల్ సమాశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నక్కావెంకటేశ్వర్లు, వేదికపైన హాజరైన ప్రముఖులు

**తొట్టంబేడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** పాలకులు ప్రశ్నించే తత్వాన్ని సహించలేకపోతున్నారని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా.వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం తిరుపతి జిల్లాశాఖ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్ఎస్ కన్వెక్షన్ హాలులో ప్రథమ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథులుగా ఉపాధ్యాయ ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షుడు కెఎస్‌బిసూర్యప్రకాష్‌లు విచ్చేయగా జాతీయ పతాకావిష్కరణ యుటిఎఫ్ సీనియర్ నాయకులు సూళ్ళూరుపేటకు చెందిన సి.చంద్రశేఖర్, ఎస్‌టిఎఫ్ఐ పతాకావిష్కరణను తిరుపతి మాజీ జిల్లాకోశాధికారి ఎం.జనార్ధన్‌రెడ్డి, యుటిఎప్ పతాకావిష్కరణను సీనియర్ నాయకులు ఎన్.నరసింహారెడ్డిలు పతాకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభను అతిథులు జ్యోతివెలిగించి ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షులు నక్కావెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి పాలకులు సమస్యలపై ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారని ధ్వజమెత్తారు. సెకండరీ గ్రేడ్ టీచర్ల వ్యవస్థ డైనోసార్లలా అంతరించిపోయేపరిస్థితి ఉందని కొన్ని రోజులు వెళ్లాక సెకండరీ గ్రేడ్ టీచర్లు కూడా ఉన్నారని మనం మ్యూజియంలో చూసుకునే పరిస్థితి రాబోతుందన్నారు. ఉపాధ్యాయులపై దుర్మార్గపు దాడి నుంచి రక్షణకు తిరుగుబాటు రావాలని యుద్దానికి సన్నదం కావాలని తెలిపారు. ప్రస్తుత వ్యవస్థలను నాశనం చేసే విధంగా పాలనకు చరమగీతం పాడుతూ సమాజంలో సమూల మార్పులకు యుటిఎఫ్ నాయకత్వ వచ్చేలా క్రియాశీలక పాలక పోషించాలని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులుగా పొక్కిరెడ్డిబాబురెడ్డి, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడవెంకటేశ్వర్లు కూడా విచ్చేసి ప్రసంగించారు. ప్రథమ జిల్లా కౌన్సిల్ సమావేశానికి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు హాజరయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపుమురళీ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్.నాయుడు, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీసభ్యుడు కె.సదాశివరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి కె.ముత్యాల రెడ్డి, జిల్లా కార్యదర్శి జె.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.జయంతి, జిల్లా అధ్యక్షులు జిజె.రాజశేఖర్, జిల్లా కోశాధికారి పి.రమేష్‌నాయుడు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.సురేష్, జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ కెఎంఎస్.సుశీల, జిల్లా సిపిఎస్ కమిటీ కన్వీనర్ కె.భాస్కర్, సోషల్‌మీడియా కన్వీనర్ ఓ.విజయ కుమార్, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ ఇంగిలాల మస్తానయ్య, జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్ సి.వెంకటకృష్ణ, కుటుంబ సంక్షేమ పథకం నివేదిక డైరెక్టర్ బి.రాజేష్, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ ఎస్.బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు కె.శేఖర్, జిల్లా కార్యదర్శి ఎం.దామోదరశెట్టిలు వ్యవహరించగా సాయంత్రం జిల్లా కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారి బి.లక్ష్మిరాజా, పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్‌నాయుడులు వ్యవహరించి నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## శివపార్వతులకు శాంతి అభిషేకాలు

### పరవశించిన భక్త జనం, ఉత్సవాల ముగింపులో అధికారులు, నాయకులు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 13 రోజుల పాటు నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం శాంతి అభిషేకాలు నిర్వహించారు. స్థానిక ఆచారం మేరకు సంప్రదాయం ప్రకారం అభిషేకాలు నిర్వహించారు. ఆదివారం కావటంతో స్థానిక భక్తులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులుకూడా పాల్గొన్నారు. దాంతో కన్నుల పండువగా మారింది. అలంకార మండపం వద్ద స్థానిక సంప్రదాయం మేరకు ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలనుచదువుతుండగా ఆలయ అభిషేక ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ పూజలు జరిపారు. ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, సూరిగురుకుల్, శ్రీనివాసులు గురుకుల్, దక్షిణమూర్తి ఆలయంలోని అలంకార మండపంలో పంచమూర్తులను ఏర్పాటు చేసారు.

అలంకార మండపం సమీపంలో హోమాలు ఏర్పాటు చేసారు. కలశ స్థాపన జరిపారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ అందరిచే సంకల్పం చేయించారు. మొదట పంచమూర్తులకు అభిషేకించిన తరువాత స్వామి అమ్మవార్లను తీసుకొచ్చి అభిషేకించారు. తరువాత పంచమూర్తులకు అఖండ హారతులిచ్చారు. 13 రోజుల పాటు గ్రామోత్సవంలో ఎలాంటి ఒడుకులు లేకుండా జరిగినందుకు పరిహారంగా శాంతి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ఇఓ వి కె సాగర్‌బాబు దంపతులు ధర్మకర్తల మండలికి చెందిన పసల సుమతి, జూలుగంటి సుబ్బారావు, శ్రీదేవి తదిరులు పాల్గొన్నారు. ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు నాగభూషణం యాదవ్, సుదర్శనం, సిఐ అంజూయాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

## సిఎం జగన్ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు

### 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బాపట్ల ఎంపి నందిగం సురేష్

**సచివాలయం, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల పోస్టర్‌ను ఆదివారం అమరావతిలో బాపట్ల ఎంపి నందిగం సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షూటింగ్ బాల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేజీ జోసఫ్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండల పరిధిలోని మందడం గోల్డెన్ రూల్ పాఠశాల ఆవరణలో మార్చి 3 నుంచి 5 వరకు 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ 2023 సీనియర్ విభాగం పోటీలు డే అండ్ నైట్ జరగనున్నట్టు తెలిపారు. 3వ తేదీ క్రీడాకారుల వివరాలు నమోదు చేస్తారని.. 4,5 తేదీల్లో షూటింగ్ బాల్ పోటీలు జరుగుతాయన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 36 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈపోటీలకు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని హామీఇచ్చిన ఎంపి నందిగం సురేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంపి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. దేశం గర్వించదగ్గ క్రీడాకారులను తయారుచేయాలన్నదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు అవసరమైన భోజన, వసతి ఏ అవసరమున్నా చూసుకుంటానని తెలిపారు.

## ప్రతిపక్ష నేతల అక్రమ అరెస్టులే వైఎస్సార్సీ ప్రభుత్వ అభివృద్ధి

### టిడిపి అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు వంతల రాజేశ్వరి



పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజేశ్వరి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధానిపై నేటికీ స్పష్టత లేకుండా అరాచక పాలన సాగిస్తూ ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష టిడిపి పార్టీ నేతలను అక్రమ అరెస్టులు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసామని వైఎస్సార్సీ ప్రభుత్వ ఎమ్మెల్యేలు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ మహిళాఅధ్యక్షురాలు, రంపచోడవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆరోపించారు. ఆదివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ఈప్రభుత్వ నాలుగు సంవత్సరాల అభివృద్ధిలో పథకాలనుఅందిస్తామని చెబుతూనే ట్రాక్టరు, భూమి, విద్యుత్ వాడకం ఏదో సాకుతో రేషన్ కార్డులు, పించన్లను తొలగించారన్నారు. నిరుపేదలకు పథకాలు అందకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు దంతులూరి శివరామచంద్రరాజు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న ఇదేముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమరావతిని రాజధానిగా అంగీకరించారన్నారు. నేడు రాష్ట్రాన్ని మూడు ముక్కల రాజధానిగా చేస్తున్నారని వెల్లడించారు. రాజధాని కూడా లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు.

మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ ఈప్రభుత్వంలో నియమించిన వలంటీర్లు ప్రభుత్వతీరుకు నేడు భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు. ఇప్పుడు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు అంటూ కొత్తగా ఏర్పాటు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతోందని పెద్దిరాజు ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని, టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పెద్దిరాజు వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ మహిళా అద్యక్షురాలు వంతల రాజేశ్వరి, అరకు పార్లమెంట్ ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అద్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, జెట్టి మధు, రంపచోడవరం మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, మరిచర్ల గోపి, మరిచర్ల శ్రీను, సుంకర ప్రసాద్, కిలాడి రాంబాబు పాల్గొన్నారు.



## సులువుగా అర్థమయ్యేలా టిటిడి ప్రచురణలు రావాలి

### ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మప్రచారం : రాష్ట్రమంత్రి బుగ్గన

**తిరుమల, ఫిబ్రవరి 26ప్రభాతవార్త ప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారానికి, భారతీయ సంస్కృతికి సంబంధించి ఎంతో ఉపయోగపడే పుస్తకాలను, నేటితరంవారికీకూడా సులువుగా అర్థమయ్యేలా టిటిడి ప్రచురించాలని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సూచించారు. వివిధ భాషల్లో టిటిడి ప్రచురిస్తున్న పురాణాలు, గ్రంధాలు హిందూధర్మప్రచారానికిఎంతో ఉపయోగపడుతున్నాయని మంత్రి అభినందించారు. తిరుపతిలోని టిటిడి ప్రచురణల విభాగం కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి టిటిడి జెఇఒ సదాభార్గవి, సాహితీవేత్త, పండితులు లక్ష్మీనారాయణ, డాక్టర్ సుధ, పాతూరి నాగరాజు, సత్యమూర్తి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు విభీషణశర్మ, సప్తగిరి ప్రధాన సంపాదకుడు రాధారమణ, సంపాదకుడు చొక్కలింగంతో కలసి పలు ప్రచురణలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ హిందూ ధర్మప్రచారానికి ఉపయోగపడే గ్రంధాలను సులభంగా అర్థమయ్యేలా ప్రచురించే మంచిపనిని టిటిడి మాత్రమే చేయగలుగుతుందని అన్నారు. డిజైన్, కంటెంట్, ప్రజెంటేషన్, అర్థ, తాత్పర్యాలు చెడిపోకుండా విషయాన్ని వాడుక భాషలో చెప్పడం వల్ల ప్రైవేట్ ప్రచురణ కర్తలకు పోటీగా టిటిడి ప్రచురణలు విశేష ఆదరణ పొందుతాయని మంత్రి సూచించారు. ముద్రణలో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని ఆయన చెప్పారు. అనేకమంది ప్రముఖ సాహితీవేత్తలు, పండితులు ఈ అంశంలో టిటిడికి స్వచ్ఛందంగా సహకరించడానికి ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు.

టిటిడి ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మాన్ని ప్రచారం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. టిటిడి జెఇఒ సదాభార్గవి మాట్లాతుడూ టిటిడి ప్రచురణలను మరింతగా జనబాహుళ్యంలోనికి ,ముఖ్యంగా యువతకు చేరువ చేయడానికి అనేక చర్యలు తీసుకుంటున్నామనివివరించారు. శ్రీవారి కల్యాణోత్సవాలు, వైభవోత్సవాలు జరిగే ప్రాంగణాల్లో టిటిడి స్టాల్స్‌ఏర్పాటు చేస్తున్నామని, సదస్సులు కూడా నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి రాజేంద్రనాధరెడ్డి కోరిక మేరకు విమానాశ్రయాల్లోనూ టిటిడి ప్రచురణలు అందుబాటులో ఉంచే ఆలోచన చేస్తామని చెప్పారు.

## బ్యాంకు ఆఫ్ ఇండియాలో గోల్డ్ స్కామ్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో జరిగిన గోల్డ్‌స్కామ్ వెలుగు చూడటంతో బంగారంపై రుణాలు తీసుకున్న వారు ఆందోళన చెందుతున్నారు. సాధారణ తనిఖీలో భాగంగా బంగారంపై రుణం తీసుకున్న 21ప్యాకెట్లను అధికారులు తనిఖీ చేయగా, ఈ ప్యాకెట్లలో బంగారానికి బదులుగా రోల్డ్ గోల్డ్ ఉంచారని గుర్తించారు. ఈ బ్యాంకులో 200 ప్యాకెట్లకు పైగా బంగారంపై రుణాలు తీసుకున్న ఖాతాలు ఉన్నాయి. ఒక వ్యక్తి మూడేళ్లుగా అదే బంగారం ప్యాకెట్‌పై రుణం తీసుకుంటూ ఉంటే బ్యాంకు ఆఫ్ ఇండియా హెడ్ ఆఫీస్, ముంబై నుంచి గైడ్ లైన్స్ ప్రకారం సమీపంలోని బ్రాంచ్ మేనేజర్, అప్రైజర్‌లు కలిసి తనిఖీ చేయాలి. ఈ స్కామ్‌పై జీలుగుమిల్లి మండలం దర్భగూడెం బ్రాంచ్ మేనేజర్ వినోద్‌కుమార్‌ను తనిఖీ కోసం హెడ్ ఆఫీస్ వారు పంపించారు. ఆయన గత రెండు, మూడు రోజులుగా తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఆయన ఈస్కామ్‌ను గుర్తించినట్లు సమాచారం. మిగిలిన గోల్డ్ లోన్ సంచులను కూడా తనిఖీచేస్తే, మరికొన్ని నిజాలు వెలుగు చూసే అవకాశాలుఉన్నాయి. 2020వ సంవత్సరం నుంచి ఈ స్కామ్ జరుగుతుందని అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ బ్యాంకుకు అప్రైజర్‌గా తీసుకొచ్చిన మరో వ్యక్తి ఈ కుంభకోణంలో ప్రధాన పాత్రధారుడని అనుమానిస్తున్నారు.

## విశాఖ నుంచి లోక్‌సభకు పోటీ

### సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ



**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటు ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తానని సీబీఐ మాజీ జెడీ వివి లక్ష్మీనారాయణ స్పష్టం చేసారు. విశాఖపట్టణం లోక్‌సభ నియోజకవర్గం నుంచే తాను ఎన్నికల బరిలో దిగుతానని తెలి పారు. ఏ రాజకీయ పార్టీ తరపున పోటీ చేయాలనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. విజయవాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా బ్యాంకు ఉద్యోగులు సమాఖ్య సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. బ్యాంకర్లు రైతుల పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచించాలన్నారు. కీలకంగా కౌలు రైతుల విషయంలో సున్నితాలోచన చేయాలన్నారు. వారికి వ్యవసాయ అవసరాల కోసం రుణాలను అందజేయాలన్నారు. రైతులకు, కౌలు రైతులకు వేర్వేరు రుణాలు ఇచ్చేలా సహకరించాలని సూచించారు.

దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచే సత్తా బ్యాంకర్లకు ఉందన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో పోటీ గురించి ప్రస్తావిస్తూ విశాఖనుంచి కచ్చితంగా తాను పోటీలో ఉంటానన్నారు. కచ్చితంగా తాను రాజకీయ పార్టీ అభ్యర్థిగా రంగంలో ఉంటానన్నారు. తన ఆశయాలకు, ఆలో చనలు అనుగుణంగా ఉన్న పార్టీ నుంచే పోటీ చేస్తాన్నారు. అయితే ఈ విషయంలో తన ఆలోచనా విధానంతో సరితూగే పరిస్థితుల్లో రాజకీయ పార్టీలుఉంటే వాటి దూరంగా జరుగుతానన్నారు. అప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల రంగంలో ఉంటానన్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీ నుంచి పోటీ చేయాలనే విషయంపై ఇంకా ఒక నిర్ణయం తీసుకో లేదన్నారు. ఎపికి ప్రత్యేక హోదా సహా విభజన చట్టంలోని హామీలన్నింటిని నేరవేర్యాలన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. విశాఖకు రైల్వే జోన్ ఇవ్వాలన్నారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే మరికొన్ని ప్రత్యేక రైళ్లు జూన్ వరకు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం సికింద్రాబాద్ నుంచి డిబ్రుఘర్ టౌన్‌కు బయల్దేరే నెంబర్07046 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు మార్చి 09 నుంచి ఏప్రిల్ 27 వరకు పొడిగించారు. అలాగే తిరుగు ప్రయాణంలో డిబ్రుఘర్ టౌన్ నుంచి సికింద్రాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07047 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 12 నుంచి ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 02575 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 03 నుంచి జూన్ 30 వరకు పొడిగించగా, తిరుగు ప్రయాణంలో గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరి నెంబర్ 02576 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 05 నుంచి జులై 02 వరకు పొడిగించారు.

ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్07115 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 03 నుంచి జూన్ 30 వరకు, తిరుగు ప్రయాణంలో జైపూర్ నుంచి హైదరాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07116 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 05 నుంచి జులై 02 వరకు పొడిగించారు. ప్రతి మంగళవారం హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 07 నుంచి 28 వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి బుధవారం యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్07266 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 08 నుంచి 29 వరకు పొడిగించామన్నారు.


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
NFL
జోనల్ కార్యాలయం: 3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం.040-29701389, మొబైల్: 9177377174

**ఇ-టెండర్ ద్వారా హ్యాండిలింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం**

ప్రీమియర్ CPSU అయిన M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారు 2 సం॥ల కాలానికిగాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రేక్ పాయింట్ల వద్ద రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం చేయగోరుచున్నారు. ప్రతీ రేక్ పాయింట్ యొక్క టెండరు డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్: www.nationalfertilizers.com మరియు http://etenders.gov.in/eprocure/app నుండి డౌన్‌లోడ్ చేసుకొని చూడవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్ | దరఖాస్తు చివరి తేది |
|---|---|---|
| తెలంగాణ | కామారెడ్డి, జగిత్యాల, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, గద్వాల్, వరంగల్ | 20-03-2023 |
| ఆంధ్రప్రదేశ్ | కర్నూలు, ప్రసన్నాయపల్లి & ఆదోని | 27-03-2023 |

కేవలం ఇ-టెండర్లు మాత్రమే ఆమోదించబడతాయి. టెండరునకు ఏదైనా సవరణ/చేర్పు పై వెబ్‌సైట్లలో మాత్రమే డిస్‌ప్లే చేయబడును.

జోనల్ మేనేజర్

వార్త


ప్రకృతిని కాపీకొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

-రేనాల్డ్స్

# ఉక్రెయిన్‌కు ధైర్యం నింపిన బైడెన్ పర్యటన!

యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో అగ్ర రాజ్యం అధ్యక్షుడు హఠాత్తుగా పర్యటన చేయడం ఇపుడు ప్రపంచ దేశాలను ఎంతో ఉత్కంఠకు గురిచేసింది. సహజంగా తాను వినియోగించే ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో కాకుండా రైలులో పదిగంటలుప్రయాణించి ఆ తర్వాత విమానంలో ఉక్రెయిన్ రాజధాని క్యీవ్‌కు చేరుకుని ఉక్రెయిన్ వాస్తవ పరిస్థితిని కళ్లారాచూసారు. ఆదేశంపై రష్యాదాడిని ప్రారంభించి ఏడాదిపూర్తి అయిన సందర్భంగా యుద్ధం విరమించేందుకు అవసరమైన ప్రక్రియనుచేపట్టాలని ప్రపంచంలోని ఇతర దేశాలను కోరుతూనే అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఉక్రెయిన్‌లోపర్యటించి నెత్తురోడుతున్న ఆవాసాలు, నేలకూలిన భవనాలను కళ్లారాచూసారు. ప్రపంచశాంతికి రష్యా విఘాతం కలిగిస్తోందని వ్యాఖ్యలుచేస్తూనే ఉక్రెయిన్‌కు చివరి నిమిషం వరకూ అండగానిలుస్తామని ప్రకటించారు. గతంలో ఉక్రెయిన్‌లోబ్రిటన్ ప్రధాని రిషిసునక్ కూడా పర్యటించారు. అలాగే ఫ్రాన్స్,జర్మనీ వంటి అగ్ర రాజ్యాలు తమవంతుగా ఆయుధాలు,నిధులు అందచేస్తున్నాయి. ఇపుడు జోబైడెన్ తన పర్యటనలో అక్కడికక్కడే 200 కోట్ల డాలర్ల విలువైన డ్రోన్లు, ఇతర ఆయుధ వనరులన్నింటినీ సమకూరుస్తామని ప్రకటించారు. దీనితో ఉక్రెయిన్‌ప్రజలకు కొండంత ధైర్యం లభించినట్లయింది. ఇతర అధినేతల పర్యటన ఒకఎత్తయితే బైడెన్ స్వయంగా ఆదేశంలో పర్యటించడం ఉక్రెయిన్‌వాసుల గుండెల్లో ధైర్యం నింపినట్లయింది. తొలినాళ్లనుంచి పెద్దన్నగా ఉక్రెయిన్‌కు అండనిచ్చిన అమెరికా మరింతగా సాయం చేసేందుకు ముందుకువచ్చినమాట నిజమే.అయితే ఏడాది కాలంగా భారీ విధ్వంసం జరిగినా, ఇరువైపులా చెప్పలేనంతగా నష్టం జరిగినా రష్యా తన యుద్ధం విరమణ ప్రక్రియను ప్రారంభించలేదు సరికదా రాజధానిని కైవసం చేసుకునేందుకు శతవిధాలా కృషిచేస్తోంది. ఇప్పటికే అమెరికా తన ఆంక్షలను కొనసాగిస్తోంది. మరోవైపునుంచి ఐరోపాకూటమి దేశాలుసైతం పదోవిడత ఆంక్షలను ప్రకటించాయి. ఎగుమతులపై ఆంక్షలు విధించాయి. యుద్ధానికి మద్దతిచ్చే సంస్థలపై పరిమితులు, కఠిన ఆంక్షలు విధించాయి. రష్యా వినియోగించే డ్రోన్లను సరఫరాచేసే దేశాలపైనా ఈ ఆంక్షలు వర్తిస్తాయని ఈయూ ప్రకటించింది. ఈ ఆంక్షలు ఈసారి యుధానికి అవసరమైన ఆర్థికవనరులు అందించే వ్యవస్థలపై ప్రభావం చూపేవిధంగా ఉన్నాయి. రష్యాకు మద్దతుగా వ్యవహరించే పారిశ్రామికవేత్తలుకానీ, వ్యవస్థలుకానీ, సంస్థలు అన్నింటినీ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం ఈ పదోవిడత ఆంక్షల జాబితాలోచేర్చారు. అయినాసరే రష్యా అధినేత వెనక్కి తగ్గుతున్న దాఖలాలు లేవు. హత్యకేసుల్లో శిక్షలుపడిన వారినిసైతం విడుదలచేసి వారిని ఉక్రెయిన్‌లో యుద్ధానికి రష్యా పంపించింది. ఇంధన ఆహారధరలపై ఈ యుద్ధం ప్రభావం పడింది. ఆహారభద్రతకు ఎంతో ముప్పు వాటిల్లింది. కేవలం ప్రాదేశిక విస్తరణకోసమే వ్లాదిమిర్ పుతిన్ ఈ దండయాత్రచేస్తున్నారా? లేక పాత సమైక్య సోషలిస్టు రష్యా పునరుద్ధరణకే ఈ కసరత్తులా అన్నది ఇపుడు అంతుబట్టడంలేదు. వచ్చేఏడాదే రష్యాలో అధ్యక్ష ఎన్నికలు ఉన్నాయి. తనపట్టు నిరూపించుకునేందుకు రష్యాలో శాశ్వత అధ్యక్షునిగా కొనసాగేందుకు వీలుగా అక్కడి రాజ్యాంగ సవరణలకు సైతం పుతిన్ తీవ్రస్థాయి కసరత్తులుచేస్తున్నారు. అందువల్లనే ఉక్రెయిన్‌పై దండయాత్ర పొరపాటన్న ఏకోశానా కూడా అంగీకరించడం లేదు. పాశ్చాత్యదేశాల వైఖరే ఈ యుద్ధానికి కారణమని, నాటో కూటమి దేశాలు కూడా ఉక్రెయిన్‌కు ఏకపక్షంగా మద్దతిచ్చాయని, రష్యాను ఏకాకిని చేయడం ఎప్పటికీ ఎవ్వరికీ సాధ్యం కాదని ఇటీవలి తన ప్రసంగంలో తేల్చిచెప్పిన పుతిన్‌నోట యుద్ధాన్ని ముగిస్తామన్న మాట మాత్రం రాలేదు. వీటిపై పాశ్చాత్యదేశాలుసైతం పుతిన్‌పై మండిపడుతున్నాయి. చిన్నదేశం ఉక్రెయిన్‌పై దండయాత్రను ఏడాదిగా కొనసాగిస్తూ గతంలోని అన్ని ఒప్పందాలను ఉల్లంఘించారని చెపుతున్నాయి. కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ ఏర్పాటుపై ఒప్పందం, రష్యా ఉక్రెయిన్‌లమధ్య ద్వైపాక్షిక ఒప్పందం వంటివి ఇప్పటికే ఉల్లంఘించారన్నది పాశ్చాత్యదేశాల వాదన. రెండుదేశాల మధ్య సరిహద్దు ఒప్పందం, యుఎన్‌చార్టర్ 1975 నాటి హెల్సింకీ చట్టం, బుడాపెస్ట్ ఒడంబడిక ఇలా చెపుతూపోతే అనేక ఒప్పందాలను ఉల్లంఘించారని జెలెన్‌స్కీ మిత్రదేశాలు చెప్పుకొస్తున్నాయి. అయితే నాటోకూటమిని తూర్పువైపు విస్తరించకుండా జరిగిన ఒప్పందాన్ని కూడా ఈ దేశాలు ఉల్లంఘించాయని రష్యా ఆరోపణగా ఉంది. రష్యా వైఖరి ఇదేవిధంగా కొనసాగితే నాటో దేశాలు, అగ్ర రాజ్యాలు మరింతగా ఆయుధచేయూతనిస్తాయి?ఫలితంగా యుద్ధం మరింత ఉద్రిక్తతలకు దారితీస్తుంది.రష్యా అక్కడితో ఆగుతుందా ఈ యుద్ధకాండకు ముగింపు ఏమిటి అన్న ప్రశ్నలకు సమీపభవిష్యత్తులో సమాధానంలేదు. వాగ్నార్ వంటిప్రైవేటు సైన్యం ప్రాబల్యం ఇపుడు అత్యధికంగా ఉంది. ఒక్క సైనిక ప్రతిఘటనతో తప్ప మరే ఇతర మార్గాల్లోను పుతిన్‌ను ఈ పరిస్థితుల్లో నిలువరించడం సాధ్యం కాదని తెలుస్తోంది.మరో ప్రపంచ యుద్ధానికి దారితీయకుండా ఇప్పటికైనా ప్రపంచదేశాలు యుద్ధ విరమణదిశగా తీవ్రస్థాయి ప్రయత్నాలు జరగాలి. యుద్ధం జరిగిన ఏడాదికాలంలో భారీ ఎత్తున జరిగిన ఆస్తి, ప్రాణనష్టం చెప్పనలవికాకుండా ఉంది. ఈపరిస్థితుల్లో ఉక్రెయిన్ పునర్వ్యవస్థీకరణ జరగాలంటే కనీసం రెండులక్షలకోట్ల డాలర్లు అయినా అవసరమవుతాయని ఇప్పటికే అగ్రరాజ్యాలు అంచనా వేసాయి. యుద్ధం ప్రపంచ శాంతికి భంగం వాటిల్లే దశకు చేరకుండా ఇప్పటినుంచే విరమణ ప్రయత్నాలు ప్రారంభించకపోతే పుతిన్ రానున్న కాలంలో మరింత నియంతగా చెలరేగిపోయే ప్రమాదం లేకపోలేదు.

బలహీనమైన మనస్సు ఎప్పుడూ మాట్లాడాలని ఉబలాటపడితే, దృఢమైన మనస్సు మాత్రం మౌనాన్ని కోరుకుంటుంది.



చెస్టర్ ఫీల్డ్

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్ని మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు. ఆర్నాల్డ్

## ప్రజావాక్కు



### పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**దేశం** స్వచ్ఛభారత్‌వైపు ముందుకు సాగుతూ ఉంది. కాబట్టి ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా గ్రామ స్థాయి నుండి నగరస్థాయి వరకుప్రజలు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలి. పారిశుధ్య కార్మికులతోపాటు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే బహిరంగ ప్రదేశాలైన బస్టాండ్, రైల్వేస్టేషన్, పార్కులు, సినిమాహాళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అలాగే నగర పాలక సంస్థ వారు నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలి. నగరంలో ఆవులు,గేదెలు,గాడిదలు, గుర్రాలు, కుక్కలు లాంటి జంతువులు నగరరోడ్లపై వెళ్లడం నిషేధించాలి.అలాంటి జంతువుల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం జరుగుతుంది. అలాగే ఆ జంతువులు మొక్కలను నాశనం చేస్తాయి. కావున ప్రజలు, అధికారులు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి.

-డి.చాంద్ బాషా, కర్నూలు

### పోలీసుల వైఫల్యంపై విచారణ జరగాలి!

**రాష్ట్రంలో** నాలుగు సంవత్సరాల క్రితం ఎంతో సంచలనం సృష్టించిన వివేకానంద రెడ్డి హత్యపై ఇప్పుడిప్పుడే వాస్తవాలు బయటకు వస్తున్నాయి. అయితే హత్య జరిగిన నాటి నుంచి సి.బి.ఐ దర్యాప్తు పక్క రాష్ట్రానికి తరలించిన రోజువరకు రాష్ట్ర పోలీసు యంత్రాంగంపాత్రపూర్తిగా లోపభూయిష్టంగా, అనుమానాస్పదంగా ఉంది.దీనిపైకూడా లోతైన విచారణ జరగాలి. రాష్ట్ర పోలీసులు హత్యజరిగిన నాటి నుంచి ఏ దశలోనూ చట్టబద్ధంగాక్రియాశీలకంగా దర్యాప్తుకొసాగించలేదు. పైగా సి.బి.ఐ దర్యాప్తునకు సహకరించకపోగా అనేక రకాలుగా అడ్డంకులు సృష్టించారు. నేరస్తులను పట్టుకోవడానికి భిన్నంగా వారిని రక్షించడానికి కుట్రపూరితంగా వ్యవహరించారని సామాన్యుడికి సైతం అనుమానాలు కలుగుతున్నాయి. పోలీసులపై రాజకీయ పరమైన ఒత్తిళ్లు ఉన్నాయన్న అనుమానాలు నివృత్తికావాలి. కేంద్ర నేర దర్యాప్తు సంస్థ సి.బి.ఐ వీటిపై కూడా విచారణ జరగాలి. అప్పుడే వ్యవస్థలపై, వ్యవస్థల పనితీరుపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రజలను బికారులుగా మారుస్తున్న కేంద్రం

**ప్రజలకు** రోజూ అవసరపడే వస్తువుల ధరలను పెంచుతూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నది కేంద్రప్రభుత్వం. నోట్ల రద్దు, జిఎస్టీ నిర్ణయాలు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టయింది. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల మాట దేవుడెరుగు చేస్తున్న ఉద్యోగాలకే భరోసా లేకుండాపోయింది.

-మిథునం, హైదరాబాద్

### రహదారి ప్రమాదాలను అరికట్టాలి

**రహదారి** ప్రమాదాలలో మనదేశం ప్రపంచవ్యాప్తంగా 13వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకుంటోంది. ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, రోజూ కొత్త వాహనాలు కూడా అదనంగా రోడ్లపైకి చేరి ట్రాఫిక్ కిక్కిరిసిపోతున్నా రోడ్ల నిర్మాణం, నిర్వహణలో మాత్రం ఏం మార్పు ఉండటం లేదు. రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా,ఇటలీ, బ్రిటన్,ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు ఎన్నో విస్తృత పరిశోధనలను చేపట్టి రహదారుల నిర్మాణంలో కొత్త పోకడలను అనుసరిస్తుంటే మనదేశంలో మాత్రం పాతచింతకాయ పచ్చడి పద్ధతులనే పట్టుకొని వేళ్లాడుతున్నాం. ప్రస్తుతం ట్రాఫిక్ అవసరాలతోపాటు వచ్చే 20 సంవత్సరాలకు కావల్సిన వసతులు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టాల్సి ఉండగా, మనదేశంలో రహదారుల నిర్మాణం ప్రస్తుత అవసరాలకు కూడా సరిపోకపోవడం దురదృష్టకరం. ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన వారికి కూడా అత్యవసర వైద్యం అందించడంలో ప్రభుత్వాలు వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అంబులెన్స్‌లకు అనారోగ్యం?

**రాష్ట్రవ్యాప్తంగా** 108 అంబులెన్సులు మరమ్మత్తులకు నోచుకోక మూలనపడుతున్నాయి. ఉన్నకొద్దిపాటి అంబులెన్సులు సమయానికిరాక ఎంతోమంది పేదలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మహాప్రస్థానం అంబులెన్సులు అసలు పనిచేయడం లేదు. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని చెప్పడంలో నిజంలేదు. క్షేత్రస్థాయిలో వైద్యసేవలు లోపభూయిష్టంగా ఉన్నాయి. బిల్లులు, వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం సేవల్లో లోపానికి మూల కారణం. పరిస్థితి మెరుగుపడాలంటే ప్రభుత్వంవైద్యశాఖలో పెండింగ్‌బిల్లులను తక్షణమే చెల్లించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గ్రామీణ వలసలను నిరోధించాలి

**నానాటికి** మన ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలపై శీతకన్ను వేస్తూ, చిన్నతరహా నీటిప్రాజెక్టులను సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం, స్థానిక సంస్థల బకాయి నిధులు విడుదల చేయకపోవడం, ఉపాధి హామీ పని దినాలను తగ్గించడం వంటి కారణాలతో తాగునీరు, సాగునీరు, ఉపాధి సక్రమంగా లభించక, కరవు కాటకాలతో గ్రామీణ రైతులు, రైతు కూలీలు పట్టణబాటపట్టడం ఎక్కువైంది. ఈవారంలోనే ఒక్క కర్నూలు జిల్లా గ్రామాల నుండి పదివేల మంది బతుకు తెరువు కోసం పట్టణాలకు వలస వెళ్లారనే వార్తలు వెలువడ్డాయి.

-టి. సాంబశివరావు, నరసరావుపేట

# మానవ హక్కులను మంటగలుపుతున్న కస్టడీ మరణాలు!

*నేరమెంత తీవ్రమైనా, నేరస్తులను అరెస్ట్‌చేసి విచారణ, తగుశిక్ష నిర్ధారణ కోసం న్యాయస్థానంలో ప్రవేశపెట్టడంవరకే పోలీసుల బాధ్యత తప్పశిక్షించే హక్కువారికిలేదు. నేరాభియోగంతో అనుమానితులు లాకప్‌లో ఉన్నప్పుడు వారి వివరాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.యస్.ఆర్ రూపంలో ఉన్నతాధికారులకు తెలియచేయాలి. నేర విచారణ, పరిశోధనలో భాగంగా నేరాభియోగం మోపబడిన వ్యక్తులపై థర్డ్‌డిగ్రీని ఉపయోగించే హక్కు,అధికారం పోలీసుశాఖ కు లేదు. నిజానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోడ్పాటుతో కృత్రిమ మేధస్సుని ఉపయోగిస్తూ నేరవిచారణ చేయడంద్వారా నేరస్తులను భౌతికంగా ఏమాత్రం నొప్పించకుండానే వారి నేరాన్ని తేటతెల్లంచేయవచ్చు.*



నీలం సంపత్

జాతిపిత మహాత్మాగాంధీ మాటల్లో మన ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే యజమానులు, ప్రభుత్వాధికారులెవరైనా వారికి సేవకులే.ప్రజలకు శాంతియుత జీవనాన్ని కొనసాగించేహక్కు రాజ్యాంగంలోని 21వ అధికరణ కానుకగా ఇచ్చిన వైనం బహిరంగ రహస్యమే. దేశంలోఅంతర్గత శత్రువుల బారి నుండి ప్రజలను కాపాడే దుర్భేద్యమైన రక్షణ కవచంగా వ్యవహరించాల్సిన పోలీసు శాఖే కంచే చేను మేస్తున్న చందంగా ప్రజల ప్రాణాలను కబళిస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం ఆ శాఖ పనితీరుపైనే కాదు పౌరహక్కుల పరిరక్షణ పట్ల ప్రభుత్వాల చిత్తశుద్ధిపై మాయని మచ్చగా అభివర్ణించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు.ఈ నేపథ్యంలో మరియమ్మ కన్నా ముందు కస్టడీ హత్యలు జరగలేదనీ, ఖదీర్‌ఖాన్ తర్వాత కస్టడీ హత్యలు ఇక జరగవని చెప్పడం సాధ్యం కాదేమో. నిజానికి రాజ్యాంగ నిబంధనల ప్రకారం సంఘ విద్రోహశక్తుల బారి నుండి ప్రజల ప్రాణాలను కాపాడాల్సింది పోలీసులే. కాగా వారి ఇల్లీగల్ కస్టడీలో రోజుకి నాలుగు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయనే ఓ స్వతంత్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ చేసిన పరిశోధన ఆందోళన కలిగిస్తోంది. రికార్డులోలకి వచ్చేవి ఇన్నైతే, ప్రభుత్వం, పోలీసుల ఒత్తిళ్లతో రికార్డులలోకి రాకుండా జరుగుతున్నవి మరెన్నోనని ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చెందుతున్నారు. ఓవైపు ఎంత ఘోర నేరం చేసినా మరణశిక్షను అమలు పరచరాదని ప్రపంచ వేదికలపై అనేక దేశాలు ఘోషిస్తుంటే అసలు నేర నిర్ధారణ కన్నా ముందే ఓ ముద్దాయి పోలీసుల ఇంటరాగేషన్‌లో ప్రాణాలు కోల్పోతుండటం వల్ల న్యాయమూర్తులే విస్తుపోతున్నారు. దీనికి ప్రధానమైన కారణం మన పోలీసులు ఇంకా ఆంగ్లేయుల పాలనలోనే పనిచేస్తున్నామనే భావనలో కొనసాగుతుండడమని న్యాయనిపుణులనుకుంటున్నారు. సమాజంలో ఏ నేరం జరిగినా సదరు నేరానికి పాల్పడిన వ్యక్తులను భారత శిక్షాస్మృతిననుసరించి అరెస్టు చేసి న్యాయస్థానంలో విచారణ కోసం ప్రవేశపెట్టాల్సిన బాధ్యత నిస్సందేహంగా పోలీసుశాఖదేనని చెప్పకతప్పదు. అయితే సదరు అరెస్టులకు ముందు సి.ఆర్.పి.సిలోని సెక్షన్ 41 ప్రకారం నేరారోపణ అభియోగం మోపబడిన వ్యక్తులకు నోటీసు ఇవ్వాలి. ఆ తర్వాత వారి కుటుంబ సభ్యులకు అరెస్టు విషయం తెలియచేసి వారి సంతకం తీసుకున్న తర్వాతే నేరారోపణ గల వ్యక్తులను సాక్షుల సమక్షంలో తమ కస్టడీలోకి తీసుకోవాలని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్పష్టంగా చెబుతోంది. ఈ నిబంధన రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఏ పోలీసు స్టేషన్‌లోనూ అమలు జరగని నేపథ్యంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం అప్పుడెప్పుడో తాను జారీ చేసిన మార్గదర్శకాలను అమలు పరచడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని పోయినేడాది ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు, పోలీసులకు తాఖీదులిచ్చిన నేపథ్యంలోనే మనరాష్ట్ర పోలీసుశాఖ ఈ మధ్యకాలంలో సిఆర్‌పిసి సెక్షన్ 41 ప్రకారం నోటీసు ఇచ్చిన తర్వాతే నేరారోపణగల వ్యక్తులను అరెస్టు చేస్తున్న వైనం బహిరంగ రహస్యమే. అయితే కస్టడీలోకి తీసుకున్న సదరు వ్యక్తులను పోలీసు స్టేషన్‌లోకి తీసుకువచ్చిన తర్వాత నేర సంఘటనతోపాటు అందులో పాలుపంచుకున్న అభియోగం మోపబడిన వారి వివరాలను సిడిలో నమోదుచేసి ఉన్నతాధికారులకు సమాచారాన్ని చేరవేస్తూ రిమాండ్ రిపోర్టు తయారు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచాలి. సదరు అభియోగం మోపబడిన వ్యక్తులను న్యాయస్థానాల అనుమతి ద్వారానే పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించే హక్కును కలిగివుంటారు.అరెస్టులకు సంబంధించిన ఈ నేర న్యాయచట్టాల ప్రాథమిక నిబంధనలపట్ల ప్రజలకు అవగాహన కలిగించాల్సిన బాధ్యతహక్కుల సంఘాలతోపాటు బుద్ధి జీవులదేనని చెప్పకతప్పదు.వందల, వేల కోట్ల రూపాయల కుంభకోణాలతో



దేశ ఆర్థికవ్యవస్థ వెన్ను విరుస్తున్న వైట్‌కాలర్ నేరస్తులను అరెస్టు చేసే సందర్భంలో సి.ఆర్.పి.సిలోని సెక్షన్ 41 ప్రకారం నోటీస్ ఇవ్వాలనే నిబంధనను పాటిస్తుండడంతోపాటు పోలీసు కస్టడీలో మాత్రమే కాదు జ్యుడిషియల్ కస్టడీలో కూడా రాచమార్యాదలు పొందగలుగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి భిన్నంగా సాధారణ నేరాలు చేస్తున్న అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులను అరెస్టు చేసేటప్పుడు ఈ నిబంధనను ససేమిరా పాటించకుండా ఏఅర్ధరాత్రో, అపరాత్రో ఇల్లీగల్‌గా తమ కస్టడీలోకి తీసుకుని థర్డ్‌డిగ్రీతో చిత్రహింసలకు గురిచేస్తూ కొన్ని సందర్భాల్లో నేరంచేయకున్నా,వారే నేరం చేసినట్లుగా కన్ఫెషన్ స్టేట్‌మెంట్ తీసుకోవడానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారనే అభియోగాలు పెచ్చుమీరుతున్నాయి.అయితే పోలీసు కస్టడీలో ముద్దాయిల నేరాంగీకార ప్రకటన న్యాయస్థానాలలో చెల్లదనే సత్యం పోలీసులకు తెలిసికూడా వారెందుకు ఈప్రయత్నం చేస్తున్నారో అంతుపట్టడం లేదు.నిజానికి థర్డ్‌డిగ్రీ చట్ట విరుద్ధమైన అమానవీయ చర్యే. కాబట్టి దానికి పాల్పడుతున్న పోలీసులు శిక్షార్హులే. భారత శిక్షాస్మృతిప్రకారం నేరాన్నిబట్టి శిక్ష ఉంటుంది తప్ప నేరానికిపాల్పడిన వ్యక్తుల సాంఘిక,ఆర్థిక,అధికార స్థాయిని బట్టి కాదు.నేర విచారణలో భాగంగా పోలీసులు దీనిని ఉపయోగించడానికి కారణం రాజకీయ ఒత్తిళ్లో లేదా లంచాల ప్రేరణోకా వచ్చనే న్యాయవాదుల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. వివక్షతో తమ స్వార్థ ప్రయోజనాలకోసం ఒకరికి ఫేవర్ చేయాలనే దృక్పథంతో కిందిస్థాయి పోలీసులు అతిఉత్సాహంతో, ఉన్నత స్థాయి పోలీసు అధికారుల పర్యవేక్షణలోపంతో కస్టోడియల్ హింస పెరుగుతోంది.పోలీసు కస్టడీలో ముద్దాయిలు మరణిస్తున్నక్రమంలో ప్రభుత్వం ఆత్మరక్షణలో భాగంగా తమపోలీసు ఉన్నతాధికారుల సపోర్ట్‌తో రికార్డులను తారుమారు చేస్తూ సాక్ష్యాలను ఏమారుస్తూ కస్టడీమరణాలలో పాలుపంచుకున్న పోలీసులను రక్షించేప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో ఈ తరహా ఆకృత్యాలు మళ్లీమళ్లీ జరుగుతున్నాయని మానవ హక్కుల పరిరక్షణ సంస్థలు ఆరోపిస్తుండడం గమనార్హం. కస్టడీలో నేరాభియోగం మోపబడిన ముద్దాయిలు ప్రాణాలను కోల్పోయినప్పుడుదానికి కారుకులైనపోలీసులను కొంత కాలంపాటు సస్పెండ్ చేయడం లేదా మరోప్రాంతానికి బదిలీచేయడంతో ప్రభుత్వం చేతులు దులుపుకోవడం,మరణించినవ్యక్తులకూ, వారి కుటుంబాలకు ఏరకమైన స్వాంతనను కలిగించదనే నిష్ఠూర సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఈ నేపథ్యంలో నిస్సహాయులైన బాధితులకు న్యాయంచేయడానికి సదరు అమానవీయ సంఘటనలపై సుమోటోగా విచారణకు ఆదేశించడం ప్రజాస్వామ్యవ్యవస్థలో శాసన, కార్య నిర్వాహకవ్యవస్థల పనితీరుని విశ్లేషించే రాజ్యాంగ బద్ధమైన బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తిస్తున్న న్యాయస్థానాలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు అభినందించడం గమనార్హం.నేరం, శిక్షలకు సంబంధించిన ఇండియన్ పీనల్ కోడ్‌తోపాటు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్,ఎవిడెన్స్‌యాక్ట్, ఇతర నేరన్యాయచట్టాలురాజ్యాంగ చట్టాలననుసరిస్తూ ఎలాంటి వివక్షకు తావులేకుండా నేర విచారణ జరిపి దోషులను శిక్షించాల్సిందే.కానీ ఆచరణలో నేరాన్ని బట్టి శిక్షకాకుండా నేరం చేసిన వారి సామాజిక, ఆర్థిక స్థాయిని బట్టి విచారణ సంస్థలు వివక్షాపూర్వకంగా విచారణ జరిపి శిక్షలు విధిస్తున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వాలు తమ నిజాయితీని, నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్,జాతీయ మానవ హక్కుల కమిషన్‌లను స్థాపించి రాష్ట్రంలో దేశంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న వైనం బహిరంగ రహస్యమే. వీటికితోడు అంతర్జాతీయ స్థాయిలో మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా అకుంఠిత దీక్షతో పనిచేస్తున్న ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లాంటిప్రపంచస్థాయి మానవ హక్కుల పరిరక్షణ స్వచ్ఛంద సేవాసంస్థలు సైతంకులవివక్ష దాడులు, పరువుహత్యలు,మూకదాడులు, ఇల్లీగల్ ఎన్‌కౌంటర్లు, లాకప్ హత్యలు లాంటి ఉదంతాలతో రాష్ట్రంలో,దేశంలో మానవహక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు సదరుదాడుల్లో ప్రాణాలు కోల్పోతున్న వారికి, వారికుటుంబ సభ్యులకు సముచిత న్యాయాన్ని కలిగించడానికి త్రికరణశుద్ధితో పాటుపడుతుండడం అభినందనీయమే. నేరమెంత తీవ్రమైనా, నేరస్తులను అరెస్ట్‌చేసి విచారణ, తగుశిక్ష నిర్ధారణ కోసం న్యాయస్థానంలో ప్రవేశపెట్టడంవరకే పోలీసుల బాధ్యత తప్పశిక్షించే హక్కువారికిలేదు. నేరాభియోగంతో అనుమానితులు లాకప్‌లో ఉన్నప్పుడు వారి వివరాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.యస్.ఆర్ రూపంలో ఉన్నతాధికారులకు తెలియచేయాలి. నేర విచారణ, పరిశోధనలో భాగంగా నేరాభియోగం మోపబడిన వ్యక్తులపై థర్డ్‌డిగ్రీని ఉపయోగించే హక్కు,అధికారం పోలీసుశాఖకు లేదు. నిజానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోడ్పాటుతో కృత్రిమ మేధస్సుని ఉపయోగిస్తూ నేరవిచారణ చేయడంద్వారా నేరస్తులను భౌతికంగా ఏమాత్రం నొప్పించకుండానే వారి నేరాన్ని తేటతెల్లంచేయవచ్చు. నేరం చేసిన వారు ఎవరైనా శిక్షాస్మృతి ప్రకారంవారిని విచారించి శిక్షించాల్సిందే. అది పోలీసులకు సైతం వర్తిస్తుంది. అది జరగడం లేదు. కాబట్టే కస్టోడియల్ డెత్‌లు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. అందులో బడుగు బలహీనవర్గాలకు చెందిన వ్యక్తులే బలిపశువులుగా మారుతున్నారు. ●

# పర్యావరణ పరిరక్షణ అవసరం

**డాక్టర్ ముచ్చుకోట సురేష్‌బాబు**

ప్రకృతిలో సహజంగా, కాలానుగుణంగా వచ్చిన మార్పుల వలన కొన్ని జాతులు అదృశ్యమై, మరికొన్ని కొత్త జాతులు ఆవిర్భవిస్తాయి. ప్రస్తుతం ప్రకృతిలో వస్తున్న మార్పులను తట్టుకోలేక ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయి. దీనికి ప్రధాన కారకుడు మానవుడు. విధ్వంసకరమైన అభివృద్ధి పేరిట మానవుడు చేస్తున్న చేష్టలు. మానవుడు జరిపే ప్రకృతి ప్రతికూల చేష్టల వలన యేటా కొన్నివందల జాతులు అంతరించిపోతున్నాయి. ప్రధానంగా భౌగోళిక, జీవావరణ మార్పుల వలన ఇప్పటివరకు ఐదుసార్లు జీవవైవిధ్యం చాలావరకు అంతరించిపోయింది. దాదాపు 350 సంవత్సరాల క్రితం ఐరోపా ఖండంలో మొదలైన పారిశ్రామిక విప్లవం ప్రపంచమంతా వ్యాపించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడి తద్వారా మానవ జనాభా 18 రెట్లు పెరిగింది. సాంకేతిక పరిజ్ఞానంతో సగటు జీవన ప్రమాణాలు మెరుగుపడి మానవుడు అవసరాలు విపరీతంగా పెరిగాయి. పెరిగిన ఆ అవసరాల నిమిత్తం సహజ వనరులు మట్టి, నీరు,గాలి, జంతు, వృక్షజాతులను అస్థిరమైన పద్ధతిలో వినియోగించుకుని పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఈ మానవ చర్య అణు యుద్ధం కన్నా తీవ్రమైనదని శాస్త్రవేత్తల అభిప్రాయం. ఒక జాతి నశిస్తే మనిషి దాన్ని తిరిగి సృష్టించలేడు. జీవవైవిధ్యం దెబ్బతింటే పర్యావరణానికే ముప్పు ఏర్పడుతుంది. జీవుల మధ్య ఆహార గొలుసు దెబ్బతిని ప్రాణులన్నింటికి ప్రమాదం వాటిల్లుతుంది. భూమిపై ఆహారపంటలు, ఫలాలు, ఔషధాలు ఇచ్చే 90 శాతం మొక్కలకు కీటకాలు,పక్షులు పరాగసంపర్క సహకారాలుగా ఉంటాయి.మొక్కలు నశిస్తే వాటిమీద ఆధారపడిన జంతువులు నశిస్తాయి.పక్షులు నశిస్తే మొక్కలు పెరగడం,పంటలు పండటం ఆగిపోతుంది. అంతిమంగా ఏ జీవికైనా ఆహారోత్పత్తి దెబ్బతిని మనుషల మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. నాగరికత నేర్చిన మానవుడి విచక్షణారాహిత్యం వల్ల ఈ జీవవైవిధ్యం ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటున్నది. యేటా కీటకాల్లో 2.5శాతం క్షీణత కలుగుతున్నది. ఫలితంగా అనేక చోట్ల పంటల దిగుబడి తగ్గుతున్నదని అధ్యయనాలు తెలియచేస్తున్నాయి.పర్యావరణ సమతుల్యత అంటే ప్రకృతి వనరులే కాకుండా, అమూల్యమైన జంతుజాలాన్ని కాపాడుకోవడం. ప్రపంచంలో 2.3 శాతం భూభాగంలో 12 శాతం జీవవైవిధ్య జాతులకు నిలయంగా ఉన్న భారత్‌లో కూడా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. 60 శాతం ఉభయచరాలు, 47 శాతం సరీసృపాలు ప్రమాదపుటంచుకు చేరుకున్నాయి. కొన్ని జీవరాసులు నశించినా వాటి ప్రభావం అన్ని జీవుల మీద పడుతుంది. దాంతో పర్యావరణం దెబ్బతిని ఆ దుష్ఫలితం మనుషుల మీద పడుతుంది. ఏ దేశంలోనైతే జీవ వైవిధ్యం కాపాడబడుతుందో ఆ దేశంసమృద్ధిగా ఉంటుంది. జీవవైవిధ్యం దెబ్బతినడానికి ప్రధానకారణం అడవులపై మనిషి దృష్టిపడటమే.అడవుల్లో అణువిద్యుత్ కేంద్రాలు, ఖనిజాల తవ్వకం జరగడం వల్ల జంతుజాలం కనుమరుగవుతున్నది. ప్రతి జీవికి జీవించే హక్కున్నది.కానీ ఇష్టానుసారంగా ప్లాస్టిక్‌వాడకం, వ్యవసాయ ఉత్పత్తులకోసం యంత్రాలవాడకం, శిలాజ ఇంధనాలను మండించడం, గనులతవ్వకం, కర్బన ఉద్గారాలు జీవ వైవిధ్య విధ్వంసానికి ప్రధాన కారణాలు. ప్రపంచ జనాభా విపరీతంగా పెరుగుతున్నది. మనిషి మనుగడకు కీలకమైన జీవ వైవిధ్యానికి ప్రమాదం పొంచి ఉంది. ●

# వివాదాస్పద వ్యాఖ్యలు ఏ పార్టీకి లాభం?

**శ్రీనివాస్ గుండోజు**

రేవంత్ రెడ్డి టిసిసిసి అధ్యక్ష పీఠం అధిష్టించిన తరువాత జరిగిన ప్రతి ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఘోర పరాభావాన్ని చవిచూస్తూ వచ్చింది. ఈ పరాభవాలకు కేవలం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మాత్రమే తప్పుపట్టాల్సిన అవసరం లేదు. రేవంత్ పెద్దరికాన్ని అంగీకరించలేని పార్టీలోని ఒక సెక్షన్ నాయకులు, సీనియర్లే కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాభవాలకు అత్యధిక కారుకులు అనేదివాస్తవం. ఇక కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన మునుగోడు కాంగ్రెస్ స్థానాన్ని దక్కించుకోకపోగా కనీస డిపాజిట్ దక్కించుకోడానికి సైతం పోరాడవలసి రావడంతో తెలంగాణలో ఇక కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ కాపాడలేరనే అభిప్రాయాలు ప్రజల్లో, విశ్లేషకుల్లో వెల్లువెత్తాయి. అందుకు తగినట్టుగానే ఆ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర సైతం తెలంగాణలో పెద్దగా ప్రభావాన్ని చూపలేదు. ఇక భారత రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్), బిజెపిల మధ్య చోటు చేసుకుంటున్న పరస్పర తిట్ల దండకడంతో రాష్ట్రంలో మీడియా అటెన్షన్‌ను ఇరు పార్టీలు పొందుతూ ప్రధాన వార్తల్లో కాంగ్రెస్ నాయకులకు కనీస చోటు దక్కకుండా వ్యూహాత్మక గేమ్‌ప్లాన్ ద్వారా ముందుకు సాగుతున్నట్టు గత రెండు,మూడు సంవత్సరాల రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. ఈ గేమ్‌ప్లాన్‌తో రాష్ట్రంలో రెండో స్థానంలోఉండాల్సిన కాంగ్రెస్‌ను మూడోస్థానానికి పరిమితంచేసేలా రెండు పార్టీలు పావులు కదుపుతూ గత రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో జరిగిన ఉపఎన్నికల్లో బిజెపిని రెండోస్థానంలో నిలిచేలా, కాంగ్రెస్‌ను మూడోస్థానానికి పరిమితం చేసేలా పరిస్థితులనుమార్చగలిగారని భావించవచ్చు.ఈ వ్యూహాత్మక ఎత్తుగడలతో రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం, ప్రధాన ప్రతిపక్షం కేవలం బిజెపి మాత్రమే అనే అభిప్రాయాలను ప్రజల్లో కలిగించేలా పరిస్థితులు తయారయ్యాయి. రాష్ట్రస్థాయి నుండి జిల్లాలస్థాయి వరకు బిజెపి, బిఆర్‌ఎస్ నాయకులు ప్రతిరోజు ఏదో ఒక సందర్భంలో పరస్పర విమర్శలు,తిట్లదండకాలతో జిల్లా,రాష్ట్రవార్తల్లో నిలవడం, కాంగ్రెస్ పార్టీనాయకుల వ్యాఖ్యలకు బిఆర్‌ఎస్ నాయకులు పెద్దగా పట్టించుకోకపోవడంతో మీడియాస్పేస్ కేవలం బిఆర్‌ఎస్, బిజెపిలకే దక్కడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ దాదాపు కనుమరుగయిందనే అభిప్రాయాలు ప్రజల్లో ఏర్పడుతూ వచ్చాయి. అయితే ఈ మధ్యే టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రారంభించిన 'హాత్ సే హాత్ జోడో యాత్ర'కు ప్రజల్లో మంచిస్పందన లభిస్తోంది. ఈ యాత్ర ద్వారా రేవంత్ ప్రజల్లోకి చొచ్చుకుపోయి,అటు ప్రజాసమస్యలను ఓపికతో వింటూనే ఇదివరకటిలా కేవలం కెసిఆర్ అండ్ ఫ్యామిలీని టార్గెట్ చేసి విమర్శలను గుప్పించడమేకాకుండా బిఆర్‌ఎస్ ప్రభుత్వంతో పాటు నియోజకవర్గ స్థాయిలోని ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రుల అక్రమాలను ఎత్తిచూపుతూ అధికార ప్రభుత్వాన్ని, వారి ఎమ్మెల్యేలను, ఎంపిలను, మంత్రులను ఇరకాటంలో పెట్టేలా పదునైన విమర్శలుచేస్తూ ముందుకు సాగుతుండడంతో భారత రాష్ట్రసమితి నేతలు రేవంత్ వ్యాఖ్యలపై స్పందించక తప్పనిసరి పరిస్థితి నెలకొనిఉంది.దీనితో జిల్లా, నియోజకవర్గస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రస్తుతం రేవంత్ రెడ్డి చేపట్టిన 'హాత్ సే హాత్ జోడో' యాత్రకు మీడియా స్పేస్ అధికంగా దక్కుతోంది. ఈపరిస్థితులను రేవంత్ తనకు అనుకూంగా మలచుకుంటూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలను, ఎంపిలను మంత్రులను టార్గెట్ చేసుకుంటూ పదునైన విమర్శలతో ముందుకుసాగితే బిఆర్‌ఎస్,కాంగ్రెస్ మధ్య చోటు చేసుకునే విమర్శలు ప్రతివిమర్శలు, తిట్ల దండకాలకు సంబంధించిన వార్తలకు ప్రధాన దినపత్రికలు, ఛానెళ్లలో, సోషల్ మీడియా వేదికల్లో అత్యధిక స్థానం దక్కే అవకాశాలు ఉంటాయి. తద్వారా బూత్‌స్థాయిలో నైరాశ్యంలో ఉన్న కాంగ్రెస్ కేడర్‌లో నూతనోత్తేజం మొలకెత్తి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా పాల్గొనేలా పరిస్థితులు తయారవ్వొచ్చు. మొత్తం మీద రేవంత్ చేపట్టిన 'హాత్ సే హాత్ జోడో' యాత్ర తెలంగాణలో కాంగ్రెస్‌కు పునరుజ్జీవం పోస్తుందా? బిజెపి బిఆర్‌ఎస్‌ల గేమ్ ప్లాన్‌ను మార్చేసి అధికార బిఆర్‌ఎస్ పార్టీకి తామే అసలైన ప్రత్యామ్నాయమని ప్రజల్లో అభిప్రాయం కలిగేలా చేస్తుందా? అనే ప్రశ్నలను రేకెత్తిస్తోంది. అయితే ఓ పక్క రేవంత్ తన యాత్రతో రాష్ట్రంలో పార్టీకి జీవం పోస్తూ ముందుకు సాగాలనే పట్టుదలతో యాత్ర కొనసాగిస్తోంటే మరో పక్క పార్టీలోని సీనియర్‌నాయకులు కోమటిరెడ్డి వెంటక్ రెడ్డి మాత్రం రేవంత్ యాత్రద్వారా పార్టీకి లభించే క్రెడిట్‌ను జీర్ణించుకోలేని స్థితిలోకి వెళ్లిపోయినట్టు ఆయన ఇటీవలే చేసిన వ్యాఖ్యలను గమనిస్తే ఇట్టే అర్థమవుతుంది. ఓపక్క రేవంత్ తన యాత్రలో బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులపై తనదైన శైలిలో తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ కాంగ్రెస్ పార్టీ బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయశక్తి అని ప్రజల్లో అభిప్రాయాలను కల్పించేలా కృషిచేస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేయడం, అందుకు అనుగుణంగా కెసిఆర్ వ్యూహాత్మకంగా రేవంత్ ప్రభావానికి చెక్ పెట్టేలా శాసనసభలో మోడీని విమర్శిస్తూ కాంగ్రెస్‌పై అనుకూల వ్యాఖ్యలు చేయడంతో బిఆర్‌ఎస్‌పై పదునైన విమర్శలు చేస్తూ ముందుకెళ్తున్న రేవంత్ యాత్ర శ్రమబూడిదలో పోసిన పన్నీరులా మారిపోయేలా పరిస్థితులు తయారయ్యాయి. ఎందుకంటే బిఆర్ ఎస్, కాంగ్రెస్‌లు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలున్నా యని కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు తోడు కెసిఆర్ కాంగ్రెస్‌పై అనుకూల వ్యాఖ్యలను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటే అప్పుడు ప్రజల్లోని బిఆర్‌ఎస్ వ్యతిరేకులు కాంగ్రెస్‌కు ఓటువేసే అవకాశాలు సన్నగిల్లే అవకాశాలుంటాయి. అప్పుడు ఎలాగూ బిఆర్‌ఎస్, కాంగ్రెస్ కలిసి ఒకేప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయేమో అనుకున్న ప్పుడు రేవంత్ బిఆర్‌ఎస్‌పై చేసే విమర్శలకు ప్రజల్లో విలువ ఉండని పరిస్థితి నెలకొని ఉంటుంది. తదనుగుణంగా ప్రజలు కాంగ్రెస్‌ను బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయశక్తిగా చూడలేదు. అప్పుడు పరిస్థితులు బిజెపికి అనుకూలంగా మారిపోయి తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయ శక్తి ఒక్క బిజెపి మాత్రమేననే భావన ప్రజల్లో కలిగేలా పరిస్థితులు తయారవచ్చు. మొత్తం మీద రేవంత్ యాత్ర ప్రభావాన్ని ప్రజల్లో తగ్గించడానికి కోమటిరెడ్డి, కెసిఆర్ కలిసి పన్నిన వ్యూహమా? ఇప్పటికైనా పార్టీలో రేవంత్ పెద్దరికాన్ని అంగీకరించలేని కొందరు నాయ కులు, సీనియర్లు వారితీరును మార్చుకొని బేషజాలకు తావివ్వకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రేవంత్‌తో కలిసి అడుగేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతోకొంత అవకాశాలను పొందవచ్చు. అధికారంలోకి రాలేక పోయినా తెలంగాణలో తమ స్థానాన్ని బిజెపికి అప్పచెప్పకుండా జాగ్రత్తపడి ప్రధాన ప్రతిపక్ష హోదాను నిలుపుకోవచ్చు. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# టిడ్కో గృహాల అభివృద్ధిని సైంధవుడిలా అడ్డుకుంటున్నావ్



- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పై ఎమ్మెల్యే వేగుళ్ల ఫైర్

8 లో..



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## టిడ్కో గృహాలను ప్రారంభించి కేటాయించింది మీరు కాదా..?

### ఎమ్మెల్యే వేగుళ్లను ప్రశ్నించిన పట్టాభిరామయ్య చౌదరి..

**మండపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మండపేట పట్టణంలో టిడ్కో గృహాల నిర్మాణం ప్రారంభించి అవి పూర్తి కాకుండానే లబ్ధిదారులకు కేటాయించింది ఎవరని వైఎస్సార్సీపీ జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకుడు, అంబేద్కర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్ళ పట్టాభిరామయ్య చౌదరి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రశ్నించారు. ఆదివారం ఆయన వైఎస్సార్సీపీ కార్యాలయం సమీపంలో విలేకర్లతో మాట్లాడుతూ వేగుళ్ళ జోగేశ్వరరావు తన అధికారానికి దూరం అవుతున్నామనే భావనతో ఎన్నికల ముందు టిడ్కో గృహాలను ఎంతో అట్టహాసంగా ప్రారంభించి లబ్ధిదారులకు తాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ విషయం మండపేట పట్టణ ప్రజలకు విధితమేనన్నారు. అరకొర సౌకర్యాలతో లబ్ధిదారులను మోసం చేసింది శాసనసభ్యుడేనని ఆయన విమర్శించారు. తొలుత వీటికి సమాధానం చెప్పి చర్చ ప్రారంభించాలన్నారు.

తరువాయి 6లో..

# కానరాని లోకాని వెళ్ళిపోయావా

- ఈదరపల్లి- ముక్కామల బైపాస్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం
- కారును తప్పించబోయి లారీని ఢీకొట్టి ఇద్దరు విద్యార్థులు దుర్మరణం
- గుండెలవిసేలా రోదిస్తున్న కన్నవారు..






**అంబాజీపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

అమ్మా.. ఈరోజు ఆదివారం కదా.. కాలేజీ బస్సు రాదు..ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి.. అందుకే నేను, నా ఫ్రెండ్ బైక్‌పై వెళ్తున్నానని చెప్పిన మాటలు ఆ కన్నవారు తలచుకుని తలచుకుని గుండెలవిసేలా రోదిస్తున్నారు.. ఉన్నత చదువులు చదివి మంచి ప్రయోజకులవుతారన్న కలలు ఒక్కసారిగా కల్లోలంగా మారడంతో ఆ కన్నవారి రోదన వర్ణణాతీతమవుతోంది.. చేతికందివచ్చిన కుమారులు కానరాని లోకానికి వెళ్లిపోయేలా చేసిన కాలం చివరకు కడుపు కోతను మిగిల్చింది..రెండు కుటుంబాల్లో అనంత విషాదంలోకి నెట్టిన విషాద ఘటన డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈదరపల్లి - ముక్కామల బైపాస్ రోడ్డులో అయినవిల్లి మండల పరిధిలోని నేదునూరు పెదపాలెం వద్ద ఆదివారం చోటుచేసుకుంది..

ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో కొత్తపేట మండలం కండ్రిగ పంచాయతీ అల్లపల్లివారి పాలెంకు చెందిన అల్లపల్లి నాగేంద్ర(18), ముక్కామలకు చెందిన నందెపు రాజేష్(17) దుర్మరణం చెందారు. ఇదే వాహనంపై ప్రయాణిస్తున్న మరో విద్యార్థి రాకుర్తివారిపాలెంకు చెందిన కోటిపల్లి మోహనవీరవెంకట సాయికృష్ణ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం ఉదయం ద్విచక్రవాహనంపై అమలాపురంలోని ఓ ప్రయివేటు కాలేజీకి ప్రాక్టికల్ ఎగ్జామ్స్ రాసేందుకు వెళ్లిన వీరు తిరిగి

- తరువాయి 6లో..



## బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల
- జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ శ్రీధర్ కు ఘనసత్కారం

రావులపాలెం, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలను అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ మరియు కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్సిపి డా. బి. ఆర్.అంబెడ్కర్ కోనసీమ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడిగా నియమితులైన కప్పల శ్రీధర్ ఆదివారం గోపాలపురంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

తరువాయి 6లో..



## కళాకారులకు నిరంతరం అండగాఉంటాం

- జక్కంపూడిరాజా

**కోరుకొండ ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త) :** కళాకారులను ప్రోత్సహించడంలోవారికి అండగా నిలబడటంలో తమ ప్రభుత్వం ఎప్పుడు ముందంజలో ఉంటుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజానగరం నియోజవర్గ శాసనసభ్యులుజక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే రాజా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం ఎంతో అదృష్టం గా భావిస్తున్నానన్నారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి, తీవ్రంగా గాయపడిన శ్రీరంగ పట్నం కళాకారుల పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు. మానవతా దృక్పథం తో చనిపోయిన వారి కుటుంబాలకు2 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి లక్ష రూపాయల చొప్పునఆర్థిక సాయం అందిం చడానికి ముఖ్యమంత్రిఅంగీకరించారని రాజా తెలిపారు. త్వరలోనే వారికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు.

- తరువాయి 6లో..

# శిరోముండనం చేయించాల్సి వస్తే ముందు చేయించేది నీకే

- ఎమ్మెల్యే వేగుళ్ళ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్సీ తోట



**మండపేట, పిబ్రవరి 26, ప్రభాతవార్త: శిరోముండనం చేయించాల్సి వస్తే ముందు నీకు మాత్రమే చేయిస్తానని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుపై శాసన మండలి సభ్యుడు తోట త్రిమూర్తులు సంచలన వ్యాఖ్యలు చేశారు.**

తనకు సంబంధం లేని విషయంలో శిరోముండనం కేసు వచ్చిందని, ఆ విషయం కోర్టు చూసుకుంటుందని, తాను ఏనాడూ శిరోముండనం చర్యలకు పాల్పడలేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వివరణ ఇచ్చారు. అధికార ప్రతిపక్ష నాయకులు టిడ్కో గృహాల సమస్యలపై ఆదివారం బహిరంగ చర్చకు సిద్ధమైన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలతో ఇరు పార్టీల నాయకులను గృహ నిర్భంధం చేశారు. మీడియా ద్వారా ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వైఎస్సార్సీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి తనదైన శైలిలో స్పందించారు. శిరోముండనం ఇంత వరకూ ఎవ్వరికీ చేయలేదని అలాంటి పరిస్థితి ఎదురైతే ఎమ్మెల్యే వేగుళ్లకే శిరోముండనం చేస్తానని ఘాటుగా వ్యాఖ్యానించారు. మండపేటలో ఏం జరుగుతుంది ఏంటనేది ప్రజలంతా నిశితంగా పరిశీలిస్తున్నారని అన్నారు. టిడ్కో సమస్యలపై బహిరంగ చర్చకు రమ్మని పిలిచింది వాస్తవమేనని అయితే అక్కడ ముందుగా చర్చించాల్సిన అంశాలు మీకు ముందే తెలియజేసానని ఎమ్మెల్యేకు వివరించారు. వాటి కోసం మాట్లాడకుండా డొంక తిరుగుడు సమాధానం చెప్పడం ఏమీ బాగాలేదన్నారు. టిడ్కో ప్రాజెక్టు మొదలైంది టీడీపీ ప్రభుత్వంలోనన్న సంగతి మరిచిపోతే ఎలా అన్నారు. ఆ ప్రాజెక్టు పేరు చెప్పి కోట్లాది రూపాయలు దోచేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. అప్పటి ముఖ్యమంత్రి మహానేత దివంగత రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే బిక్కిన కృష్ణార్జున చౌదరి 122 ఎకరాల భూమిని సేకరించి ఇళ్ల పట్టాల రూపంలో పేదలకు దానం చేసిన ఘనత బిక్కినకే దక్కుతుందని స్పష్టం చేశారు. అనంతరం టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆ స్థలాలు లాక్కుని పట్టాదారులను ఇబ్బంది పెట్టిన

- మిగతా 6లో..

## వైసీపీ పాలనలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి'



అయినవిల్లి, ఫిబ్రవరి 26 ( ప్రభాత వార్త ) : వైసిపి దాదాపు నాలుగేళ్ల పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు నిత్యవసర ధరలను అమాంతంగా పెంచడంతో ప్రజలు ఇదేం కర్మ అంటూ ప్రశ్నిస్తున్నారని అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గంటి హరీష్ మాధూర్ అన్నారు. మండలంలోని వెలువలపల్లి , చింతనలంక గ్రామాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని

తరువాయి 6లో..

మొదటి పేజీ తరువాయి

## కళాకారులకు నిరంతరం అండగా ఉంటాం

అలాగే శ్రీరంగపట్నం లోని పంచాయతీ, నేతల సహకారంతో కళాకారుల సౌకర్యార్థం ఒక భవనం నిర్మించనున్నట్టు ఎమ్మెల్యే రాజా తెలిపారు. త్వరలోనే స్థలాన్ని గుర్తించి, భవనం నిర్మాణానికి 10లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట

ముందుగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు, ఆత్రేయపురం మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాస్ రాజు ఆధ్వర్యంలో భారీగా రావులపాలెం పార్టీ ఆఫీస్ వద్దకు చేరుకొని, అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి, గోపాలపురం ఎమ్మెల్యే స్వగృహం కు చేరుకొని జగ్గిరెడ్డి ని భారీ గజమాల తో సన్మానించారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి శ్రీధర్ కు దుశ్శాలువా కప్పి సత్కరించారు, అనంతరం అక్కడ నుండి బయలుదేరి స్థానిక సోమ సుందర్ రెడ్డి నగర్ కొత్తకాలనీ వద్ద అభిమానులు, కుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన అభినందన సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో నాయకులూ మాట్లాడుతూ కష్టపడి పని చేసే కార్యకర్తలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద చిన్న తేడా లేకుండా అందరికీ సముచిత స్థానాన్ని కల్పిస్తున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల అధ్యక్షురాలు కుండా అన్నపూర్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామరాజు,ఆలమూరు ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, రావులపాలెం జెడ్పీటిసి కుడుపూడి శ్రీనివాస్, కొత్తపేట జెడ్పీటిసి ప్రవీణ్ గుడాపాటి, ఆత్రేయపురం జెడ్పీటిసి బోనం సాయిబాబా,జవ్వాది రవిబాబు,లాయర్ కృష్ణారెడ్డి, గొలుగులూరి ముని రెడ్డి, బ్రమాజీ, పాల నాగేశ్వరరావు, కొల్లి శ్యాం, దావీదు, గాదిరాజు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని శ్రీధర్ ను అభినందించారు.

## కాలేజీ పేరు లేని భవనంలో పరీక్షా కేంద్రానికి అనుమతి ఇచ్చారా?



**రౌతులపూడి, ఫిబ్రవరి 26( ప్రభాతవార్త ):** ఈ ఏడాది ఇంటర్ ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్కు హాజరయ్యే విద్యార్థులకు జంబ్లింగ్ విధానం లేకపోవడంతో పలు ఆరోపణలు వెలువడుతున్నాయి. ఏ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆ కళాశాలలో ప్రాక్టికల్స్ పరీక్షలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ప్రైవేట్ కళాశాల నిర్వాహకులు చెబుతున్నారు. మండల కేంద్ర గ్రామమైన రౌతులపూడి లో ఉన్న విజేత జూనియర్ కళాశాలలో ఆదివారం ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇంటర్ విద్యార్థులు 20 మంది, ఒకేషనల్ విద్యార్థులు 15 మంది హాజరయ్యారని ఎగ్జామ్స్ చీఫ్ సూపర్డెంట్ ప్రభాకర్ తెలిపారు. రౌతులపూడిలో ఉన్న ప్రైవేట్ కళాశాల పేరు, అడ్రస్ కనీసం భవనానికి కానీ, ఆరు బయట ప్రదర్శన లేదు. ఈ కాలేజీకి సౌకర్యాలు కాగితాల మీదే తప్ప వాస్తవ రూపం లేదు. ఇటువంటి భవనానికి కళాశాల అనుమతులు, పరీక్షా కేంద్రం అనుమతులు ఎలా ఇచ్చారనే పలువురు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. కాలేజీ బోర్డుకి నోచుకోని కళాశాలలో ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ కు లేబరేటరీ సదుపాయాలు ఉన్నట్టా? లేనట్టా? అనే సందేహాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ కాలేజీలో జరుగుతున్న ప్రాక్టికల్స్ పరీక్షలపై ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని పలువురు కోరుతున్నారు.

## టిడిపి రాష్ట్ర పార్టీ సెక్రటరీగా బొడ్డు

### కార్యకర్తలు సంబరాలు



**కాకినాడ సిటీ , ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దివంగత మాజీ ఎమ్మెల్యే బొడ్డు భాస్కర రామారావు తనయుడు బొడ్డు వెంకట రమణ చౌదరి కి టిడిపి రాష్ట్ర సెక్రటరీ గా పార్టీ లో సముచిత స్థానం కల్పించడంతో టిడిపి నాయకులు,కార్యకర్తలలో నూతన ఉత్సాహం నెలకొంది. తమ నాయకుడు దివంగత భాస్కారరామారావు కి తెలుగుదేశం పార్టీ కి ఉన్న అనుబంధాన్ని వృదా కాకుండా ఆయన తనయుడికి పార్టీ లో సముచిత స్థానం కల్పించినందుకు బొడ్డు అభిమానులు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి,రాష్ట్ర ప్రదాన కార్యదర్శి లోకేష్ కి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెంనాయుడుకి, పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడుకి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు అనపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధికి తన తండ్రి అభిమానులు తనకు పార్టీ లో ఉన్న కార్యకర్తలు నాయకులతో పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని బొడ్డు వెంకటరమణ తెలిపారు,

# టిడ్కో గృహాలను ప్రారంభించి కేటాయించింది మీరు కాదా..?

మొదటి పేజీ తరువాయి

విద్యుత్ సౌకర్యం రహదారి డ్రైనేజీ మరుగుదొడ్ల సౌకర్యం వాటర్ పైపులైన్ల సౌకర్యం లేకుండా గృహాలను మీరెలా ప్రారంభించారని ఆయన సూటిగా ప్రశ్నించారు. చదరపు అడుగు నిర్మాణం వెయ్యి రూపాయలు ఉండగా అప్పట్లో 2500 రూపాయలకు కోడ్ చేసి నిర్మించి కోట్లాది రూపాయలు దండుకున్నది మీరు కాదా అని ఆయన ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మీరు మీ అనుచరులు విపరీతమైన అవినీతి చేశారని మండిపడ్డారు. మీరు మీ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి గృహాల అంశాన్ని తెరపైకి తెచ్చి తిరిగి మా మీద అపవాదు వేస్తున్నారన్నారు. ముందు మీ తప్పు తెలుసుకుని ఒప్పుకొని అనంతరం చర్చకు రావాలని ఆయన హితవు పలికారు.

### బహిరంగ చర్చకు గ్రామాల్లో మైకులతో ప్రచారమా

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజబాబు :** బహిరంగ చర్చ అంటే శాసనసభ్యుని వెనుక పదిమంది శాసనమండలి సభ్యుని వెనుక పదిమంది ఉండి విషయాలను చర్చించుకోవాలని, ఇదేదో పెద్ద ప్రమాదం సంభవించినట్లుగా మండపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో మైకుల ద్వారా సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రచారం చేసి రాజకీయ లబ్ధి సంపాదించుకోవాలని శాసనసభ్యుడు వేగుళ్ళ జోగేశ్వరరావు చేస్తున్న తంటాలు ప్రజలందరూ చూసి నవ్వుకుంటున్నారని రాష్ట్ర వైసీపీ కార్యదర్శి రెడ్డి రాజబాబు పేర్కొన్నారు. మీకు టీడీపీ గృహాలపై అసలు చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. మీరు శాసనమండలి సభ్యుడు కలిసి చర్చలు ప్రారంభిస్తే ప్రజలకు మరిన్ని విషయాలు తెలిసి ఉపకారం జరిగి ఉండేదన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాల్సింది తొలుత నిర్మాణం చేపట్టిన ప్రభుత్వమేనని మీ హయాంలో నిధులు ఉండి కూడా మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఎన్నికల ముందు లబ్ధి పొందడానికి అట్టహాసంగా సదుపాయాలు లేని ఇళ్ళను కేటాయించింది మీరు కాదా అని ప్రశ్నించారు. నాడు శాసనసభ్యులు బిక్కిన కృష్ణార్జున చౌదరి 122 ఎకరాలు స్థలాన్ని సేకరించి ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని అయితే మీ ధన దాహంతో 55 ఎకరాలపై నాలుగు అంతస్తులు వేసి అరకొర నిర్మాణాలు చేశారని ఆయన విమర్శించారు. చదరపు గజం రేటు 1000 రూపాయలకే తాను నిర్మిస్తానని నాడు కౌన్సిల్లో తాను స్పష్టంగా చెప్పానన్నారు. వీటికి హామీగా తన ఆస్తులను వేగుళ్ల పట్టాభిరామయ్య ఆస్తులను చేపడతామంటే మీరు దానికి ఒప్పుకోలేదన్నారు. టెండరు వేసుకోమన్నారు. ఈ టెండర్లు రాష్ట్రవ్యాప్త టెండర్లని ఆయన అన్నారు. బ్యాంకుల వద్ద నుండి రుణ సౌకర్యం అందజేసి ఒక్కొక్కరి వద్ద డబ్బులు కట్టించుకున్నది మీరు కాదా అన్నారు. తోట త్రిమూర్తులు గృహాలకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నాలు చేస్తుంటే మీరు చౌకబారు ప్రచారం కోసం ఈ విధంగా చేయడం సబబు కాదన్నారు. ఆదివారం ఉదయం మీ ఇంటి వద్ద ప్రజలకు భోజనాలు టిఫిన్లు ఏర్పాటు చేసి ఈ విషయాన్ని భూతద్దంలో చూపుతున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. అంతకు ముందు వారంతా వైసీపీ కార్యాలయం నుండి టిడ్కో గృహాలకు వెళ్ళడానికి ప్రయత్నించగా రూరల్ ఎస్సై బల్ల శివకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు పార్టీ నాయకులకు మధ్య తోపులాట, వాగ్వాదం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి వైస్ చైర్మన్ లు వేగుళ్ళ నారాయణరావు, పిల్లి గణేశ్వరరావు, కపిలేశ్వరపురం జడ్పీటీసీ, ఎంపీపీలు పుట్టపూడి వీర వెంకట సత్యనారాయణ(అబ్బు), మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, వైఎస్సార్సీపి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## కానరాని లోకాని వెళ్ళిపోయావా కన్నా

ఇంటికి వచ్చేందుకు బైక్పై ప్రయాణమయ్యారు. ఈక్రమంలోనే అయినవిల్లి మండల పరిధిలోని నేదునూరు పెదపాలెం వద్ద ముందు వెళ్తున్న కారును ఓవర్టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న లారీను ఢీకొట్టారు. దీంతో అల్లపల్లి నాగేంద్ర, నందెపు రాజేష ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్ర గాయాలతో కోటిపల్లి వెంకట సాయికృష్ణ బయటపడగా హుటా హుటీన అమలాపురంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. కొత్తపేట మండలంలోని సమీప ప్రాంతాలకు చెందిన ఈ ముగ్గురు విద్యార్థులు స్నేహితులు కాగా వారిలో ఇద్దరు ఇలా ఘోర రోడ్డు ప్రమాదంలో కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో ఆ కన్నవారి రోదనకు అంతులేకుండా పోయింది. అల్లపల్లి పాలెంకు చెందిన నారాయణరావు, అనంతలక్ష్మి దంపతులకు ఓ కుమార్తె, కుమారుడు కాగా ఒక్కగానొక్క కుమారుడ్కైన నాగేంద్ర ఇలా రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం కుటుంబికులు జీర్ణించుకోలేకపోతున్నారు. చిన్న కిరాణ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నారాయణరావు ఎంతో కష్టపడి కుమారుడ్ని ప్రయివేటు కాలేజీలో చదివిస్తున్నాడు. బాగా చదువుకుని ప్రయోజకుడవుతాడని ఆశించిన తమకు ఆ భగవంతుడు తీరని అన్యాయం చేశాడని కన్నవారు గుండెలవిసేలా రోదిస్తున్న తీరు పలువురిని కంట తడిపెట్టించింది. ఇదిలా ఉంటే మరో విద్యార్థి నందెపు రాజేష్ మృతితో ముక్కామల గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. కుమారుని మృతితో రాజేష్ తల్లితండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# శిరోముండనం చేయించాల్సి వస్తే ముందు చేయించేది నీకే

మొదటి పేజీ తరువాయి

ఘనత మీదేనని ఆయన ఎమ్మెల్యేపై ధ్వజమెత్తారు. గ్రూప్ హౌస్ ల పేరుతో ఒకరి మీద ఒక్కరిని ఎక్కించి ఆ కాంట్రాక్టరు దగ్గర కోట్లు దండుకున్న ఘనుడివి నువ్వన్నారు. షీర్వాల్ టెక్నాలజీ పేరుతో చదరపు అడుక్కి రూ 2000 కు పైగా నొక్కేసింది నువ్వా కాదా అన్నది చెప్పాలన్నారు. అప్పట్లో ప్రతిపక్ష హోదాలో ఉన్న రెడ్డి రాధాకృష్ణ కౌన్సిల్లో పలు మార్లు అడ్డుకున్నది వాస్తవం కాదా అని గట్టిగా అడిగారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని పసిగట్టి రెడ్డి రాధాకృష్ణ, అప్పటి వైసీపీ కో ఆర్డినేటర్ వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి నిన్ను మీడియా సాక్షిగా నిలదీసింది అవునా కాదా చెప్పాలన్నారు. అప్పటి భవన నిర్మాణ రేట్లను, మీరు దోచుకుతినడానికి నిర్ణయించుకున్న మీ సొంత రేట్లను బేరీజు వేసి చూస్తే అడ్డగోలుగా అవినీతికి పాల్పడుతున్నారని మా పార్టీ నాయకులు అడ్డుకున్నది నిజం కాదా సమాధానం చెప్పాలన్నారు. పైగా తనకు పట్టాభి గానీ రాజబాబు గానీ ఏనాడూ సవాల్ చేయలేదని అబద్ధాలు పలకడం సిగ్గుండాలని తూర్పార పట్టారు. టిడ్కో గృహ నిర్మాణానికి చదరపు అడుగుకి రూ 1000 లు చొప్పున తమకు అప్పగిస్తే మా వాళ్ళే అన్ని హంగులతో కట్టి అప్పగిస్తామని ఆ రోజున సవాల్ చేసింది మరిచిపోయి అడ్డదిడ్డంగా మాట్లాడితే ఎలాగని ప్రశ్నించారు. చర్చకు వచ్చేటప్పుడు ఇరువైపుల నుండి తలో పదిమంది వచ్చేదానికి, నియోజక వర్గం అంతా చాటింపు వేసుకుని రండహో అని ఇంటి వద్ద జనాన్ని పెద్ద సంఖ్యలో సమీకరించడం బల ప్రదర్శనకు వస్తున్నావా అని ప్రశ్నించారు. తానైతే ఏ ఒక్కరికీ కబురు పెట్టలేదన్నారు. ప్రచార ఆర్భాటం కోరుకునేది నువ్వా నేనా అంటూ మండిపడ్డారు. చర్చ జరగకుండా పోలీసులతో తానే జరగనీయకుండా చేశానని మాట్లాడటం ఎమ్మెల్యే సిగ్గుండాలని ఎద్దేవా చేశారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేసిన వేగుళ్లకు ఆపాటి పరిజ్ఞానం లేకపోతే ఎలా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దేశంలో ఎక్కడైనా ఇలాంటి సవాళ్ల తాలూకు చర్చలు జరిగినప్పుడు ఎవరి ప్రమేయం లేకుండానే పోలీసులు వస్తారన్న సంగతి తెలియకపోతే ఎలాగని విమర్శించారు. ప్రతిదానికి తనను ఏదో ఒకటి అనడం ఆతర్వాత నాతో అనిపించుకోక పోతే మీకు నిద్ర పట్టదేమోనని చురకలు వేశారు. చర్చలకు భయపడే రకం కాదన్నారు. ఎందుకంటే టిడ్కోపై చర్చకు మీకు భయమేమో గానీ నాకు కాదన్నారు. చర్చకు వస్తే గతంలో చేసిన అవినీతి బండారం బయట పడుతుందని మీరు వణుకు పుట్టాలేమో గానీ తనకు కాదని హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, వైస్ చైర్మన్ పిల్లి గనేశ్వరరావు, కో ఆప్షన్ల రెడ్డి రాధాకృష్ణ, సయ్యద్ రబ్బానీ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మీగడ శ్రీనివాస్, కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాద్, కొవ్వాడ బేబీ, యెర్నేని ప్రభావతి, జొన్నపల్లి విజయ లక్ష్మి, మొండి భవాని తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి'



ఆదివారం నిర్వహించారు.ఈసందర్భంగా హరీష్ మాధూర్ మాట్లాడుతూ వెసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిత్యావసర సరుకులతో సహా ధరలు ఆకాశానికి అంటుతున్నాయని, సామాన్యుడు బతకడం కష్టంగా ఉంటూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పూర్తిగా లేవని, కావున వైసిపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.కో కన్వీనర్ నామన రాంబాబు మాట్లాడుతూ గ్రామాల్లో రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలా మందికి పెన్షన్లు పీకేశారన్నారు. ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ, వారి అభిప్రాయాలను సేకరించారు. సంక్షేమ పథకాల పేరిట రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, అభివృద్ధి పథంలో ఉన్న రాష్ట్రాన్ని అవకతవక నిర్ణయాలతో కంపెనీలను వెళ్లగొట్టి రాష్ట్ర భవిష్యత్తు అధోగతి పాల్జేసారని అన్నారు.నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని అన్నారు.రానున్న ఎన్నికల్లో వైసిపిని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు.ప్రజల కష్టాలు తీరాలంటే టిడిపిని గెలిపించాలని కోరారు. అంతకు ముందు ఆయా గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర హెచ్.ఆర్.డి సభ్యుడు నేదునూరి వీర్రాజు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యవర్గ కార్య నిర్వాహక దర్శి కల్లేపల్లి సుబ్బరాజు, జిల్లా కోశాధికారి సత్తిబాబు రాజు రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్బారావు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోర్త సత్తిబాబు ఎస్సీ సెల్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీను చింతా వనుముల రావు,బడుగు వెంకటేష్,అందే సత్య నారాయణ, నిల్లా సూరిబాబు,చల్లా శ్రీను,వంకా నాగేశ్వర రావు,పరమట ధనరాజు,మోత వెంకటేష్,బడుగు దొరబాబు, పరమట మధు ,బడుగు దొరబాబు, దోనిపాటి మహేష్, దుక్కిపాటి మధు,దోనిపాటి మహేష్,మోత వెంకటేష్, శలానరసన్న ,నందిక కిరణ్ ,బాబులు ,కృష్ణ,నవీన్,అశోక్,కర్రి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## వెంకన్నకు 3 లక్షలు దాతలు విరాళం

### కన్నవారి కోరిక నెరవెర్చిన కన్న బిడ్డలు

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** తన తండ్రి మాటకోసం కుటుంబ సభ్యులు దాచుకున్న సొమ్ము స్వామివారి ఆలయ నిర్మాణానికి ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని ఆలయ నిర్మాణానికి ఇలాంటిదాతల సహకారం మారువలేనిదని దాతలవల్లే అన్నీసౌకర్యాలు కల్పిస్తున్నామని. దాతలు కూడా స్వంచ్ఛంధంగా ముందుకు వస్తున్నారని అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవి అన్నారు. అమలాపురం వెంకన్న ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులుకు తమ వంతు సాయంగా అమలాపురంపట్టణం గోఖలేవీధి కి చెందిన అక్షింతల రామమూర్తి, అచ్యుతం దంపతుల జ్ఞాపకర్ధం వారి కుమార్తెలు, కుమారుడు 3లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ అమౌంట్ ను ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా దక్షిణంవైపు శాలహారానికి వినియోగిస్తున్నారు. ఈ అమౌంట్ ను ఆదివారం ఆలయ ధర్మకర్తల సమక్షంలో చైర్ పర్సన్ దూడల విరీతదేవికి అందచేసారు. అనంతరం అక్షింతల రామమూర్తి కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయఅభివృద్ధికి ప్రోత్సాహకర్త యెండురి నాగేశ్వరరావు, వైకాపా యువజన అధ్యక్షులు దూడల ఫణి మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు యెండురి రాఘవ, నడింపల్లి వర్మ , సంసాని అబ్బు, ధునబోయిన బుజ్జి, ఈఓ డి. సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ టియుసి జిల్లా అధ్యక్షులుగా వెంకటేశ్వరావు

**ముమ్మిడివరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

: వైయస్సార్ టియుసి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఎల్లమిల్లి వెంకటేశ్వరరావు (పెద్ద) ఆదివారం బాధ్యతలు చేపట్టారు ముమ్మిడివరం వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ సమక్షంలో జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు ముమ్మిడివరం మండల ఆటో గూడ్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా పనిచేస్తున్న వెంకటేశ్వరావును వైయస్సార్ టియుసి జిల్లా అధ్యక్షులుగా ఎంపి చేశారు ఈ సందర్భంగా వెంకటేశ్వరావు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మనపై ఉంచిన బాధ్యతలకు న్యాయం చేస్తా అన్నారు ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ మంత్రి పిలిపే విశ్వరూప్ పార్టీ నాయకులు పెనుమత్స చిట్టి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మండల ఆటో యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొంతు సత్య శ్రీనివాస్ ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు పెనుమత్స జగ్గప్పరాజు లతోపాటు పలువురు పాల్గొన్నారు..





## ఘనంగావెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు
### సూర్య వాహన సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా సూర్య వాహన సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్. ఆదివారం కామిశెట్టి వేణుగోపాలరావు నాయుడు కుమారులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూర్య వాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే గొల్లపల్లి ముఖ్యంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం స్వామివారికి కొబ్బరికాయ కొట్టి వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి మునిస్వామి, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ కే రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ , ఎస్సై శేరు నూకరాజు, అన్న డీఎంకే కార్యదర్శి మంచాల సత్య సాయికుమార్ ,ఎస్ఆర్ఎంటి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### రైల్వే ప్రాజెక్ట్ రాష్ట్ర నిధులకై
## కాంగ్రేస్ పార్టీ నిరసన



**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** అమలాపురం పట్టణం గడియార స్తంభం సెంటర్ లో ఆదివారం కాంగె)స్ పార్టీ ఆద్వర్యంలో రైల్వే రాష్ట్ర వాటా నిదులకోసం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోటిపల్లి- నర్సాపురం రైల్వే ప్రాజెక్ట్ కై రాష్ట్ర వాటా నిధులు వెంటనే విడుదల చేయాలని కోరినారు. ఈ సందర్భంగా కాంగె)స్ పార్టీ నాయకులు వినతిపత్రాలు నాయకులు అందరూ రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపటం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, రూరల్ మండల అధ్యక్షులు కుడుపూడి శీ)ను, ఉప్పలగుప్తం మండల అధ్యక్షులు పోలిశెట్టి హరిబాబు, ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్ బీఎజే డబ్ల్యు రెడ్డి బాబు, యూత్ కాంగె)స్ జిల్లా అధ్యక్షులు గంటి ప)వీణ్ కుమార్, రాష్ట్ర మహిళా నాయకురాలు మహ్మద్ షకీల, పట్టణ కార్యదర్శి మెల్లేటి వెంకటేశ్వర రావు,కాంగె)స్ పార్టీ సినియర్ నాయకులు రాయుడు రమణ, వాకపల్లి రాంబాబు,దంగేటి రమణ, ఈతకోట సోమరాజు,వస్కా బాబు,ఏ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జడ్డంగి కంటి వైద్య శిబిరంలో 150 మందికి వైద్యసేవలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** అల్లూరి జిల్లా, రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి మండలం, జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం కాకినాడ అంజు కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సర్పంచ్ కొంగర. మురళీకృష్ణ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల వైసీపీ కన్వీనర్, సొసైటీ ఛైర్మన్ సింగిరెడ్డి. రామకృష్ణ ప్రారంభించారు. 154 మంది కంటి సమస్య రోగులకు వైద్య పరీక్షలు చేయగా, వారిలో 52 మందికి కంటి ఆపరేషన్లు అవసరంగా గుర్తించమని డా. విమీ అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్య శిబిరం ఉచితంగా నిర్వహించిన అంజు కంటి ఆసుపత్రి వైద్య సిబ్బందిని మండల కోఆప్షన్ సభ్యులు అడపా. కామేశ్వరరావు, లారీ యూనియన్ అధ్యక్షులు సింగిరెడ్డి రవిలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, సొసైటీ ఛైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ, అల్లూరి లారీ యూనియన్ అధ్యక్షులు సింగిరెడ్డి. రవి, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వైసీపీ శ్రేణులు వీరమల్ల సత్యనారాయణ, మార్నిడి భద్రం, ఆసుపత్రి పి.ఆర్.ఓ సూర్యనారాయణ, డా. శర్మిన్, కంటి వైద్య నిపుణులు, ఆయుష్ ఆచార్య, సుల్తాన్, రాజ్ కుమార్, మృణాళిని, సిబ్బంది కన్నా. శ్రీనివాసరావు, నాగేంద్ర, చక్రధర్, సాంబ, రబ్బని పాల్గొన్నారు.



### ఆత్రేయపురంశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో
# ఘనంగా కళ్యాణోత్సవం, హనుమత్ వాహన మహోత్సవం





**ఆత్రేయపురం, ఫిబ్రవరి 26( ప్రభాత వార్త ):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు ( రమణ రాజు) సోదరులు, శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులు చేతులు మీదుగా స్వామివారి కల్యాణోత్సవాన్ని కన్నుల పండువ గ నిర్వహించారు. వేద పండితులు వైఖానస మహాదాచార్య శ్రీమాన్ ఖండవిల్లి సూర్యనారాయణ చార్యులు ( రమణ బాబు ), సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి మరియు ఆలయ అర్చకులు వేద పండితుల బృందం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం సంకల్పము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము,



విశేష హెూమము నిర్వహించారు.

అనంతరం ఎదురు కోలోత్సవం, జగత్ కళ్యాణార్థం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కడు రమనీయంగా నిర్వహించారు. రాత్రి వైభవంగా ఆత్రేయపురం ప్రధాన వీధుల గుండా హనుమత్ వాహనంపై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని, నూతన దేవేరులతో సహా మేళ తాళాలతో వేలాది మంది భక్తుల సమక్షంలో ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట చేకూరి కృష్ణంరాజు, యాతం అబ్బి స్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు అటో డ్రైవర్



**ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ఉపాధి లేక సరియైన పనులు లేక కుటుంబపోషణ నిమిత్తం విదేశాలకు వెళ్ళి ఏజెంట్ ద్వారా మోసపోయిన ఎందరో మహిళ లను స్వదేశానికి తీసుకువస్తు ఎన్నోకుటుంబాల లో వెలుగు నింపుతున్న ఒక అటో డ్రైవర్ ఎందరికో ఆదర్శ నీయుడనే చెప్పవచ్చు. వివరాల్లోకి వెళ్లితే డాక్టర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా చల్లపల్లి గ్రామానికి చెందిన దేవరపల్లి సుబ్బన్న మాస్టారు కుమారుడు వెంకటరమణ విద్యార్థి దశ నుండి సేవాదృక్పధం అలవర్చుకుని కష్టం వచ్చినవారిని ఆదుకోవడం అలవాటు చేసుకున్నాడు. అనేక స్వచ్ఛంద సేవా సంస్థల లో పనిచేసాడు. ఉద్యోగం లేక అటో నడుపుకుంటు కష్టాలు లో వున్న వాళ్లకు సహయ పడుతు వుంటాడు.వివిధ పనుల నిమిత్తం దుబాయి బెహ్రాయి న్ కువైట్ దేశాలకువెల్లి ఆచూకీ లేకుండా పోతున్నవారి ఆచూకీ తెలుసుకునేందుకు ఉన్నతాధికారులు తో పరిచయాలు ఏర్పరుచుకుని ఆచూకీ తెలుసుకుంటు వుంటాడు . అదే పనిగా అమలాపురం సమీపంలోని రోళ్లపాలెం గ్రామానికిచెందిన నాగాబత్తుల శ్రీనివాస్ భార్య కొండాలమ్మ పనులనిమిత్తం బెహ్రాయిన్ వెళ్లి కొంతకాలం బాగానే పనిచేస్తు కుటుంబంతో కలసి క్షేమ సమా చారం తెలుపుతు వుండేది . ఆతదుపరి ఆమే అచూకి తెలియకుండా పోవడంతో ఏడు సంవత్సరాలు నుండి ఆమే కుటుంబ సభ్యులు బందువులు కలతచెందారు. కొండాలమ్మ భర్త శ్రీను వెంకటరమణ దృష్టి కి తీసుకు రావడం తో విదేశీ మంత్రిత్వశాఖ తో సంప్రదింపులు జరిపి బెహ్రాయిన్ నుండి ఆమెను స్వగ్రామం నకు ఏ రుసుము ఆశించకుండా తీసుకు రావడంతో ఆగ్రామస్తులు వారి బందువులు వెంకటరమణ సేవలను అభినందించారు . ఇటువంటి వ్యక్తుల ను ప్రతీవారు ఆదర్శంగా తీసుకొపవాలని ఆగ్రామస్తులు కొనియాడడం విశేషం.

## కష్టాల్లో ఉన్న తల్లికి 20 వేల రూ.ఆర్థిక చేయూత

**కొత్తపేట ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్త పేట మండలం, గంటి పల్లి పాలెంకు చెందిన అంబటి విజయ సాగర్ తన తల్లి అంబటి మాణిక్యంకు నాలుగు నెలల క్రితం కాళ్ళ క్రింద సిరలలో రక్త ప్రసరణ ఆగిపోవడం వల్ల భీమవరం ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో సుమారుగా ఐదు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఏంజియోప్లాస్టి చేయించారు అది సక్సెస్ కాకపోవడం వల్ల పరిస్థితి విషమించడంతో కాలు తీసేసారు. ప్రస్తుతం తీసేసిన కాలు గాయం పూర్తిగా తగ్గకముందే మళ్ళీ కుడికాలు కి రక్తప్రసరణ ఆగిపోయిందని వెంటనే మళ్ళీ ఈ రెండో కాలు కి ఏంజియోప్లాస్టి చేయాలంటే 2లక్షలు పైనే ఖర్చు అవుతుందని చేయించకపోతే కాలు తీసేవేయాలని డాక్టర్లు తెలిపారు.వివిధ న్యూస్ పత్రికల్లో వచ్చిన కథనాలు ద్వారా విషయము తెలుసుకున్న కొత్తపేట మండల యువ శెట్టి బలిజ సంఘం వారు ఆ తల్లి యొక్క ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి చలించిపోయి ఆమె వైద్య చికిత్స నిమిత్తం 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఆ తల్లికి శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని యువ శెట్టి బలిజ సంఘ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, గౌరవ సలహాదారు కొప్పిశెట్టి వాసు, ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థసారథి,జాయింట్ సెక్రటరీ .కడలి భీమా,.జోగి మురళి, ట్రెజరరి కముజు తాతాజీ, వాసంశెట్టి శ్రీనివాస్, కూడిపుడి గణపతి, సానబోయిన సురేష్,కముజు శ్రీను,రాయుడు కార్తిక్, కేతా సతీష్, దంగేటి నాని, యనమదల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.





### యానం వెంకటేశ్వర స్వామి రథోత్సవానికి రథాన్ని సిద్ధం చేసిన అధికారులు, ఉత్సవదారులు

**యానాం ఫిబ్రవరి 26,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలలో భాగంగా స్వామి వారి రథాన్ని ఆదివారం కె జంక్షన్ కు తరలించారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వచ్చేనెల 6 తేదీ రథోత్సవానికి సంబంధించి స్వామివారి ఉత్సవాలకు సిద్ధంగా ఉంచారు.ముందుగా న్యూ బస్టాండ్ లోని స్వామివారి రథానికి యానాం పరిపాలన అధికారి మునిస్వామి ప్రత్యేక పూజలు చేసి ట్రాక్టర్ సహాయంతో పిల్లారాయ వీధి మీదుగా ప్రధాన ఆలయం వద్ద ఉన్న చిన్నా సెంటర్ చేరింది.యానాం పోలీస్,మున్సిపల్,విద్యుత్ శాఖ సిబ్బంది, ఉత్సవదారుల పర్యవేక్షణలో రథం తరలింపు ప్రక్రియ సజావుగా జరిగింది.

### రెడీ వన్..టు.. త్రీ..
## టార్గెట్ క్యాచ్

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త) :** రెడీ వన్. టూ.. త్రీ... టార్గెట్ క్యాచ్ అనుకుంటు న్నాయో ఏమో కుక్కలు గుంపులు గుంపులుగా చేరి దారిన పోయే వారి పిక్కలు పీకేస్తున్నాయి. ఒంటరిగా వెళ్లే వారు, ముసలివారు, చిన్నారులు వైపు గుర్రుగా చూస్తూ ఒక్కసారిగా దాడి చేస్తున్నాయి. పిఠాపురం - ఉప్పాడ ప్రధాన రహదారిలో వాకతిప్ప సతీష్ చంద్ర భవనం వద్ద ఆదివారం 10 కుక్కలు ఒకేసారి రావడంతో ఒక మహిళ బెదిరిపోయింది. పక్కనున్నవారు అదిరించడంతో ఆమెకు కుక్కల గండం తప్పినట్లు అయింది. ఇలా మండలంలోని ప్రతి గ్రామంలోనూ కుక్కల బెడద తీరని సమస్యగా మారిపోయింది. కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఎక్కడికక్కడ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కల కట్టడికి ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేకపోవడంతో అధికారులు సైతం చేతులెత్తేశారు. కుక్క కరిస్తే ఇంజక్షన్ చేయించుకోవడం తప్ప మరో గత్యంతరం లేదు. దీంతో కుక్క కాటుకు గురైన బాధితులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరుగులు తీస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కుక్కల భారీ నుండి ఏదో విధంగా తమను రక్షించాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**ముమ్మిడివరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

అమలాపురం ఏఎస్ఏ ఆసుపత్రి, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు వైద్య శిబిరాన్ని లంకాఫ్ తానే లంక సర్పంచ్ కృష్ణమూర్తి ప్రారంభించారు పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న



ఆసుపత్రి, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారిని అభినందించారు ఈ వైద్య శిబిరంలో 550 మందికి కంటి వైద్య పరీక్షలు స్త్రీలకు సంబంధించిన వ్యాధులు దగ్గు ఆయాసం కీళ్ల నొప్పులు షుగర్ బీపీ వంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్యులు ఎం శివ ఆశిష్ గుండాబత్తులు అంజలి జే జోత్స్న ఎం సత్యనారాయణ జి సాయిబాబు యువభారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విప్పర్తి హరీష్ ఆర్గనైజేషన్ సభ్యులు కర్నీడి వెంకటేశ్వర్ రావు నల్లా రాంజీ అరుణ్ కుమార్ సిహెచ్ శ్రీనివాసరావు జి నాగు కెవివి కిషోర్ పి రమేష్ తో పాటు పలువురు పాల్గొని సేవలందించారు.



## పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

**మామిడికుదురు.ఫిబ్రవరి26 ప్రభాతవార్త :** మొగలికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1966-1971విద్యా సం.లో విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థుల కలయిక ఆదివారం జరిగింది.ఈసందర్భంగా స్నేహితులు ఎంతో ఆనందంగా గడిపారు.ఈ బ్యాచ్ కు చెందిన కాశిన వీరభద్రానంద చిన్నికృష్ణ పాఠశాలకు రూ.10 వేలు క్రీడా సామాగ్రి నిమిత్తం విరాళంగా ప్రకటించారు.ఈ విరాళంతో క్రీడా సామాగ్రిని ఖరీదు చేసి ప్రధానోపాధ్యాయుడు టి.ఎస్.కె.డి.ప్రసాదరావుకుఅందించారు. ఈకార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ కొల్లబత్తుల మధువాసన్,పిఇటి పి.పాపన్న, ఉపాధ్యాయులు శ్రీపాద వెంకటేశ్వర్లు, సుబ్బరాజు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా బాల వీరభద్రస్వామి సంబరం



**మామిడికుదురు.ఫిబ్రవరి26 ప్రభాతవార్త :** మండలం లోని బి.దొడ్డవరం గ్రామంలో ఆదివారం శ్రీ బాల వీరభద్రస్వామి సంబరం వైభవంగా నిర్వహించారు.ఈసందర్భంగా కలశ స్థాపన స్వామి వారికి కుంకుమ పూజలు,అభిషేకాలు జరిగాయి.స్వామి వారి మేలుకొలుపు అనంతరం మేళ తాళాలతో వైనతేయ గోదావరి నది కి వెళ్ళి స్నానాలు ఆచరించారు.ఆలయం వద్ద అన్న సమారాధన జరిగింది.రాత్రి నిప్పుల గుండం స్వామి భక్తులు తొక్కారు.ఫినిశెట్టి వెంకటస్వామి, సోదరులు గ్రామ పురజనుల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వీరభద్ర స్వామి సన్నిధిలో భారీ అన్న సమారాధన

**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 26, (ప్రభాత వార్త):** అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వర స్వామి ఆలయం, వీరభద్ర స్వామి ఆలయ సన్నిధిలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. సుమారు 5000 మంది అన్న సమారాధనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ శైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి, చింతా అత్తిలింగం, గొల్ల మల్లేశ్వరరావు, లక్కింశెట్టి నాగమల్లేశ్వరరావు, పడవల బాలాజీ కోటేశ్వరరావు, పిచ్చిక కోటేశ్వరరావు చింతా ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ జేపీ పార్టీ బలోపేతం లక్ష్యంగా సమావేశం

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాఅమలాపురం.ఎన్ జేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్ జే పీ పార్టీ జిల్లా దేవాదుల సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన రాష్ట్ర ఎన్ జే పీ పార్టీ అధ్యక్షులు కడియం సూరిబాబు విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయాలని, రాబోయే ఎలక్షన్లలో రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ, పార్లమెంటులో స్థానాల్లోనూ పోటీ చేస్తారని, గ్రామస్థాయి నుంచి ఎన్ జేపీ పార్టీని బలోపేతం చేస్తామని, ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేయాలని, ప్రస్తుతపు కోనసీమ జిల్లా ఉన్నటువంటి కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్, కేంద్రంనామాత్రపు నిధులను కేటాయించడంసరికాదని,దీనికి పాలకులు నిర్లక్ష్య వైఖరి కారణమని వెంటనే రాష్ట్ర ప్రభుత్వ ని దిని కూడా వెంటనే తీసుకురావాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, జిల్లాలోని పార్టీ కార్యకర్తలు సభ్యత్వం తీసుకోవాలని అన్ని వర్గాలకి న్యాయం చేసే దిశలో ఎన్ జే పీ పార్టీ కృషి చేస్తుందని, ఇటీవలప్రకటించిన ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలలో కొన్ని కులాలకు మాత్రమే న్యాయం జరిగిందని, వెనుకబడి ఉన్న బీసీల్లో కొన్ని కులాలకు న్యాయం జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందాళ సూర్యనారాయణ, మట్టపర్తి సాయిబాబా, బొక్క రామకృష్ణ, శంకరపు సత్య ప్రసాద్, గి డ్ల సురేష్, మోర్త్ శ్యామ్, కాకరపర్తి గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల అభివృద్ధిని సైంధవుడిలా అడ్డుకుంటున్నావ్

### ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పై ఎమ్మెల్యే వేగుళ్ల ఫైర్

**మండపేట, పిబ్రవరి 26, ప్రభాత వార్త :** మండపేట పట్టణంలో 6128 టిడ్కో గృహాల అభివృద్ధికి శాసనమండలి సభ్యుడు తోట త్రిమూర్తులు సైంధవుడిలా అడ్డుకుంటున్నారని శాసన సభ్యుడు వేగుళ్ళ జోగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది క్రితం జరిగిన పురపాలక సంఘ ఎన్నికలకు టిడ్కో గృహాల లబ్ధిదారులను బెదిరించి ఓట్లు దండుకొని పురపాలక సంఘ ఎన్నికల్లో విజయం సాధించారన్నారు. వారికి నేటి వరకు పూర్తిస్థాయిలో కనీస వసతులు మౌలిక సదుపాయాలు కల్పించకుండా సైంధవుడి మాదిరిగా అభివృద్ధిని అడ్డుకుంటూ వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వారి ఓట్లను తిరిగి పొందడానికి టిడ్కో గృహాలను నానుస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. తాను గత ఏడాదికాలంగా లబ్ధిదారులందరికీ టిడ్కో గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి కేటాయించాలని పోరాటాలు చేస్తున్నానన్నారు. సాక్షాత్తు పురపాలక శాఖ మంత్రి అందజేసిన ప్లాట్లు నేటి వరకు కనీస వసతులు లేకపోవడం ఎంతో దారుణమన్నారు. కౌన్సిల్ మీటింగులో 2700 మందికి గృహాలను ఇచ్చామని చెప్పిన తోట త్రిమూర్తులు నేటి వరకు 340 మందికి మాత్రమే గృహాల కేటాయింపు జరిపారన్నారు. కేటాయించిన గృహాలకు మరుగుదొడ్ల



సదుపాయం లేదని పూర్తిస్థాయిలో వసతులు లేవని ఆయన ఎద్దేవా చేశారు. ఫిబ్రవరి 14 నాటికి 850 మందికి వసతులు కల్పిస్తామని మార్చి నెలాఖరు నాటికి మొత్తం అందరికీ వసతులు కల్పిస్తామని చెబుతున్నారన్నారు. ఇప్పటివరకు కొన్ని ప్లాట్ లకు మాత్రమే మంచినీరు సదుపాయం కల్పించారన్నారు. శాసనమండలి సభ్యుడు తోట త్రిమూర్తులు చేసిన సవాలుకు తాను కట్టుబడి ఉన్నానని ఆయన అన్నారు. అయితే ఆదివారం జరిగిన పోలీసు బందోబస్తు గృహ అరెస్టులు దగ్గరుండి అధికార పార్టీ చేయిస్తోందని ఆయన విమర్శించారు. చాలెంజ్ చేసింది మీరు తేదీ చెప్పింది మీరు అయితే మీరు వీటికి కట్టుబడి ఉండలేదన్నారు. ప్రచారం కోసమే మీరు ఛాలెంజ్ లు చేశారని పేదలకు లబ్ధి, మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ఆలోచన మీకు లేదన్నారు. ఏప్రిల్ ఒకటిలోగా లబ్ధిదారులందరికీ వసతులు కల్పించని పక్షంలో తాను మండపేట పట్టణ ప్రజలతో సమావేశం జరిపి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన హెచ్చరించారు. శనివారం సాయంత్రం నాటికి 65 ప్లాట్లకు నీరు అందించారన్నారు. తాను చేపడుతున్న దశల వారి ఆందోళనా కార్యక్రమాల వల్ల కొద్దికొద్దిగా ప్లాట్లకు కనీస వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. మేము దెబ్బలాడితే తప్ప పోరాటం చేస్తే తప్ప మీరు కనీస సౌకర్యాలు కల్పించరా అని సూటిగా ప్రశ్నించారు. తనపై ఎటువంటి నేరారోపణలు కానీ శిరోముండన కేసులు గాని లేవని ఆయన ఎద్దేవా చేశారు. గన్నవరంలో తమ నాయకుడు పట్టాభిపై రెచ్చగొట్టి ఉపన్యాసాలు చేస్తున్నారని తప్పుడు కేసులు పెట్టారని ఆయన విమర్శించారు. ఈరోజు పోలీసులు ప్రజల సమక్షంలో చర్చలు జరిగితే మీరు చేసిన తప్పిదాలు బయటపడతాయని మీరే ఆంక్షలు విధించారన్నారు. రాబోయే ఎన్నికల వరకు టిడ్కో గృహాల సమస్యను మీరు నాన్చి పెడుతూ 6128 మంది లబ్ధిదారుల కుటుంబాల ఓట్లు దండుకోవడానికి భయభ్రాంతులు చేస్తే తాము సహించేది లేదన్నారు. ఇప్పటికే లబ్ధిదారులు నెలకు 3000 రూపాయలు చొప్పున అద్దెలు చెల్లిస్తూ ఉన్నారని వెంటనే వారికి పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి గృహాలను కేటాయించాలన్నారు. చట్టాన్ని పోలీసులను గౌరవించే తాను పోలీసులు విధించిన గృహనిర్బంధంలో ఉండిపోయానని ఆయన పేర్కొన్నారు.

# ఎస్సిల పథకాలు ఎత్తేసింది సీఎం జగనే

### • టిడిపి ఆరోపణ

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** అమలాపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో పట్టణ తెలుగు దేశం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కుంచె వెంకన్నబాబు అధ్యక్షతన జరిగిన ఎస్సి సెల్ సమావేశం నకు ముఖ్య అతిధిగా. తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు




పాలమూరి ధర్మపాల్. పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సాయి పాల్గొన్నారు. సమావేశం లో పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లో ఉండగా ఎస్సి లకోసం వారి అభివృద్ధి కోసం 27" పదకాలు ఆ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టారని.ఆ పథకాలు ను ఎత్తే సిన ఘనత వైస్సార్ పార్టీ జగన్ కు దక్కుతుందని టిడిపి సమావేశం ఆరోపించారు. ఎస్సీ సంబందించి వారి ప్రాంతాల అభివృద్ధి కోసం ఎస్సీ ల పేటలలో సీసీ రోడ్లు వేసారని. ఎస్సి పేటలను గోతులు గా ఉంచిన ఘనత జగన్ దని. దళితుల ఓట్లు వేయించుకొనిదళితులను దగాచేసిన విషయం దళితులు మర్చి పోలేదని. దళితులు అన్ని పార్టీ లలో వున్నారని. ఈవిషయం ఎమ్మల్సీ అభ్యర్ధి బొమ్మి గుర్తించాలని. దళితులు పట్ల నిజమైన చిత్తసుద్ధి జగన్ కి ఉంటే తక్షణమే ఎస్సి ల కు చంద్రబాబు ఇచ్చిన 27 పథకాలు జగన్ చేత బొమ్మి ఇజ్రాయిల్ ప్రవేశ పెట్టించాలని. తక్షణమే ఎస్సి సబ్ ప్లాన్ ను అమలుచేయించాలని తెలిపారు చంద్రబాబు ను విమర్శించే ముందు మన స్థాయిని మర్చి పోకూడదని.ఎస్సీ పథకాలు జగన్ అమలు చేయక పోతే రాబోయే రోజులలో వైసీపీ కి దగా పడ్డ దళితులు గుణపాఠం చెప్పుతారని. వైసీపీ ప్రభుత్వాన్ని దళితులే గద్దె దింపుతారని. దళితులు ఎవరి పక్షమో అప్పుడు తెలుస్తాదని. సమావేశం లో పలువురు తెలిపారు. ఈ సమావేశం లో. టీడీపీజిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి బడుగు సత్యనారాయణ. మండలపార్టీ ప్రధానకార్య దర్శి మంద గద్దయ్య. మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నామాడి తారక్.టీడీపీ బూత్తుకన్వీనర్ ముత్తాబత్తుల రమణ. టిడిపి కార్యదర్శి కాట్రూ శ్రీను. తదితరులు సమావేశం లో పాల్గొన్నారు.



### ఐలాండ్-5లో అసాంఘిక కార్యకాలాపాలపై

## ఎమ్మెల్యే గొల్లపల్లి ఆగ్రహం

**యానాం ఫిబ్రవరి 26,ప్రభాత వార్త :**యానాం నియోజకవర్గం యానాం ఐలాండ్ నెంబరు-5 లో రూ. 5 కోట్ల పర్యాటక శాఖ నిధులుతో చేసిన వివిధ నిర్మాణాలు ఇటీవలి వరదలకు కొట్టుకుపోయిన నేపథ్యంలో ఆదివారం వాటిని పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తీరా అక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను చూసి విస్తుపోయారు. ఈ సందర్భంగా అక్కడ నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయిల మేర సింగం అనే జూదం ఆట ఆడుతున్న సుమారు 38 మందిని చూసి ఎవరూ రాని ఐలాండ్-5లోకి ఏవిధంగా వచ్చారు అని ప్రశ్నిస్తే రోజు లక్షలాది రూపాయిల మేర జరుగుతున్న జూదం తదితర ఘటనలు గూర్చి వారు తెలిపారు. తాము గత మూడునెలల నుంచి ఇక్కడ సింగం అనే జూదం ఆట ఆడుతున్నామని, స్థానికంగా బోట్లులో ఆటగాళ్లను తరలిస్తామని తెలపడంతో అందరూ నిర్ఘాంత పోయారు. ఎమ్మెల్యే అశోక్ తదితరులు ఐలాండ్-5లోకి రావడంతో జూదగాళ్లంతా పరారయ్యారు. అనంతరం ఎస్పై నూకరాజుకు ఎమ్మెల్యే అశోక్ ఫోన్లో సమాచారం ఇవ్వడంతో ఆయన ఐలాండ్ 5కు సిబ్బందితో వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ఐలాండ్-5 లో రూ. 5 కోట్లతో వివిధ నిర్మాణాలు చేస్తే ఇక్కడ లక్షలాది రూపాయిల మేర జరుగుతున్న జూదాలపై చర్యలు తీసుకోవాలని నిఘా పెట్టాలని పోలీసులను ఎమ్మెల్యే అశోక్ ఆదేశించారు.

### ఆత్రేయపురంలో ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి

# అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 26( ప్రభాత వార్త ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీ మ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు ( రమణ రాజు) శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతుల చేతుల మీదుగా బజారోహణం చేశారు. తొలుత వీరి చేత ఉదయం విశ్వక్షన పూజ,పుణ్యాహవచనం, దీక్షాధారణ, అకల్మష హెూమం, దిక్ దేవత ఆరాధన వేద పండితులు చేయించారు. రాత్రి ఘనంగా గ్రామంలో ప్రధాన వీధుల గుండా శేష వాహనంపై స్వామివారిని ఊరేగించారు. పై పూజా కార్యక్రమాలన్నీ ఆగమ శాస్త్రానుసారం





వైఖానస మహదాచార్య శ్రీమాన్ ఖండవిల్లి సూర్యనారాయణ ఆచార్యులు ( రమణ బాబు ), సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి గారి ఆధ్వర్యంలో శాస్త్రక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు, వేద పండితులు, గోవింద మాలతారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# కవలల బంధం కలకాలం..

కవలలను పెంచేటప్పుడు తల్లిదండ్రులు సమస్యలెన్నో ఎదుర్కోవలసి ఉంటుంది. భౌతికంగా వారి అవసరాలను తీర్చడంలోనే కాదు. మానసికంగా పరిపక్వతగా పెంచడంలోనూ మెలకువలు పాటించాల్సి ఉంటుంది అంటున్నారు నిపుణులు. అప్పుడే వారి మధ్య బంధం కలకాలం నిలుస్తుందని చెబుతున్నారు.



కవలల్లో ఏ ఒక్కరినీ మరొకరితో పోల్చకూడదు. కొన్నిసందర్భాల్లో ఇద్దరిలో ఒకరు బలహీనంగా కనిపిస్తే, మరొకరు ఆరోగ్యంగా ఉంటారు. పుట్టుకతోనే ఈ తేడాలు ఇరువురిలో కనిపిస్తాయి. అంతమాత్రాన ఒకరు పూర్తిగా బలహీనమని కాదు. వారి శరీరతత్వం, ఆరోగ్యం వంటివన్నీ ఆధారపడి ఉంటాయి. అటువంటప్పుడు అన్నయ్య చూడు ఎంత బాగున్నాడో.. నువ్వు కూడా ఎక్కువ ఆహారాన్ని తీసుకొని అలాగే ఉండాలనకూడదు. ఒకసారి చదివితేనే అక్క అన్నీ గుర్తుపెట్టుకుంటోంది. నువ్వెందుకు జ్ఞాపకం పెట్టుకోవడం లేదని విమర్శించకూడదు. ఇవన్నీ వారిలో ప్రతికూలతను పెంచుతాయి. తోబుట్టువులపై కోపం పెంచుకునే ప్రమాదం కూడా ఉంది. అమ్మానాన్న మెచ్చుకుంటున్నారని వారిపై అసూయ మొదలవుతుంది. అలాకాకుండా ఇరువురినీ ఒకేలా పరిరక్షిస్తేనే కవలల మధ్య బంధం బలపడుతుంది.

**ఒక్కటిగా..** కవల పిల్లలకు బొమ్మలు కొనిచ్చి. కలిసి ఆడుకొనేలా ప్రోత్సహించాలి. తోటపని, హోంవర్క్, వంటలో సాయం వంటి వాటన్నింటిలోనూ కలిసి చేసేలా చూడాలి. ఏ ఒక్కరిలోనైనా ఆసక్తి లేకపోతే కల్పించి అలవాటు చేయాలి. అలాగే పిల్లలకు వారికంటూ కొంత స్పేస్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. కవలల్లో ఏ ఒక్కరికో సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి క్రీడల్లో ఎక్కువ ఇష్టం ఉంటే ప్రోత్సహించాలి. తన స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి అనుమతివ్వాలి. అప్పుడే బయటి ప్రపంచం గురించి తెలుసుకుంటారు. తోటివారితో ఎలా మెలగాలో అర్థమవుతుంది. ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని నేర్పిస్తే. మంచి వ్యక్తులుగా ఎదుగుతారు. వీరిలో ఒకరు మంచి మార్కులు తెచ్చుకున్నప్పుడు లేదా ఎవరికైనా సాయం చేసినప్పుడు రెండోవారికి తోబుట్టువును ప్రశంసించడం నేర్పించాలి. ప్రేమ, స్నేహంతోపాటు ఇరువురి నడుమ గౌరవం ఉండేలా పెద్దవాళ్లు అలవాటు చేయాలి. ఇలా పెరిగిన వారిలో ఒకరిని చూసి మరొకరు స్ఫూర్తి పొందుతారు. ఇరువురూ ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కలిసి అడుగులేస్తారు. ❑

# వికలాంగులకు హస్తకళ శిక్షణ ..

**నలుగురు సంతానంలో ఇద్దరికి మానసిక వైకల్యం. అయినా ఆ తల్లి కుంగిపోలేదు. హస్తకళల తయారీ ప్రారంభించి మరికొందరి మహిళలకు ఉపాధిని, తన పిల్లల్లాంటి వారికి శిక్షణనిస్తున్నారు. మానసిక వికలాంగురాలైన కుమార్తెనూ ఈ మార్గంలో నడిపించారీమె. ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకొనేలా తీర్చిదిద్దిన గోమతి స్ఫూర్తి కథనమిది.**



నిరుపేద కుటుంబానికి కోడలిగా వచ్చిన గోమతిది తమిళనాడు. తూత్తుకుడి. తొలి సంతానం ఇందూ ఉమా ఎళిలరసికి మానసిక వైకల్యం ఉందని తెలిసి అందరూ నిట్టూర్చారు. గోమతి మాత్రం తన చిన్నారికి తగిన చికిత్సనిప్పించి మిగతావారిలా నైపుణ్యాలను అందించాలనుకొన్నారు. అందుకని భర్తతో కలిసి చెన్నైకి చేరుకున్నారు.

**శిక్షణనిచ్చి...** మానసిక వైకల్యంతో ఇందూ అందరి పిల్లల్లా మాట్లాడలేకపోయేది, నడవలేకపోయేది. 'చెన్నై వచ్చినప్పుడు తెలిసినవాళ్లు లేక చాలా ఇబ్బందిపడ్డా. పాపకు చికిత్స చేయించాలంటే డబ్బు అవసరం. అందుకే ఆర్థికంగా నా కాళ్లపై నేను నిలబడాలనుకున్నా. గ్రీటింగ్ కార్డులు, జనపనార బ్యాగులు, సెంటెడ్ క్యాండిల్స్, పట్టుదారంతో జ్యూవెలరీ, సాంబ్రాణి తయారీ వంటివి చిన్నప్పటి నుంచి తెలుసు. 17 ఏళ్లప్పుడు నేను వేసిన ఒక చిత్రలేఖనాన్ని దివంగత ముఖ్యమంత్రి ఎంజీఆర్‌కు కానుకగా నాన్న తీసుకెళ్లారు. ఆయనకు నచ్చి, తూత్తుకుడి పూంపుహార్ కార్పొరేషన్ నుంచి ఆర్డర్లు వచ్చేలా సిఫారసు చేశారు. ఆ తర్వాత చాలా మంది ప్రముఖులకు పెయింటింగ్స్ వేసిచ్చాను. ఈ అనుభవాలన్నింటితో 2017లో 'ఎళిల్ కరన్ ఎంటర్‌ప్రైజెస్' ప్రారంభించా. ఉత్పత్తులను మొదట చుట్టుపక్కలవాళ్లకు విక్రయించేదాన్ని. అందరికీ నచ్చడంతో మళ్లీ అడిగేవారు. దీంతో మరికొందరు మహిళలకు శిక్షణనిచ్చా. అలా ఇందూకు కూడా నేర్పా. క్రమేపీ తను కూడా నైపుణ్యాలు పెంచుకుంది. బ్యాగులు కుట్టడం, గ్రీటింగ్‌కార్డుల తయారీలో శిక్షణ పొందింది. ఇది తనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది' అంటారు గోమతి.

**అలాంటివారికి..** ఇందూకి వీటి తయారీతో మెదడు చురుకుగా మారి చికిత్సకు దోహదపడింది. సృజనాత్మకంగా ఉత్పత్తులను తయారు చేయడంలో నైపుణ్యాలు పెంచుకుంది. ఈ శిక్షణే ఆమెలో మార్పు తెచ్చిందని వైద్యులు చెప్పడంతో ఆమెలాంటివారికి కూడా గోమతి శిక్షణ ప్రారంభించారు. 'మా అమ్మాయిలాంటివారికి మరికొందరికి డ్రాయింగ్, టైలరింగ్, హస్తకళలు వంటివి ఉచితంగా నేర్పడం మొదలుపెట్టా. ఇందూ తర్వాత పుట్టిన మరో ముగ్గురు పిల్లల్లో కరణ్ విగ్నేష్‌ది కూడా ఇదే సమస్య. తనకూ ఇప్పుడు శిక్షణనిస్తున్నా. మిగతా ఇద్దరిలో కార్తిక్, నాగలక్ష్మి ఉన్నతవిద్యాభ్యాసం చేశారు. అలాగే హెర్బల్ శానిటరీ న్యాప్‌కిన్స్ కూడా తయారుచేస్తున్నాం. తులసి, కలబంద గుజ్జు, వేప, పసుపు వంటి సహజసిద్ధమైనవాటితో రూపొందిస్తున్నాం. ఈ యూనిట్‌లో మాత్రమే 20 మందికిపైగా ఉపాధి పొందుతున్నారు. త్వరలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకూ పంపిణీ చేయనున్నాం. తమిళనాడు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ నుంచి ఆర్డర్లు వస్తున్నాయి. మధురై, తిరుచ్చి, నాగర్‌కొయిల్ ప్రాంతాల్లోనూ వినియోగదారులున్నారు. 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ మల్టిపుల్ డిజెబిలిటీస్'లో ఎనిమిదేళ్లగా మెంటార్‌గా పనిచేస్తున్నా. వికలాంగులతోపాటు వారి తల్లిదండ్రులకు స్వయం ఉపాధి పొందడంలో శిక్షణనిచ్చేదాన్ని' అంటారు గోమతి. ఈ సంస్థ సహకారంతో ఇందూకు నేషనల్ అవార్డుకు దరఖాస్తు చేశారు. వైకల్యంతో తనలాంటివారికి ఉపాధి కల్పిస్తున్న క్యాటగిరీలో ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ఈ అవార్డును అందుకొంది ఇందు. జాతీయస్థాయిలో అందుకున్న ఈ అవార్డు తన కూతురిలాంటి వారందరికీ అని చెబుతున్న గోమతి కథ స్ఫూర్తిదాయకం కదూ..

# శరీరతాపాన్ని తగ్గించే సొరకాయ

**బరువునుఅదుపులో ఉంచడానికి సొరకాయను తీసుకునే మంచిది పోషకాలను అందిస్తూ.. శరీరతాపాన్ని తగ్గించడంలో సొరకాయని మించింది లేదంటారు పోషకాహార నిపుణులు.**

- సొరకాయలో క్యాలరీలు చాలా తక్కువ. వంద గ్రాముల కాయ నుంచి శరీరానికి అందేవి 15 క్యాలరీలే. నీరు మాత్రం 96 శాతం ఉంటుంది. వీటిల్లో జీర్ణశక్తికి సహకరించే పీచు పుష్కలంగా దొరుకుతుంది. ఇది అతిగా తినే అలవాటుని తగ్గిస్తుంది. శరీర బరువుని అదుపులో ఉంచుతుంది.
- వేసవిలో శరీరంలోని నీరు చెమట రూపంలో బయటకు పోతుంది. నీటి నిల్వలు తగ్గి నిస్సత్తువ ఆవరిస్తుంది. ఈ పరిస్థితి తలెత్తకూడదంటే.. సొరకాయని తరచూ తింటే మేలు. ఇది అతి దాహం తగ్గిస్తుంది.
- శరీరానికి హాని చేసే శ్యాచురేటెడ్ కొవ్వు, కొలెస్ట్రాల్ ఇందులో ఉండవు. వ్యాధి నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి, రైబోఫ్లేవిన్, జింక్, థయమిన్, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.
- ఇనుముతో పాటు ఆనపకాయలో ఉండే మిటమిన్ బి,సిలు వ్యాధి నిరోధక శక్తిని పెంచితే దీనిలోని పొటాషియం బిపి పెరగకుండా కాపాడుతుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు దీనిని ఆహారంగా తీసుకుంటే మేలు. కొద్ది మొత్తం లో లభించే సూక్ష్మ పోషక ఖని జాలు గుండె జబ్బులు రాకుండా చూస్తాయి.





## సొరకాయ రైతా ! ..

**కావాల్సినవి ..** సొర కాయ తురుము- కప్పు, ఉప్పు-చిటికెడు, నల్ల ఉప్పు- తగినంత

**తయారీ :** సొరకాయ తురుమును ఒక గిన్నెలోకి తీసుకొని అందులో నీళ్లు పోసి, ఉప్పువేసి ఉడికించు కోవాలి. ఆ తర్వాత దీన్ని వడకట్టి, చేతులతో నీటిని పిండేయాలి. ఇప్పుడు కప్పు పెరుగు తీసుకొని కాస్త గిలక్కొట్టాలి. ఆ తర్వాత దానికి సొరకాయ తురుము, కారం, జీలకర్ర పొడి, గరం మసాలా, నల్ల ఉప్పు కలపాలి. ఆపై ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో పెట్టి చల్లబడిన తర్వాత సర్వ్ చేస్తే సరి.. కావాలను కుంటే ఇందులో కొత్తిమీర కూడా కలుపుకోవచ్చు. దీన్ని గరం మసాలాతో గార్నిష్ చేసి సర్వ్ చేసుకోవాలి. ❑


# మీ చేతుల సౌందర్యం



- చక్కని చక్కని ఆకృతికి తోడు చేతులుకూడా మృదువుగా ఉంటే మరింత అందం చూకూరుతుంది.
- ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం బంగాళాదుంప ఉడికించిన నీటిలో (చల్లారిన తర్వాత) ఒక గంటసేపు చేతులను ఉంచండి.
- మీ చేతులను రాత్రి పడుకొనేముందు పెరుగు, గ్లిసరిన్ కలిపిన మిశ్రమాన్ని రాసుకొని పడుకోండి.
- డిటర్జెంట్ సోప్స్ వాడిన వెంటనే నిమ్మరసంలో పెరుగు చేర్చి శుభ్రపరుచుకుంటే చేతులు ఎంతో మృదువుగా ఉంటాయి.
- వీలైనంతవరకు శాండిల్‌సోప్స్ వాడితేనే మంచిది.
- గోళ్ళు కూడా ఎప్పటికప్పుడు అందంగా కట్‌చేసుకొని పాలిష్‌చేసుకుంటే బాగుంటుంది. ❑

# కళ్ల సంరక్షణ కోసం..

**చూడగానే ఎదుటివారిని ఆకర్షించేవి కళ్లే. ఆ కళ్ల సంరక్షణ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. అవేమిటంటే..**



- అర టీస్పూను కీరారసంలో కొద్దిగా రోజ్‌వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని కళ్లకు రాసుకొని అలాగే అరగంటసేపు ఉంచుకోవాలి. ఆ తర్వాత చల్లటి నీళ్లతో కళ్లను కడుక్కోవాలి. ఇలా చేస్తే నేత్రాలు అందంగా కనిపిస్తాయి.
- ఎక్కువ సేపు నిద్రపోతే కళ్లకు తగినంత విశ్రాంతి లభిస్తుంది. కళ్లకు అలసట లేకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే.
- గ్లాసు నీటిలో ఉసిరిపొడి నానబెట్టి ఉదయాన్నే ఆ నీళ్లతో కళ్లను కడుక్కుంటే కళ్లు స్వచ్ఛంగా కనిపిస్తాయి.
- కళ్ల చుట్టూ ఉన్న ముడతలు పోవాలంటే కళ్ల కింద పాలమీగడ రాసుకొని మసాజ్ చేయాలి. ఇలా చేస్తే ముడతలు పోతాయి.
- బాదం నూనెలో కొంచెం ఆలివ్ ఆయిల్‌ని కలిపి కంటి చుట్టూ ఉండే నలుపు ప్రాంతంపై రాస్తే ఆ నలువు పోతుంది.
- రోజూ పావుగంటపాటు రెండు చేతులను రెండు కళ్లపై ఉంచుకుని ప్రశాంతంగా కూర్చుంటే కళ్లకు స్వాంతనగా ఉంటుంది.
- ఉప్పు నీటితో కళ్లను కడుక్కుంటే కళ్లు మెరుస్తాయి. కళ్లకు సంబంధించిన ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నప్పుడు మేకప్‌కు దూరంగా ఉండాలి. ❑


## చెలి చిట్కా

టొమాటో సూప్‌కు మంచి రంగు రావాలంటే అందులో బీట్‌రూట్ ముక్క వేయాలి.



# ఆ మచ్చలు పోవాలంటే..

**మొటిమల వల్ల ఏర్పడ్డ మచ్చలు ముఖ కాంతిని దెబ్బతీస్తాయి. అయితే కొన్ని చిట్కాల ద్వారా ఆ మచ్చలను పోగొట్టవచ్చు.**



- ఒక చిన్నసైజు దోసకాయ, ఒక కప్పు ఓట్‌మీల్‌ను తీసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఇందులో నుంచి కొంచెం పేస్టు తీసుకుని దానికి ఒక టీస్పూన్ పెరుగు కలిపి ముఖానికి పట్టించాలి. అరగంటపాటు అలా వదిలేసి తరువాత నీటితో శుభ్రం చేసుకోవాలి.
- కొన్ని నారింజ తొక్కలను పేస్టులా చేసి ముఖంపై మొటిమలున్న చోట అప్లై చేయాలి. అరగంటపాటు అలా వదిలేసి తరువాత కడిగేసుకోవాలి. తరచుగా ఇలా చేయడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.
- కలబంద మచ్చలను పోగొట్టడంలోనూ సమర్థవంతంగా పనిచేస్తుంది. కలబంద గుజ్జున మొటిమలున్న చోట రాస్తే సరిపోతుంది.
- మూడు టేబుల్‌స్పూన్ల షుగర్, ఒక టేబుల్ స్పూన్ మిల్క్, పౌడర్, ఒక టేబుల్‌స్పూన్ తేనె కలిపి ఆ మిశ్రమంతో ముఖంపై మెల్లగా మర్దన చేయాలి. పావుగంట తరువాత నీటితో కడిగేసుకోవాలి.
- తాజా బొప్పాయి పండును తీసుకుని గుజ్జుగా చేసి ముఖానికి పట్టించాలి. పావుగంట తరువాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఆరినక ఒక రోజు ఇలా చేయాలి.
- గ్రేప్స్‌ని రెండు ముక్కలుగా కట్‌చేసి వాటితో ముఖ్యంపై నెమ్మదిగా రబ్ చేయాలి. తరువాత చల్లటి నీటితో ముఖాన్ని కడుక్కోవాలి.
- టొమాటోలో నెచురల్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. టొమాటోను రెండు ముక్కలుగా కట్‌చేసి మెటిమలున్న చోట పెట్టాలి. రోజులో రెండుసార్లు ఇలా చేయడడం వల్ల మెటిమలు మాయమవుతాయి. ❑

# పరమేశ్వర నివాసం

శివుడు కైలాస పర్వతం మీద ఉంటాడని అం దరికీ తెలిసిందే. అయితే ఆ పరమేశ్వరుడు నివశించే ప్రాంతమంతా ఎంత శోభాయ మానంగా ఉంటుంది? దేవ కూట పర్వతం సువర్ణ సహిత వైఢూర్య, మాణిక్య నీల గోమేధిక కాంతులతో విరాజిల్లుతుంటుంది. భూతవనం ఎంతో ప్రశాంతంగా చంపక, అశోక, పున్నాగ, వకుళ పారి జాతాది వృక్షాలతో నిండిఉంటుంది. ఆ వృక్షాల మీద అనేక రకాల పక్షులు మధుర ధ్వనులు చేస్తూ ఉంటాయి. సుగంధ భరిత పుష్పాలు నేలమీద రాలి కావాలని ఎవరో అలంకరించినట్టుగా ఉంటాయి. అక్కడక్కడ పుష్పాసనాలు కనిపిస్తాయి. చక్కటి సాధు జంతువులు ఆ వనమంతా స్వేచ్ఛగా తిరుగు తుంటాయి. స్వచ్ఛ జలాలతో ప్రవ హించే నదులు, సెలయేళ్లు పరిసరాలకు శోభను కలిగిస్తూ ఉంటాయి. నున్నగా ఉండి పెద్ద పెద్ద మానుల తోనూ, విస్తరించిన కొమ్మలతోనూ ఉండే వృక్షాలు దట్టమైన నీడను కల్పిస్తూ ఉంటాయి. దేవదేవుడైన శంకరుడి మందిరం మణి విభూషితం గానూ, బంగారు మయంగానూ, స్ఫటిక నిర్మితం గానూ ఉన్న గోపురాలతో అలరా రుతూ ఉంటుంది. అక్కడ పట్టు వస్త్రాలను కప్పి ఉన్న మణిమయ సింహాసనా లు ఉంటా యి. ఆ సింహాస నాలపైనే పరమేశ్వరుడు ఆసీనుడై ఉంటాడు. బ్రహ్మ, ఇంద్ర, ఉపేంద్రుల తో పూజలందుకుంటున్న భూతేంద్రులు, ప్రమథ గణాలు అక్కడ ఉంటాయి. భూతేంద్రులు, సిద్ధులు, ప్రమథులు, రుషులు, గంధర్వులు, బ్రహ్మాది దేవ తలు మంగళ వాద్య రవళుల నడుమ నిత్యం పరమే శ్వరుడిని కొలుస్తూ ఉంటారు. అక్కడికి సమీపంలో యక్షేశ్వ రుడైన కుబేరుడు నివసిస్తూ ఉంటాడు. కుబేర నగరంలో కోటి సంఖ్యలో యక్షులతోపాటు పుణ్యాత్ములు నివసిస్తుంటారు. కేబుర శిఖరం నుంచి మందాకినీ నది ప్రవహి స్తూ ఉంటుంది. ఆ నదిలోకి దిగేందుకు అనువుగా కావలసిన చోట్ల బంగారు మెట్లు నిర్మితమై ఉంటాయి. మందాకిని నదిలో సుగంధ భరిత పుష్పాలు వికసించి మనోహరంగా ఉంటాయి. యక్ష, గం ధర్వ, అప్సర స్త్రీలు, దేవ, దానవ, కిన్నెరులు ఆ నదిలో ఆనందంగా స్నాన పానాలను చేస్తుం టారు.



మందాకినీ నదికి ఉత్తరభాగంలోను, కనక నందానదికి తూర్పు భాగంలోనూ నందా నదికి నైరుతి దిక్కున ఉండే రుద్రపురిలో సాంబసదాశివుడు అమ్మవారితో హాయి గా విహరిస్తుంటాడు అని లింగ పురా ణం ఇలా శివనివాస స్థానాన్ని పేర్కొంటోంది. ❑

ఆధ్యాత్మికం

# పచ్చదనాన్ని అతికిద్దాం !

**రాక్స్‌తో ఇంటిని పచ్చదనంతో నింపేయొచ్చు అంటున్నారు ఇంటీరియర్ నిపుణులు.**





మాస్‌రాక్స్‌ను పలు రకాల పరిమాణాల్లో ఎంపిక చేసుకోవాలి. వాటిని ముందుగది టీపాయిపై సర్ది, వాటిపై పక్షుల బొమ్మలను అక్కడక్కడా ఉంచితే చాలు. అలాగే పొడవెక్కువగా, వెడల్పు తక్కువగా ఉండే ఒక చెక్క ఫ్రేంను తీసుకొని ఇందులో ఈ రాళ్లను జిగురుతో అంటించాలి. ఆరిన తర్వాత రంగురంగుల ప్లాస్టిక్ పూలను డిజైన్‌గా అంటించి ఆరనివ్వండి. దీన్ని ముందుగది గోడకు తగిలిస్తే చూడ్డానికి పచ్చగా ప్రకృతిని తలపించే.. కృత్రిమ మాస్ చాలు. ఆకర్షణీయంగా మారుతుంది. పూలు లేకుండా మొత్త మంతా ఈ రాళ్లను సర్దిన ఫ్రేంలను సోఫా, దివాన్ వెనుక తగిలించినా చాలు. చక్కని లుక్ వస్తుంది.

**ఆడవిలా..** చిన్నచిన్న ఫ్రేంలను రెండింటిని ఎంపిక చేసుకొని మొత్తం రాళ్లను పేర్చాలి. వాటి వెనుక ప్లాస్టిక్ చెట్ల కొమ్మలు, ఊడలు అంటించాలి. ఈ ఫ్రేంలను హాల్ లేదా పడకగదిలో గోడకు తగిలిస్తే చాలు. సహజ అటవీ వాతావరణం నట్టింట్లో ఉన్నట్లు అనిపిస్తుంది.అలాగే ఈ రాళ్లూ, కృత్రిమ మొక్కలు, ఆకులతో అద్దానికి ఓ పక్కగా అలంకరిస్తే, ప్రాంతమంతా ప్రత్యేకంగా మారిపోతుంది. ❑

**రచనలకుఆహ్వానం:** మార్చినెల 8వ తేదీన 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా మహిళల సమస్యలు,వాటి పరిష్కారాలు, మహిళలు సాధిస్తున్న విజయాలు, ప్రస్తుత మహిళల స్థితిగతులపై వ్యాసాలు రాసి పంపించగలరు. పేపర్‌కు ఒకసైడు మాత్రమే, నాలుగు పేజీలకు మించకుండా రాయగలరు. వీటిని 'చెలి'పేజీలో ప్రచురిస్తాం.
మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# ప్రయోగాలకు కేరాఫ్ ఆది సాయికుమార్



**హీరోగా 12ఏళ్ల సినీ కెరీర్**

సినిమా ప్రపంచంలో హీరోలు సక్సెస్ అవ్వటం ఒకెత్తయితే ఆ సక్సెస్‌ను కాపాడుకునేందుకు పడేకష్టం ఒకెత్తు.. అభిమానుల అంచనాలు అందుకుంటూ నిర్మాతలకు లాభాలు తెచ్చిపెట్టే హీరోగా నిలదొక్కుకోవటం ఎంతో కష్టం.. అయితే బాలీవుడ్‌కు సాయికుమార్ కుమారడిగా, వారసత్వ హీరోగా ఆది ఎంట్రీ ఇచ్చారు.. ప్రేమకావాలి చిత్రంతో హీరోగా పరిచయం అయ్యారు. తనకంటూ నటుడిగా ఓ ప్రత్యేక ముద్రను వేశారు.. ఆది నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టి నేటికి పన్నెండేళ్ల పూర్తయ్యాయి. ఈ పుష్కర కాలంలో ఆది ఎన్నో ప్రయోగాలు చేశారు. ఫలితంతో సంబంధం లేకుండా తన అభిమానులను అలరించేందుకు విభిన్న జానర్లను ప్రయత్నిస్తూనే వచ్చారు. ఆయన కెరీర్‌లో ప్రేమకావాలి. లవ్‌లీ, సుకుమా రుడు, శమంతకమణి, ఆపరేషన్ గోల్డ్‌ఫిష్, బుర్రకథ, శశి ఇలా అనే రకాల కాన్సెప్ట్‌ల తో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించారు. గత ఏడాది అయిదు సినిమాలతో అభిమానుల ముందుకు వచ్చారు. కరోనా వల్ల ఆది నటించిన సినిమాలు కాస్త ఆలస్యం అయ్యాయి. దీంతో గత ఏడాది తీన్‌మార్‌ఖాన్, క్రేజీఫెలో బ్లాక్, అతిథి దేవోభవ, టాప్‌గేర్ అంటూ ఇలా వరుసగా ప్రేక్షకుల ముందకు వచ్చారు. చివరిగా వచ్చి టాప్‌గేర్ సినిమాకు కూడ మంచి స్పందన వచ్చింది. ఇపుడు ఆది సాయికుమార్ ఓటిటిలోనూ ఎంట్రీ ఇచ్చారు. పులి మేక అనే వెబ్‌సిరీస్‌లో నటించారు.. ప్రస్తుతం ఈ వెబ్‌సిరీస్ జీ5లో ట్రెండ్ అవుతోంది.. ఫోరెన్సిక్ టీమ్ హెడ్ ప్రభాకర్ శర్మ పాత్రలో ఆది కన్పించిన తీరు, నటించిన సీన్ల గురించి అంతా చర్చించుకుంటున్నారు.. ఓవైపు సినిమాలతో బిజీగా ఉన్నా కూడ ఇలా ఓటిటిలోనూ నటించి ఇపుడు ట్రెండింగ్‌లోకి వచ్చారు. ఇలా ఆది తన పన్నెండేళ్ల కెరీర్‌లోఎన్నో ప్రయోగాలు చేశారు. మంచిసినిమాలు ప్రేక్షకులకు అందించాలనే ప్రయత్నాన్ని మాత్రం ఎపుడూ ఆపలేదు.. త్వరలోనే ఆది నుంచి రాబోతున్న కొత్త ప్రాజెక్టుల వివరాలు అధికారికంగా ప్రకటించనున్నారు.

## 'దిల్ వాలా'

పూలరంగడు, చుట్టాలబ్బాయి వంటి సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు వీరభద్రమ్ చౌదరి దర్శకత్వంలో నరేష్ అగస్త్య హీరోగా డెక్కన్ డ్రీమ్స్ వర్క్స్ బ్యానర్‌పై నభిషేక్ తూము నర్సింహం పటేల్ నిర్మిస్తున్న చిత్రం దిల్‌వాలా, క్రైమ్‌కామెడీ జోనర్‌లో



రూపు దిద్దుకుంటున్న ఈచిత్రం వైజాగ్‌లో కంటిన్యూస్‌గా 20 రోజల షూటింగ్‌తో టాకీపార్ట్ పూర్తిచేసుకుంది. వైజాగ్ షెడ్యూల్‌లో నరేష్ అగస్త్య, రాజేంద్రప్రసాద్, హీరోయిన్ శ్వేత అవస్తి, సెకండ్ హీరోయిన్ ప్రగ్యానైనా, ఆలీ రెజాలపై కీలకసన్నివేశాలతోపాటు ఓ పాటను చిత్రీకరించారు. దీంతో 95శాతం చిత్రీకరణ పూర్తయింది.. మరో రెండు పాటల చిత్రీకరణ మిగిలి ఉంది.. ఈ రెండు పాటలను బ్యాంకాక్‌లో ప్లాన్‌చేస్తున్నారు.ఏప్రిల్‌లో విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.

## 'బలగం' సినిమాలో అద్భుతం జరిగింది

దిల్‌రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్న చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి , మురళీధర్‌గౌడ్ తదితరులు నటిస్తున్నారు. వేణు ఎల్లండి దర్శకత్వం వహించారు. ఈసినిమా సెన్సార్ పూర్తిచేసుకుంది.. మార్చి 3న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈక్రమంలో సినిమానుంచి మూడవ పాటను విడుదల చేశారు.



ఈపాటను మామిడి హరికృష్ణ విడుదల చేశారు. ఇప్పటిదాకా సినీ ప్రపంచంలో ఎన్నో రకాల చిత్రాలు వచ్చాయని, మెయిన్‌స్ట్రీమ్ కమర్షియల్ ఫార్మాట్‌లో ఓ చక్కటి బతుకు చిత్రాన్ని తీయొచ్చని నిర్మించారన్నారు. ఇది గేమ్ చేంజర్ సినిమా అవుతుందన్నారు. కొత్త ఆలోచనలతో సినిమాను తీశారన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, ఇప్పటిదాకా నాలుగు షోలు వేశామన్నారు. ఇది సినిమా కాదు జీవితం అని సెన్సార్‌వారు ప్రశంసించినటన్టు తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు భీమ్స్, డైరెక్టర్ వేణు, ప్రియదర్శి మాట్లాడారు.

## నూతన నిర్మాణ సంస్థ ఎఎస్‌ఆర్ లాంచ్

భారీ బడ్జెట్ చిత్రాలు మాత్రమే థియేటర్లలో విడుదల అవుతూచిన్న బడ్జెట్ చిత్రాలు విడుదలకు నోచుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారికి చేయూత నిచ్చేందుకు ముందుకు వచ్చారు ప్రముఖ వ్యాపారవేత్త బి.శ్రీరంగం శ్రీనివాస్. తను చేపట్టిన ప్రతిపనిలోనూ




సక్సెస్ సాధిస్తూ రాణిస్తున్నారు. తనకు సినిమాపై ఉన్న ఆసక్తితో నూతనంగా ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి ఎఎస్‌ఆర్ పేరుతో సినిమా రంగంలోకి అడుగుపెడుతున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. ప్రముఖ దర్శకుడు సముద్ర, నిర్మాతలు శోభారాణి, లగడపాటి శ్రీనివాస్, అర్జున్, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ బి.సత్యనారాయణ,ఎల్‌బి నగర్ పివికె మల్టీప్లెక్స్ అధినేత పి.విజయ్‌కుమార్ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సంస్థ లోగోను విడుదల చేశారు.

## 'బిగ్ స్నేక్ కింగ్' రిలీజ్ డేట్

ఏలూరు సురేంద్రరెడ్డి సమర్పణలో బుద్ధ భగవాన్ ప్రై.లి. పతాకంపై వస్తున్న సినిమా బిగ్ స్నేక్ కింగ్.. ట్రైలర్‌కు మంచిస్పందన వచ్చింది. ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా మార్చి 3న





అన్ని భాషల్లో విడుదల అవుతుందన్నారు. తెలుగులోతాను రిలీజ్ చేస్తున్నానని అన్నారు. కథ విషయానికొస్తే.. చైనాలోని ఒక గ్రామానికి చెందిన లీ.. కొందరు గ్రామస్థులను అక్రమ తవ్వకాల కోసం ఒక గుహ దగ్గరకు వెళతారు. అయితే వారి కారణంగా వందేళ్లుగా నిద్రపోతున్న అతిపెద్ద పాము నిద్ర లేస్తుంది.. దీని నుంచి తప్పించుకునే ప్రయత్నంలో లీ మాత్రమే బతికి బయటపడతాడు.. కొన్ని రోజుల తర్వాత దాన్ని తరిమి కొట్టటానికి గ్రామస్థులు యాగాలు చేయటం ప్రారంభిస్తారు. మహారాజు కుమారుడు చింగ్ చాంగ్ వచ్చి ఆ గ్రామానికి సాయం చేస్తాడు. లీ కుమార్తె మింగ్ యు అతనితో కలిసి గ్రామస్థులను దూరంగా పంపి ఆ పెద్దపామును డైమమైట్ బాంబ్‌తో పంపిస్తారు. చివరగా భూమిపై ఏ ప్రాణికి హాని చేయకూడదని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేస్తారు. ఈసిరీస్‌లో వాళ్లు దాదాపు 10 చిత్రాలు చేశారని, వాటిని తానే నెలకి ఒకటి చొప్పున రిలీజ్ చేస్తున్నానని అన్నారు. మార్చి3న తెలుగు ప్రేక్షకులకు ఈచిత్రాన్ని చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు,.

## 'భువన విజయమ్' ఫస్ట్‌లుక్

సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిశోర్, ధనరాజ్. నూతన దర్శకుడు యలమంచిలి చరణ్, సుహేమాలయ స్టూడియో మాస్టర్స్, మిర్త్ మీడియా కామెడీ డ్రామా భువన విజయమ్. ఫస్ట్‌లుక్ ను తాజగా విడుదల చేశారు. వేసవిలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను దర్శకుడు వేణు ఉడుగుల విడుదల చేశారు. పోస్టర్‌లో ప్రధాన తారాగణం సునీల్, శ్రీనివాస్‌రెడ్డి వెన్నెల కిశోర్, వైవా హర్ష, బిగ్‌బాస్ వాసంతి థర్టీ ఇయర్స్ పృధ్వీ,, ధనరాజ్ సీరియస్ లుక్‌లో



కన్పించటం క్యూరియాసిటీని పెంచింది.. శ్రీమతి లక్ష్మీ సమర్పిస్తున్న ఈచిత్రంలో గోపరాజు రమణ, రాజ్ తిరందాసు, జబర్దస్త్ రాఘవ, అనంత్, సోనియా చౌదరి , స్నేహల్ కామత్, తదితరులు నటిస్తున్నారు. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. వేసవిలో ఈసినిమా విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.




న్యూ ఫొటోషూట్
రష్మిక మందన్నా

## ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'దోచేవారెవరురా..'

ఐక్యూ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణవ చంద్ర, మాళవిక సతీషన్ అజయ్ గోష్ తదితరులు నటీనటులుగా సీనియర్ దర్శకుడు శివ నాగేశ్వరరావు దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం దోచేవారెవరురా... బొడ్డు కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో కోట శ్రీనివాసరావు, తనికెళ్ళ భరణి, బెనర్జీ అతిథి పాత్రల్లో కన్పించనున్నారు. ఇప్పటికే దర్శకుడు రాంగోపాల్‌వర్మ విడుదల



చేసిన ఫస్ట్‌లుక్‌కు , రాజమౌళి విడుదల చేసిన టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి11న విడుదల కానుంది.. ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ విడుదల చేశారు. ఉత్తేజ్, హర్షవర్ధన్, దర్శకుడు ప్రణీత్‌లు యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు. ఈసందర్భంగా హరీశ్ శంకర్ మాట్లాడుతూ, ప్రతి హీరోలో ఒక డైరెక్టర్ ఉంటాడని, ప్రతి డైరెక్టర్‌లో ఒక హీరో ఉంటాడని అన్నారు. అయితే వీరిలోని వారు వారిలోని వీరు బయటకు రాకూడదు.అని ఒక సందర్భంలో చెప్పారని అన్నారు. అలాగే చాలా మంది సినిమాను సెలక్ట్ చేసుకున్నాం అంటారని, కానీ సినిమా మీద ప్యాషన్ ఉన్నవాడిని సినిమానే.. మనల్ని సెలక్ట్‌చేసుకుంటుందని తప్ప, సినిమాను మనం సెలక్ట్ చేసుకోమని అన్నారు. శివనాగేశ్వర రావుగారు చాలా సెన్సాఫ్ హ్యూమర్ ఉన్న వ్యక్తి అని అన్నారు. తను ఎన్నో మంచి సినిమాలను ప్రేక్షకులకు అందించారన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు శివనాగేశ్వరరావు, చిత్ర నిర్మాత బొడ్డు కోటేశ్వరరావు, నటుడు ఉత్తేజ్, డైరెక్టర్ ప్రణీత్, అజయ్ ఘోష్, చిత్ర హీరో ప్రణవ్ చంద్ర, జెమిని సురేష్, హీరోయిన్ మాళవిక, ప్రణతి తదితరులు మాట్లాడారు.

## 'రావణాసుర' షూటింగ్ కంప్లీట్

మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్ వర్మ కాంబినేషన్‌లో అభిషేక్ పిక్చర్స్, ఆర్టీ టీమ్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న హైఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ ఆదివారంతో పూర్తయింది.. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియెస్‌లో రవితేజ, హీరో హీరో



యిన్లపై వేసి భారీ సెట్‌లో శేఖర్ మాస్టర్ పర్యవేక్షణలో ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. సుధీర్‌వర్మ పర్ఫెక్ట్ ప్లానింగ్ వల్ల షూటింగ్ పార్ట్ అనుకున్న సమయానికి పూర్తయ్యేలా చేసింది. భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో కన్పించనున్నారు. అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగరకర్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్ 7న రావణాసుర చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

## 'యాంగర్ టేల్స్'ట్రైలర్ రిలీజ్

రోజువారి జీవితంలో అసహనం, చిరాకు, విసుగు తెప్పించే పరిస్థితులు మధ్య కోపాన్ని అనుచుకోవటం, దాచుకోవటం కత్తిమీద సాము వంటిదే అవుతుంది.. అలాంటి విపరీతమైన పరిస్థితుల్లో కొన్ని సంఘటనల మధ్య ఇరుకున్న పాత్రల కోపాలు, ప్రతిచర్యలు స్వభావానుసారంగా ఎలా బయట పడ్డాయి.. వాటివల్ల ఏం జరిగింది.. వంటి ఆసక్తి కరమైన సన్నివేశాలతో వాస్తవానికి దగ్గరగా చూపించారు. యాంగర్ టేల్స్ ట్రైలర్.. తిలక్ ప్రభాత దర్శకత్వంలోశ్రీధర్‌రెడ్డి, సుహాస్ నిర్మిస్తున్న ఈచిత్రంలో వాస్తవాలకు దగ్గరగా ఉండే పాత్రల కోసం చుట్టూ తిరిగే కథ .. ఉత్కంఠభరితమైన స్క్రీన్‌ప్లే, ఆకట్టుకునే నేపథ్య సంగీతం, వెంకటేష్ మహా సుహాస్, బిందు మాధవి, తరుణ్‌భాస్కర్, మడోన్నా సెబాస్టియన్ వంటి భారీ తారగణంతో అనూహ్యమైన అంచనాల మధ్య యాంగర్ టేల్స్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మార్చి 9న విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.



# ఇ-సంజీవని యాప్‌తో పదికోట్ల మందికి లబ్ధి

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** కేంద్రవైద్యఆరోగ్యశాఖ ప్రవేశపెట్టిన ఈసంజీవని యాప్‌ద్వారా ఆన్‌లైన్‌మెడికల్ సంప్రదింపులు నేడు జోరుగా జరుగుతున్నాయని, ఈ వ్యవస్థతోనే భారత డిజిటల్ విప్లవం ఏస్థాయిలో ఉందో ప్రపంచానికి తెలిసిందన్నారు. సుమారుగా పదికోట్ల మంది ఈ ఈసంజీవని యాప్‌ద్వారా లబ్ధిపొందారని ఆయన అన్నారు. తన నెలవారీ మన్‌కీబాత్ ప్రసారంలో భాగంగా ఆదివారం ఆకాశవాణిలో ప్రసంగిస్తూ ఈ యాప్ సామాన్యమానవునికి జీవితపరిరక్షణ యాప్‌గా మారిపోయిందని, సామాన్య, మధ్యతరగతి ప్రజలు మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఎంతో మేలు చేస్తోందన్నారు. ఇటీవల భారత్‌లోని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యుపిఐ)వ్యవస్థ సింగపూర్‌లోని పేనౌతో ఒప్పందంచేసుకోవడంద్వారా రెండుదేశాలమధ్య సులువుగా నగదు బదిలీ చేసుకునే వెసులుబాటు కలిగిందని అన్నారు. ఈ విధానంతోనే భారత్‌లోని డిజిటల్ టెక్నాలజీ ప్రపంచ దేశాలకు సైతం చేరువ అవుతున్నదని అన్నారు. అంతేకాకుండా డిజిటల్ విప్లవంతో ప్రజలకు సులభతరైన జీవన విధానం అలవడుతుందన్నారు. కరోనా సమయంలో కూడా ఈసంజీవని యాప్ ప్రజలకు ఒక వరంగా లభించిందని, బహుళప్రయోజనాలు కల్పించిందని అన్నారు. అలాగే దేశవ్యాప్తంగా అమలుచేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం ఒక ప్రజా ఉద్యమంగా అమలవుతున్నదని అన్నారు. క్లీన్ ఇండియాకు మనవంతుగా మనం సాయం చేసినట్లయిందని అన్నారు. భారత సాంస్కృతిక వారసత్వాన్ని కూడా మనం పరిరక్షించుకుంటున్నామని చెప్పారు. భారత్‌లో తయారవుతున్న బొమ్మలకుసైతం మంచి డిమాండ్ వస్తోందని, ఇప్పుడే దిగుమతులపై ఆధారపడవలసిన అవసరం లేదన్నారు. భారత్‌లో తయారుచేస్తున్న బొమ్మలకు విదేశాల్లో మంచి డిమాండ్ లభిస్తోందని, అలాగే మన్‌కీబాత్‌లో వెల్లడించే అభిప్రాయాలను కూడా విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నాయని, మరొకరికి అనుసరణీయంగా మారుతున్నాయన్నారు. భారతీయ క్రీడలకు సైతం విస్తృత ప్రచారం లభిస్తున్నదన్నారు. ప్రతి ఏటా అక్టోబరు 31వ తేదీన సర్దార్‌పటేల్ జయంతిని నిర్వహించుకుంటున్నామని, అదే రోజును సమైక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న అంశాన్ని గుర్తుచేశారు. దేశభక్తి గీతాలు, రంగోలి వంటి పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పోటీల్లోనే 700 జిల్లాలనుంచి ఐదులక్షలమందివరకూ పాలు పంచుకున్నారని మోడీ చెప్పారు. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్ వంటి అవార్డులుసైతం యువత గెలుచుకున్నారని మోడీ చెప్పారు. ఈ కళాకారులు అందరూ కూడా ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తారని, క్షేత్ర స్థాయి నుంచి కళలను విస్తృత ప్రచారంలోకి తెస్తున్నందుకు ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. పటేల్ వర్ధంతి సందర్భంగా దేశభక్తి గీతాలపోటీలు, లాలిపాటలపై దేశవ్యాప్తంగా నిర్వహించిన పోటీల విజేతలను ప్రశంసించారు. దేశభక్తి గీతాల పోటీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టి.విజయదుర్గ విజేతగా నిలిచిందన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్ఫూర్తితో తెలుగులో ఆమె దేశభక్తి గీతం రచించిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా పేరిణి ఒడిస్సీ నృత్య ప్రదర్శనలు నిర్వహించిన రాజకుమార్ నాయక్ ప్రతిభను ప్రధాని ప్రశంసించారు. పేరిణి రాజ్ కుమార్ పేరిట ప్రజలు ఆయన గురించి తెలుసుకుంటున్నారన్నారు. కాకతీయుల కాలంలో ఈ పేరిణి నాట్యం అత్యంత ప్రాచుర్యం పొందిందన్నారు. అలాగే ఒడిశాకు చెందిన కమలా మెహరానా బృందం ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి బుట్టలు, మొబైల్‌ఫోన్ స్టాండ్ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. ఈక్రమంలోనే ప్రధాని మోడీ దేశప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు. వోకల్ ఫర్ లోకల్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.



## సముద్రంలో మునిగిన ప్రయాణీకుల ఓడ

### 43 మంది మృతి, మరికొందరి ఆచూకీ గల్లంతు

**రోమ్, ఫిబ్రవరి 26:** శరణార్థులతో వెళుతున్న ఒక పడవ నదిలోని బండరాయికి గుద్దుకోవడంతో కనీసం 43 మంది చనిపోయినట్లు తెలిసింది. ఆదివారం దక్షిణ ఇటలీలో జరిగిన ఈ ప్రమాదంలో శరణార్థులు ఒక పెద్ద పడవలో బయలుదేరి ఇతర ప్రాంతాలకు వెళుతున్నట్లు తెలిపారు. స్టెక్కాటో డి క్యుట్రో అనే నది తీరంలో ఉన్న రిసార్ట్‌వద్ద ఈసంఘటన జరిగింది. ఇటలీ పర్యాటక ప్రాంతంగా ఉన్న తూర్పుతీరంలోనికలాబ్రియా ప్రాంతంలో ఇలా పడవ ప్రమాదాలు జరుగుతుంటాయి. ప్రస్తుతం 80 మంది సురక్షితంగా ఉన్నారు. నదీతీరంనుంచి బయలుదేరిన వెంటనే అక్కడే ఉన్న పెద్ద రాయికి కొట్టుకోవడంతో ప్రయాణీకుల పడవ పూర్తిగా దెబ్బతిన్నది. మొత్తం 120 మందిప్రయాణిస్తున్నారు. చనిపోయిన వారిలో చిన్నారులు, మహిళలుకూడా ఉన్నారు. జెటిస్కీయింగ్ సాయంతో ఫైర్‌ఫైటర్లు ఆప్రాంతం మొత్తం గాలింపు జరుపుతున్నారు. 27 మంది మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకువచ్చాయని, మరికొందరి గల్లంతయ్యారని చెపుతున్నారు. శరణార్థులు అందరూ ఇరాన్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా దేశాల నుంచి వచ్చినవారేనని ఇటలీ అధికారిక వార్తా సంస్థ ప్రకటించింది. ఇటలీప్రధాని జార్జియా మెలోని ప్రగాఢ సంతాపం ప్రకటించింది. సముద్రమార్గంలో అక్రమ వలసలను మరింత కఠినంగా కట్టడిచేస్తామని, ఇలా అక్రమ రవాణా వల్ల అనేకమంది చనిపోతున్నారని ఆయన అన్నారు. అక్టోబరులో పదవీ ప్రమాణంచేసిన తర్వాత వలసలపై కఠిన చర్యలు అమలుచేస్తోంది. సముద్ర మార్గంలో యూరోప్ చేరుకునేందుకు ఇటలీ కీలక కేంద్రంగా కొనసాగుతోంది. మధ్యధరా సముద్రం రూట్‌లో ఉన్న ఈమార్గం ప్రపంచంలోనే అత్యంతప్రమాదకరమైన మార్గంగా ఇప్పటికీ చెపుతుంటారు. అంతర్జాతీయ వలసలు, గల్లంతయిన వలసజీవుల ప్రాజెక్టుకింద వివరాలను పరికిస్తే 2014నుంచి ఇప్పటి వరకూ మధ్యధరా సముద్రంలో ఇప్పటివరకూ 20,333 మంది చనిపోవడం లేదా గల్లంతవడం సంభవించిందని గణాంకాలు చెపుతున్నాయి.



## బ్యాంకు ఎటిఎం గార్డుకాల్చివేత

### కాశ్మీరీ పండిట్ కావడంవల్లే మిలిటెంట్ల కాల్పులు

**శ్రీనగర్, ఫిబ్రవరి 26:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు 40 ఏళ్ల కాశ్మీరీ పండిట్‌ను కాల్చి చంపారు. రాష్ట్రంలోని పుల్వామా జిల్లాలో స్థానిక మార్కెట్‌కు వెళుతుండగా పండిట్‌పై కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. 40ఏళ్ల సంజయ్‌శర్మ ఎటిఎం గార్డుగా పనిచేస్తున్నాడు. పాయింట్ బ్లాంక్ రేంజిలో ఆయనకు చాతిలో బుల్లెట్లు దూసుకుపోయాయి. దక్షిణ కాశ్మీర్‌లోని అచన్‌ప్రాంతంలోనే ఆదివారం ఉదయం ఈ సంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. వెనువెంటనే ఆతడిని ఆసుపత్రికి తరలించామని అయినా ఫలితం లేకపోయిందని తీవ్ర గాయాలతోనే మృతిచెందినట్లు తెలిపాడు. గ్రామంలో ఒక సాయుధ పోలీస్‌రక్షణను కూడా ఉంచినట్లు తెలిపారు. ఈ ప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకున్నామని మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు. బ్యాంకు ఎటిఎం వద్ద గార్డుగా పనిచేస్తున్న శర్మ మిలిటెంట్ కార్యకలాపాలవల్ల విధులకు హాజరుకావడంలేదు. కాశ్మీరీ పండిట్‌ను హత్యచేయడంపై రాజకీయ పార్టీలుకూడా తీవ్రంగా స్పందించాయి. అవివేకంతో చేసిన పనిగా చెపుతున్నాయి. అచన్‌లోని సంజయ్ పండిట్‌ను కాల్చివేసిన ఘటన కలిచి వేసిందని ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. మిలిటెంట్ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పిడిపి చీఫ్ మెహబూబా ముఫ్తీకూడా బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పండిట్లను రక్షించలేకపోతోందని విమర్శించారు. కుట్రదారులపైనా ఆమె తీవ్రనిరసన తెలిపారు. రాజస్థాన్‌లో ఇద్దరు ముస్లింలను అతివాద ఉగ్రవాదులు కాల్చివేసారని, ఈరోజు మీరు హిందువును కాల్చివేసారని, వారికి మీకూ తేడా ఏముంటుందని మాజీ సిఎం ముఫ్తీ పేర్కొన్నారు. కాశ్మీర్‌లో మైనార్టీల జీవితాలను కేంద్ర ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టివేస్తోందన్నారు. మైనార్టీలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గ్లోబల్ బయోఉత్పత్తి హాబ్‌గా భారత్

### కేంద్ర మంత్రి డా.జితేంద్రసింగ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ వచ్చే ఐదేళ్లలో గ్లోబల్ బయోమాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుతున్నదని, ప్రపంచంలోని టాప్ ఐదు దేశాల్లో ఒకటిగా భారత్ మారుతుందని కేంద్ర బయోటెక్నాలజీశాఖ మంత్రి జితేంద్రసింగ్ పేర్కొన్నారు. బయోటెక్నాలజీ 37వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. భారత్ 2025 నాటికి గ్లోబల్ జీవ ఉత్పత్తుల తయారీహబ్‌గా మారుతుందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వంలో ఇందుకు సంబంధించిన సృజనాత్మక పరిశోధన వాతావరణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధితోకూడిన స్టార్టప్‌లను ప్రోత్సహిస్తోందని, భారీ సంఖ్యలో ఉపాధి, సంపదను సృష్టించే కేంద్రాలుగా ఇకపై స్టార్టప్‌లు కొనసాగుతాయన్నారు. ఆధునిక శాస్త్రీయ విజ్ఞాన యుగంలో స్టార్టప్‌ల ఉనికి భారీగా పెరిగిందని, సమాన వాటా, సమానభాగస్వామ్యంతో పారిశ్రామిక రంగం వీటిద్వారా సుస్థిర అభివృద్ధితో ముందుకెళుతున్నాయన్నారు. ఆతకమనిర్భర్‌భారత్‌తో భారత్ వ్యాక్సిన్ వ్యూహం సఫలీకృతం అయిందని, ఫార్మారంగం, పరిశ్రమలు, విద్యా రంగం భాగస్వామ్యంతోకూడిన కొత్తశకానికి నాందిపలికిందన్నారు. భవిష్యత్తు సవాళ్లను కూడా ఎదుర్కొనేదిశగా ఈ వ్యూహం పనిచేస్తున్నదన్నారు. భారత్ బయో ఎకానమీ ఎనిమిదిరెట్లుపెరిగిందని, ప్రధాని మోడీ ముందుచూపువల్ల పది బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ ఆర్థికవ్యవస్థ 2022 నాటికి 80 బిలియన్ డాలర్లకు పెరిగిందన్నారు. బయోటెక్‌స్టార్టప్‌లు కూడా పెరిగాయన్నారు. ఎనిమిదేళ్లలో 52నుంచి ఇపుడు 5300 స్టార్టప్‌లకు పెరిగాయన్నారు. వీటిలో 1128 బయో టెక్ స్టార్టప్‌లు మరింత అభివృద్ధిపథంలో నడుస్తున్నాయన్నారు. స్వాస్థభారత్‌కు వ్యాక్సిన్ల వృద్ధిలో బయోటెక్నాలజీ విభాగం ఎంతో కీలకపాత్ర పోషించిందని భవిష్యత్తులో కూడా మరింతగా కృషి చేయగలదని మంత్రి ఆకాంక్షించారు.

## ప్రపంచదేశాల్లో 67.96 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

### 68 లక్షలకు చేరువవుతున్న మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.96 కోట్లమందికి కరోనా సోకిన వారిలో 67.97 లక్షలమంది చనిపోయారు. మరో 40,546 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.61 కోట్లమందికి కరోనాసోకి మరో 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6468 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమందిచనిపోయారు. మరో 7754 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 11.97 కోట్లకుపైగా నమోదు కాగా మరో 31.19లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.36 లక్షల మంది చనిపోయారు. మరో 15,525మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.97కోట్ల మందికి పైగా కరోనా కేసులుంటే వారిలో 13.50లక్షలమంది చనిపోయారు. మరో 10,188మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 6.62కోట్లకుపైగా నమోదు కాగా మరో 4.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,576 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,097మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతమవుతున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,076 మందిచనిపోయారు. రికవరీలు1.38కోట్లకుపైగా నమోదుకాగా మరో1,34,825 మంది ఆందోళనకర పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో కొన సాగుతున్నట్లు తేలింది.

## పదోతరగతి విద్యార్థిని కోసం గ్రీన్ కారిడార్!

### కోల్‌కతాలో పరీక్షహాలుకు సమయానికి చేర్చిన అధికారి



**కోల్‌కతా, ఫిబ్రవరి 26:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఓ పదో తరగతి విద్యార్థిని కోసం గ్రీన్‌కారిడార్ ఏర్పాటు చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి..హౌరా వంతెన సమీపంలోని బిజీ రోడ్డుపై ఓ విద్యార్థిని పాఠశాల యూనిఫాంలో ఉంది. ఆమె ఏడుస్తూ సాయం చేయాల్సిందిగా అటుగా వెళ్తున్న వాహనదారులను కోరుతోంది. ఆమె బాధను పట్టించుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఆ హృదయవిదారక దృశ్యం అక్కడే విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సౌవిక్ చక్రవర్తిని కదిలించింది. సమస్య ఏమిటని ఆ విద్యార్థినిని అడిగారు. తాను పదో తరగతి పరీక్ష రాయడానికి వెళ్లాలని, శాయం బజార్‌లోని ఆదర్శ్ శిక్షానికేతన్‌లోని పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి సాయం చేయాలని కోరింది. మీ ఇంట్లో నీకు తోడుగా ఎవరూ రాలేదా? అని సౌవిక్ ఆ బాలికను ప్రశ్నించారు. తన తాత చనిపోవడంతో కుటుంబసభ్యులందరూ అంత్యక్రియల్లో పాల్గొనడానికి వెళ్లారని తెలిపింది. దాంతో, స్పందించిన ఇన్‌స్పెక్టర్ వెంటనే ఆ విద్యార్థినిని తన అధికారిక వాహనంలో ఎక్కించుకున్నారు. పరీక్షా కేంద్రం వరకు గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిందిగా ట్రాఫిక్ కంట్రోల్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 11..30 సమయానికల్లా విద్యార్థినిని పరీక్షా కేంద్రం వద్దకు తీసుకెళ్లారు. దాంతో, ఆ విద్యార్థిని సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకొని ఆరోజు రాయాల్సిన పరీక్ష రాసేసింది. శనివారం ఈ సంఘటన జరిగింది. దీనిపై సౌవిక్ స్పందిస్తూ..నా కూతురు 11వ తరగతి చదువుతోంది. అందుకే ఓ విద్యార్థిని పడేబాధ ఎలా ఉంటుందో అర్థం చేసుకున్నాను. నేను ఆమెను చూసి నప్పుడు 11.20. తక్షణమే స్పందించి 11..30 కల్లా ఆ విద్యార్థినిని పరీక్షా కేంద్రానికి చేర్చాను. ఆమెను అధికారిక వాహనంలో కాకుండా మరో వాహనంలో పంపించొచ్చు. కానీ, ఆమె సమయానికి పరీక్షహాలుకు చేరుకోలేకపోయేది. అందుకే కంట్రోల్‌రూంకు ఫోన్ చేసి గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాలని ఆదేశించాను. మేం బయలుదేరి వెళ్తున్న సమయంలో ఆ విద్యార్థిని చాలా ఆందోళనలో ఉంది. ధైర్యంగా ఉండమని భరోసా ఇస్తూ తీసుకెళ్లాను అని వివరించారు.

### పంజాబ్ పోలీస్ స్టేషన్‌పై ఖలిస్థానీ సానుభూతిపరుల దాడి ఘటన

## సమగ్ర నివేదిక కోరిన కేంద్ర హోంశాఖ



**అమృత్‌సర్, ఫిబ్రవరి 26:** పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లా అజ్‌నాలా పోలీస్ స్టేషన్‌పై ఖలీస్థాన్ సానుభూతిపరులు ఇటీవల మూకదాడి చేసిన ఘటనపై విస్తృత నివేదిక ఇవ్వాలని పంజాబ్ పోలీసులను కేంద్ర హోంశాఖ ఆదేశించింది. దుబాయ్ నుంచి భారత్ తిరిగి వచ్చిన అమృత్‌పాల్‌సింగ్ విషయంలో కేంద్రం నిఘా ఏజెన్సీలను అప్రమత్తం చేసింది. ఇటీవల అమృత్‌పాల్ ఓ సందర్భంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఖలీస్థాన్ ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రయత్నిస్తే ఇందిరాగాంధీకి పట్టిన గతే పడుతుందంటూ అమిత్‌షాను అమృత్‌పాల్ హెచ్చరించారు. పంజాబ్ పరిణామాలపై ఆ రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఇప్పటికే నివేదికలను సిద్ధం చేసి కేంద్ర హోంశాఖకు పంపినట్లు తెలుస్తోంది.

ఖలీస్థానీ సానుభూతిపరుడిగా పేరున్న అమృత్‌పాల్‌సింగ్ ప్రస్తుతం వారిస్ పంజాబ్‌డే అధినేతగా వ్యవహరిస్తున్నారు. గురువారం అతని అనుచరులు ఏకంగా అజ్‌నాలా పోలీస్‌స్టేషన్‌పై మారణాయుధాలతో దాడికి తెగబడ్డారు. ఓ కిడ్నాప్ కేసులో అమృత్‌పాల్‌సహా 30మందిపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఆ కేసు నిందితుల్లో ఒకరైన తూఫాన్‌సింగ్‌ను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్‌ను నిరసిస్తూ అమృత్‌పాల్ అనుచరులు అజ్‌నాలా పోలీస్ కార్యాలయ సముదాయంలోకి తల్వార్లు, తుపాకులతో చొచ్చుకుపోయారు. అంతేగాక అక్కడికో అమృత్ సంచార్ అనే సిక్కుల కార్యక్రమం నిర్వహించేందుకు ఉపయోగించే గురుగ్రంథ్ సాహిబ్ ప్రతి ఉన్న వాహనాన్ని తమతో తీసుకువెళ్లడం ఉద్రిక్తతకు కారణమైంది. ఆ తర్వాత పోలీసులతో జరిగిన సంప్రదింపుల్లో తూఫాన్‌సింగ్ విడుదలకు హామీ తీసుకొని ఆందోళనను విరమించారు. 2022 ఫిబ్రవరిలోవారిస్ పంజాబ్‌డే వ్యవస్థాపకుడు, నటుడు దీప్‌సిద్ధూ మరణించారు. ఆయన తదనంతరం ఆ సంస్థ నిర్వహణ బాధ్యతలను అమృత్‌పాల్ చేపట్టారు. ఆ సంస్థ ద్వారా మరోసారి పంజాబ్‌లో ఖలీస్థాన్ వేర్పాటు ఉద్యమానికి ఆజ్యం పోస్తున్నట్లుగా కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి.

### జి 20 సదస్సు చర్చలను పక్కదారి పట్టించేందుకు

## పాశ్చాత్య దేశాలు విఫలయత్నం చేశాయి: రష్యా విమర్శ

**బెంగళూరు, ఫిబ్రవరి 26:** భారత్‌లో జరిగిన జి 20 ఆర్థిక మంత్రుల సమావేశంలో జరగాల్సిన చర్చలను పక్కదోవ పట్టించేందుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నించాయని రష్యా ఆరోపించింది. ఉక్రెయిన్ సంక్షోభంపై సదస్సు నుంచి సంయుక్త ప్రకటన చేయించేందుకు విఫలయత్నం చేశాయని విమర్శించింది. జి 20 సదస్సును అస్థిరపరిచేందుకు పశ్చిమ దేశాలు సమిష్టిగా ప్రయత్నాలు కొనసాగిస్తుండటం బాధాకరం. ఈ క్రమంలో వారి అజెండాను వేదికపై రుద్దేందుకు యత్నిస్తున్నారు. ఇది కచ్చితంగా బెదిరింపే.. ఉక్రెయిన్ సంక్షోభంపై వారి కోణంలోనే సంయుక్త ప్రకటన ఉండేలా లాబీయింగ్, అల్టిమేటంల ద్వారా బెదిరింపులకు పాల్పడు తున్నారు. వీలైనంత త్వరగా ఈ వినాశకర విధానాన్ని వదిలిపెట్టాలి. బహుకేంద్ర ప్రపంచం లక్ష్యాలను గుర్తించాల్సి అని రష్యా విదేశాంగశాఖ పేర్కొంది. జి 20ని ఆర్థిక వేదికగానే ఉంచాలని, భద్రతకు సంబంధించిన అంశాలను ఈ వేదిక ద్వారా జరిగే చర్చల్లోకి తీసుకురావొద్దని రష్యా స్పష్టం చేసింది.



ఉక్రెయిన్ సంక్షోభంపై సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడంతో సంయుక్త ప్రకటన లేకుండానే బెంగళూర్‌లో శనివారం జరిగిన జి 20 ఆర్థిక మంత్రుల సదస్సు ముగిసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించాలని సదస్సులో పలు దేశాలు అభిప్రాయపడ్డాయి. అందుకు తగ్గట్లు ప్రకటన కూడా రూపొందించాయి.అయితే, రష్యా,చైనాలు దానిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. మరోవైపు జి 20 సదస్సుకు ఆతిథ్య దేశంగా ఉన్న భారత్ కూడా ఉక్రెయిన్ అంశాన్ని ప్రస్తావించడానికి ఇది సరైన వేదిక కాదని అభిప్రాయపడింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 214, మృతి ఒకరు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,86,017

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 214 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,017కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,099మంది కోలుకోగా 2149మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,769కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,548కి చేరగా,79,88,977 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,627కి చేరింది.అందులో 67,57,759మంది కోలుకున్నారు.71,585మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,670చేరింది.అందులో 40,33,120మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,840కి చేరింది. అందులో 35,56,715 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

### 1.1 బిలియన్ డాలర్ల రుణం పొందేందుకు


## ఐఎంఎఫ్ షరతులకు అంగీకరించిన పాక్



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 26:** అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) నుంచి అప్పు పొందేందుకు విధించిన ముందస్తు షరతుల్లో కీలకమైన వడ్డీ రేట్ పెంపునకు పాకిస్థాన్ అంగీకరించింది. మొదట అభ్యంతరాలు తెలిపిన పాక్ గత్యంతరంలేని పరిస్థితుల్లో ఐఎంఎఫ్ విధించిన ముందస్తు షరతులన్నిటికీ అంగీకరించక తప్పలేదు. ఇప్పటికే కొన్ని షరతులకు అంగీకరించిన పాక్..తాజాగా రుణ వడ్డీ రేట్‌ను 17 శాతం నుంచి 19 శాతానికి పెంచడానికి కూడా ఓకే చెప్పింది. దాంతో, 6.5 బిలియన్ డాలర్ల ఉద్దీపన ప్యాకేజీ కింద మొదటి విడతలో 1.1 బిలియన్‌డాలర్ల అత్యవసర రుణంమంజూరుకు మార్గం సుగమం అయింది. రుణానికి సంబంధించి ఐఎంఎఫ్ అధికారులతో జరిగిన వర్చువల్ చర్చల్లో ఈమేరకు అంగీకారం కుదిరినట్లు పాక్ ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రస్తుతం రుణ వడ్డీ 17 శాతం ఉండగా, ఇప్పుడు మరో రెండు శాతం లేదా 200 బేసిస్ పాయింట్లు పెరగనుంది. గతంలో ఈ రుణ వడ్డీ గరిష్ఠంగా 1996 లో 19.5 శాతంగా రికార్డయింది. ఉద్దీపన ప్యాకేజీ కోసం పాకిస్థాన్ గత కొన్ని రోజులుగా ఐఎంఎఫ్‌తో చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలో ఐఎంఎఫ్ విధించిన షరతులకు పాక్ మొదట అంగీకరించలేదు.దాంతో, ఇటీవల పాక్‌కు వచ్చి చర్చలు జరిపిన ఐఎంఎఫ్ అధికారులు ఎలాంటి ఒప్పందాలు చేసుకోకుండానే తిరిగి అమెరికాకు వెళ్లిపోయారు. తాజాగా మరోసారి వర్చువల్‌గా జరిపిన చర్చల్లో వడ్డీరేట్ విషయంలో ఐఎంఎఫ్ విధించిన ముందస్తు షరతుకు పాక్ అంగీకరించింది.

## ఉక్రెయిన్ యుద్ధంలో పెరిగిన నాటో జోక్యం


### రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్



**మాస్కో, ఫిబ్రవరి 26:** ఉక్రెయిన్ వివాదంలో నాటో సభ్యదేశాలు ఎక్కువగా జోక్యంచేసుకుంటున్నాయని, ఆదేశానికి ఆయుధాలను విరాళంగా ఇవ్వడం, నిధులు ఆయుధ సంపత్తిని సమకూరుస్తూ పాశ్చాత్యదేశాలు రష్యాను వేరుచేయాలనిచూస్తున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఆరోపించారు. కోట్లాది డాలర్ల విలువైన ఆయుధాలను ఉక్రెయిన్‌కు ఆ దేశాలు పంపిస్తున్నాయని, వాస్తవానికిఇదే వారి ప్రత్యక్ష భాగస్వామ్యమని ఆయన ఆరోపించారు. దీన్ని బట్టిచూస్తే నాటోదేశాలు ఉక్రెయిన్‌రష్యా యుద్ధంలో రష్యాకు వ్యతిరేకంగా జోక్యంచేసుకుంటున్నాయన్నది తెలుస్తోందని క్యీవ్ ప్రాంతంలో జరిగిన యుద్ధనేరాల్లో వారిప్రమేయం కూడా ఉందన్నారు. మాజీ సోవియట్‌యూనియన్, ప్రస్తుత రష్యన్ సమాఖ్యను విచ్ఛిన్నంచేసే ఏకైక లక్ష్యంతోపాశ్చాత్య దేశాలు పనిచేస్తున్నాయని పుతిన్ ధ్వజమెత్తారు. ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించి ఏడాది పూర్తి చేసిన సందర్భంగా ఒక దేశభక్తిపూరిత కార్యక్రమంలో ఆయన మాస్కోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ కేవలం ఒక్క అమె రికా అభీష్టానికి అనుగుణంగా మాత్రమే ఈ ప్రపంచంలోని పాశ్యాత్యదేశాలు వ్యవహరిస్తున్నాయని స్పష్టం అవుతున్నదన్నారు. వారి ఇష్టానికి అనుగుణంగానే ప్రపంచాన్ని మార్చుకోవాలన్న ఏకైక లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని, అయితే రష్యా మాత్రం తమ పరిస్థితులకు అనుగుణంగా కొనసాగుతుందని ఆత్మరక్షణ కోసం పోరాడుతుందని స్పష్టం చేసారు.

## పాక్‌లో అత్యవసర ఔషధాల కొరత

### నిలిచిపోయిన శస్త్రచికిత్సలు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 26:** పాకిస్థాన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం తాజాగా ఆరోగ్యరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం వల్ల అక్కడి వైద్య వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి ఏర్పడింది. తాజాగా ఆ దేశ ఆస్పత్రుల్లో అత్యవసర ఔషధాల కొరత వేధిస్తోంది. ఫారెక్స్ నిల్వలు సరిపడా లేకపోవడంతో వైద్య సంస్థలు అత్యవసర ఔషధాలను దిగుమతి చేసుకోలేకపోతున్నాయి. స్థానిక ఔషధ కంపెనీలు ముడి సరుకుల కొరత ఏర్పడటంతో తమ ఉత్పత్తులను భారీగా తగ్గించాయి. మందులు, వైద్య పరికరాల కొరత కారణంగా వైద్యులు శస్త్ర చికిత్సలు నిలిపివేయాల్సిన దుస్థితి నెలకొంది.

పాక్ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం..గుండె, క్యాన్సర్, కిడ్నీసహా కొన్ని సున్నితమైన శస్త్ర చికిత్సల కోసం ఆపరేషన్ థియేటర్లలో వినియోగించే మత్తు సంబంధిత ఔషధాల నిల్వలు రెండు వారాలకన్నా తక్కువే ఉన్నాయి. మరోవైపు తమ దిగుమతుల కోసం వాణిజ్య బ్యాంకులు కొత్తగా లెటర్స్ ఆఫ్ క్రెడిట్‌ను జారీ చేయడంలేదని ఔషధ తయారీదారులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితిని సరిదిద్దలేక ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని ఔషధ కంపెనీలు నిందిస్తున్నాయి.

పాక్‌లో ఔషధాల తయారీకి అవసరమైన ముడి సరుకు కోసం 95 శాతంమేర భారత్,చైనాలాంటి దేశాల నుంచి వచ్చే దిగుమతులపైనే ఆధారపడుతోంది. ప్రస్తుతం బ్యాంకుల్లో డాలర్ల కొరత వల్ల చాలావరకు ఔషధాల తయారీదారులు దిగుమతి చేసుకున్న ముడి సరుకును కరాచీ నౌకాశ్రమం నుంచి డెలివరీ చేసుకోలేకపోతున్నారు. ఉత్పత్తి వ్యయం కూడా పెరిగిందని ఔషధ తయారీ సంస్థలు చెబుతున్నాయి. అందుకు కారణం ఇంధన ధరలు పెరగడం, రవాణా ఛార్జీలు పెరగడం, పాక్ రూపాయి విలువ క్షీణించడం కారణాలని ఆ సంస్థలు పేర్కొన్నాయి. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు విపత్తుగా మారకముందే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని పాక్ మెడికల్ అసోసియేషన్ ఇటీవలే విజ్ఞప్తి చేసింది. పాక్‌లోని పంజాబ్‌లో ఔషధ వ్యాపారులు మాట్లాడుతూ..ప్రభుత్వ సర్వే బృందాలు కీలకమైన ఔషధాల కొరతను గుర్తించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు చేశాయన్నారు. ముఖ్యమైన ఔషధాలైన పనాడోల్, ఇన్సులిన్, బ్రూఫెన్, డిస్ప్రిన్, కాల్పోల్, టెగ్రల్, నిమెసులైడ్, హెపామెర్జ్, బస్కోపాన్, రివోట్రిల్, తదితర ఔషధాలు అందుబాటులో లేకపోవడం ఎక్కువ మందిపై ప్రభావం చూపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

## గుజరాత్‌లో మరోసారి భూకంపం

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 26:** గుజరాత్‌లో మరోసారి భూకంపం సంభవించింది. ఆదివారం మధ్యాహ్నం 3.21గంటల సమయంలో రిక్టర్‌స్కేలుపై 4.3 తీవ్రతతో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రాజ్‌కోట్‌కు ఉత్తరవాయవ్యంగా 270 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు సీస్మాలజీ కేంద్రం ప్రకటించింది. భూమిలో పదికిలోమీటర్ల లోతున భూకంపకేంద్రం ఉందని తెలిపింది. ఇప్పటివరకూ నష్టానికి సంబంధించి ఎలాంటి నివేదికలు అందలేదని అధికారులు తెలిపారు. ఉత్తరభారతంలో భూకంపాలు రావడం ఇది మూడోసారి. ఈనెల 22న ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో ప్రకంపనలు సంభవించాయి. భూకంపకేంద్రాన్ని నేపాల్‌లో గుర్తించారు. ఇదేనెల 4న గుజరాత్‌లోని అమ్రేలిలో భూకంపం సంభవించింది. ఉదయం 7.41 గంటలకు 3.2 తీవ్రతతో భూమి కంపించింది.రెండురోజుల వ్యవధిలోనే మూడుసార్లు భూప్రకంపనలు నమోదు కావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.




# పాక్‌స్టేడియంలో దొంగలుపడ్డారు..

## సెక్యూరిటీ కెమెరాల చోరీ

**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో వింత సంఘటన చోటుచేసుకుంది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో పిఎస్‌ఎల్‌మ్యాచ్‌నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసారు. అక్కడ సిసిటివి కేమేరాలు కూడా ఏర్పాటుచేసారు. మ్యాచ్‌లైవ్ టెలికాస్ట్‌కోసం సామగ్రిని కూడా సిద్ధంచేసారు. ఈ విషయం తెలుసుకున్న కొందరికి ఆ సామగ్రిపై కన్నుపడింది. భద్రతకోసం ఉంచిన ఎనిమిది సెక్యూరిటీ కెమేరాలను కొందరు దొంగలు దోచుకెళ్లారు.
వీళ్లు తీసుకెళ్లడం స్టేడియం బయట ఉన్న సిసి కెమేరాల్లో రికార్డయింది. ఈ కెమేరాలతోపాటు మ్యాచ్‌లను లైవ్ టెలికాస్టింగ్‌చేసేందుకు ఉపయోగించే రికార్డింగ్ మానిటర్‌లను కూడా దొంగలు ఎత్తుకెళ్లారు. వీటి విలువ కొన్ని లక్షల్లోనే ఉంటుందని స్టేడియం నిర్వాహకులు చెప్పారు. కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తుప్రారంభించినా నిందితులు ఎవరూ కూడా పోలీసులకు చిక్కలేదు. పిఎస్ఎల్ లీగ్‌లో సెక్యూరిటీ సమస్యలు ఎక్కువ ఉన్నాయి. మ్యాచ్‌లు జరుగుతున్నప్రతిచోటా ఈ సమస్యలు ఎదురవుతున్నాయి. పాక్ సూపర్‌లీగ్ నిర్వాహకులు ప్రభుత్వానికి నయాపైసా కూడా ఇవ్వలేదని తేలింది. దాంతో పంజాబ్‌ప్రభుత్వం ఈమ్యాచ్‌లకు సెక్యూరిటీ ఇచ్చేందుకు నిరాకరిస్తోంది.



# స్వదేశంలో మ్యాచ్‌లకు వైస్ కెప్టెన్ అనవసరం

## టీమిండియా మాజీకోచ్ రవిశాస్త్రి

**న్యూఢిల్లీ:** టీమిండియా బ్యాటర్ కెఎల్‌రాహుల్ కొంతకాలంగా ఫామ్‌కోల్పోయి పరుగులు రాబట్టడానికి ఇబ్బందులు పడుతున్నాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటివరకూ జరిగిన రెండు టెస్టుల్లోను విఫలం అయ్యారు. ఈ క్రమంలోనే మిగిలిన రెండు టెస్టులకు జట్టుని ప్రకటించిన బిసిసిఐ కెఎల్‌రాహుల్ పేరుపక్కన వైస్‌కెప్టెన్ ట్యాగ్ తొలగించింది. ఆబాధ్యతలు మరెవ్వరికీ ఇవ్వలేదు. రోహిత్‌కు ఇపుడు డిప్యూటీగా ఎవరు వస్తారన్న చర్చ నడుస్తోంది.



కొందరు మాజీలు జడేజా పేరుసూచిస్తుంటే మరికొందరు అశ్విన్‌పేరును చెపుతున్నా రు. అయితే స్వదేశంలోజరిగే ఈ సిరీస్‌కు వైస్ కెప్టెన్ అవసరం లేదని భారత మాజీ కోచ్‌రవిశాస్త్రి వెల్లడించాడు. వైస్‌కెప్టెన్ ఫామ్‌లో లేనపుడు తుది జట్టు ఎంపిక క్లిష్టతరంగా ఉంటుందన్నాడు. కెఎల్ రాహుల్ ఫామ్ ఆతడి మానసిక్థితిగురించి జట్టు యాజమాన్యానికి తెలుసని శాస్త్రి అన్నాడు. మంచిఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్‌ని ఎలా ఉపయోగించుకోవాలనేదానిపై టీమ్‌మేనేజ్‌మెంట్ స్పష్టతతో ఉందన్నాడు. టీమిండియాకు వైస్‌కెప్టెన్ అవసరం లేదన్న నమ్మకం ఎప్పుడూ ఉందని,వైస్‌కెప్టెన్ ఆడకపోతే ఆతడి స్థానం ఎవరైనా తీసుకోవచ్చని, స్వదేశంలో మ్యాచ్‌లకు వైస్‌కెప్టెన్ ఉండాల్సిన అవసరం లేదన్నాడు. భారత్‌లో ప్రతిభకు కొదవేలేదని, ఆటగాడు జట్టులో కొనసాగాలంటే నిలకడగా రాణించాలనిచెప్పాడు. ఫామ్‌లో లేనపుడు ఆటగాళ్లు కొంత విరామం తీసుకోవడం మంచిదని విరామంతర్వాత వారు బలంగాపుంజుకునిరాణిస్తారన్నాడు. తాను కోచ్‌గా ఉన్నపుడు ఫామ్‌లో లేనందుకు పుజారాను తప్పించామని, తర్వాత జట్టులోకి వచ్చిన ఆతడు శతకాలు బాదాడని గుర్తుచేసాడు. కెఎల్‌రాహుల్‌ని పక్కనపెట్టామని, అనంతరం బలంగా తిరిగొచ్చి రాణించాడన్నాడు.

# ఒకే ఒక్కపరుగుతో చివరినిమిషంలో గెలుపు

## సౌత్ ఆస్ట్రేలియాపై టాస్మానియా విక్టరీ

**హోబర్ట్:** ఆస్ట్రేలియా వుమన్స్ నేషనల్ క్రికెట్‌లీగ్ ఫైనల్ మ్యాచ్‌లో ఆసక్తికర పరిణామాలు జరిగాయి. మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠతో నడిచింది. దక్షిణ ఆస్ట్రేలియా టాస్మానియా జట్లమధ్య జరిగిన ఈ ఫైనల్‌మ్యాచ్ ఆసాంతం ఉత్కంఠను రేకెత్తించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన టాస్మానియా నిర్ణీత 50 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత వర్షం ఆటంకంతో మ్యాచ్‌ను 47 ఓవర్లకు కుదించి డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో దక్షిణ ఆస్ట్రేలియాకు 243 పరుగుల టార్గెట్ ఇచ్చాడు. ఈ క్రమంలో చివరినిమిషం వరకూ సౌత్‌ఆస్ట్రేలియా గెలుపుదిశగా సాగింది. చివరి ఓవర్‌కుముందుసమీకరణలు మారిపోయాయి. చివరి ఓవర్‌లో దక్షిణ ఆస్ట్రేలియా విజయానికి నాలుగుపరుగులు కావాలి.చేతిలో ఐదు వికెట్లు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సౌత్ ఆస్ట్రేలియా జట్టు గెలుపు ఖాయం అనుకున్నారు. సౌత్ ఆస్ట్రేలియా జట్టు చివరి ఓవర్‌లో ఐదు వికెట్లు నష్టపోయి కేవలం ఒకే ఒక్కపరుగుమాత్రమే చేసి పరుగు తేడాతో ఓటమి పాలయింది. టాస్మానియా బౌలర్ కోయటే ఆఖరి ఓవర్‌లో మ్యాజిక్‌చేసింది. కేవలం ఒక్కపరుగు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీయడంతోపాటు రెండురనౌట్లుచేసి తన జట్టును వరుసగా రెండో ఏడాదికూడా ఛాంపియన్‌గా నిలిపింది.



# అశ్విన్‌ను ఊరిస్తున్న అరుదైన రికార్డు

**ఇండోర్:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ మూడో టెస్టులో స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను అరుదైన రికార్డు ఊరిస్తోంది. ఈ ట్రోఫీలో అశ్విన్‌మరో తొమ్మిది వికెట్లు తీస్తే అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా ఈట్రోఫీలో రికార్డుసాధిస్తాడు. ఇప్పటివరకూ ఈరికార్డులో అనిల్‌కుంబ్లే 111 వికెట్లతో టాప్‌లో ఉన్నాడు. కానీ ఇప్పటికే బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో 103 వికెట్లుతీసిన రవిచంద్రన్ అశ్విన్ మరో తొమ్మిది వికెట్లు తీసి అనిల్‌కుంబ్లే రికార్డునుబ్రేక్‌చేసేందుకు పట్టుదలతో ఉన్నాడు. అశ్విన్,జడేజా వ్యక్తిగత రికార్డుల్ని ఎక్కువ పట్టించుకుంటారని కెప్టెన్‌రోహిత్‌శర్మ ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. నాగ్‌పూర్‌వేదికగా జరిగిన తొలిటెస్టులో అశ్విన్ ఎనిమిది వికెట్లు తసీప్తే భారత జట్టు ఇన్నింగ్స్ 132 పరుగులతేడాతో విజయం సాధించింది. ఢిల్లీ టెస్టులోనూ అశ్విన్ ఆరువికెట్లు తీస్తే టీమిండియా ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఇండోర్‌పిచ్‌కూడా స్పిన్‌కు అనుకూలించినా అశ్విన్‌ను ఎదుర్కోనడం ఆసీస్ బ్యాటర్లకు కష్టమే. దానికతోడు నాలుగు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే 0:2తో వెనకబడిన ఆసీస్‌జట్టు ఒత్తిడిలో ఉంది. ఇప్పటికే నలుగురు ప్యేలర్లు స్వదేశానికి వెళ్లిపోయారు. పాట్‌కమిన్స్, డేవిడ్ వార్నర్, జోష్ హేజిల్‌వుడ్‌లు, స్పిన్నర్ ఆస్టిన్ ఆగర్‌లు వెనక్కిపోయారు.

# అరుదైన రికార్డుకు చేరువగా రోహిత్‌శర్మ



**న్యూఢిల్లీ:** భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన రికార్డుముంగిట ఉన్నాడు. ఆస్ట్రేలియాతో ప్రస్తుతం బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో టీమిండియా తలపడుతుండగా ఇప్పటికే ముగిసిన తొలిరెండు టెస్టుల్లోనూభారత్ గెలిచింది. ఇక మూడో టెస్టుమ్యాచ్ ఇండోర్‌వేదికగా మార్చి ఒకటిన ప్రారంభం కానుంది. మూడో టెస్టులోభారత్‌జట్టు గెలిస్తే కెప్టెన్ రోహిత్‌శర్మ ఖాతాలో అరుదైన రికార్డు చేరుతుంది. భారత జట్టు పగ్గాల్ని కోహ్లీనుంచి అందుకున్న రోహిత్‌శర్మ ఇప్పటివరకూ నాలుగు టెస్టుల్లో టీమిండియాని నడిపించాడు. నాలుగు టెస్టుల్లోను భారత్ జట్టు విజయం సాధించింది. ఇండోర్‌టెస్టుమ్యాచ్ ఐదోదికాగా ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత క్రికెట్ చరిత్రలో కెప్టెన్‌గా ఐదు టెస్టుల్లో విజయాలు సాధించిన తొలి క్రికెటర్‌గా రోహిత్‌శర్మ రికార్డుసాధిస్తాడు. మాజీ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, మహేంద్రసింగ్‌ధోనీ, విరాట్‌కోహ్లీకి ఈరికార్డుసాధ్యం కాలేదు. రోహిత్‌శర్మ సాధిస్తే ఆతడే నంబర్‌వన్ రికార్డు హోల్డర్‌గా ఉంటాడు. భారత్ జట్టు ఇప్పటికే 2:0తో ఆధిక్యంలో ఉంది. తొలిరెండు టెస్టుల్లో భారత స్పిన్నర్లు జడేజా, అశ్విన్ దెబ్బకి ఆస్ట్రేలియా బ్యాటర్లు విలవిల్లాడారు. ఇండోర్‌పిచ్‌కూడా స్పిన్‌కు అనుకూలించే సూచనలున్నాయి. దాంతో ఈమ్యాచ్‌లోనూ టీమిండియానే గెలుస్తుందన్న అంచనాలు ఎక్కువయ్యాయి.

# ఉజ్జయిని దేవాలయంలో రాహుల్ పూజలు



**ఇండోర్:** ఫామ్‌లేక సతమతం అవుతున్న టీమిండియా స్టార్ ఓపెనర్ కెఎల్‌రాహుల్ దేవాలయాలు సందర్శిస్తున్నాడు. గడ్డుపరిస్థితులనుంచి బైటపడేందుకు పూజలుచేస్తున్నాడు. బాలివుడ్‌స్టార్ సునీల్‌శెట్టికుమార్తె అతియాశెట్టిని పెళ్లాడిన రాహుల్ తన ఫామ్‌లేమిపై నిరాశతో ఉన్నాడు. ఢిల్లీ టెస్టు మూడురోజుల్లోనే ముగియడంతో భారత ఆటగాళ్లకు బిసిసిఐ ఆరురోజులు విశ్రాంతి ఇచ్చింది. దీనితో రాహుల్ తన ఫ్యామిలీతో గడుపుతున్నాడు. సతీమణి అతియాశెట్టితోకలిసి ఇండోర్‌క సమీపంవలోనే ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయాన్ని దర్శించుకున్నాడు. రాహుల్ అతియాతోపాటు కుటుంబసభ్యులు కూడా పాల్గొన్నారు. తెల్లవారుఝామున శివుడికి ఇచ్చే భస్మ హారతిలో రాహుల్ అతియా దంపతులు పాల్గొన్నారు. నవగ్రహాల పూజలుకూడాచేసారు. ఇండోర్‌వేదికగా మార్చి ఒకటినుంచి మూడో టెస్టుప్రారంభం అవుతుంది. రాహుల్‌కు చివరిఛాన్స్‌గా తుదిజట్టులోకి తీసుకోనున్నారు. ఈ మ్యాచ్ విఫలం అయితే రాహుల్‌కెరీర్‌ప్రమాదంలోపడినట్లే. దక్షిణాఫ్రియాలోని సెంచూరియన్ వేదికగా సెంచరీచేసిన తర్వాత రాహుల్ ఒక్క ఇన్నింగ్స్‌కూడా చెప్పుకోదగిన రీతిలో లేదు. ఆ మ్యాచ్తర్వాత రాహుల్‌సగటు 15.90 మరీ దారునంగా ఉంది. గడచిన పది ఇన్నింగ్స్‌లో రాహుల్ కనీసం 30 పరుగులుకూడాచేయలేదు.

# ఐపిఒకు మీషో మెగా ప్లాన్..


**ముంబై, ఫిబ్రవరి 26:** ఇ-కామర్స్ రంగంలో దేశీయ సంస్థ మీషో వేగంగా ముందుకు సాగుతోంది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఈ స్టార్టప్ విజయవంతంగా వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఫండింగ్ వింటర్ కారణంగా దేశంలోని స్టార్టప్ కంపెనీలు ప్రస్తుతం ఫండింగ్ క్రంచ్




ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలో మీషో చివరగా నిధుల సేకరణ దాదాపు 15 నెలల క్రితం సెప్టెంబరు 2021లో నిర్వహించింది. అప్పట్లో ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, బి కేపిటల్ గ్రూప్ నేతృత్వంలో 570 మిలియన్ డాలర్లు సిరీస్ ఎఫ్ రౌండ్‌ను సేకరించింది. దీనికి ఆరు నెలల ముందు సిరీస్ ఇ రౌండ్ కింద సాఫ్ట్ బ్యాంకు విజన్ ఫండ్ నేతృత్వంలో 300 మిలియన్ డాలర్లను సేకరించింది. ఫండింగ్ శీతాకాలం మధ్య బెంగళూరుకు చెందిన మీషో తన తదుపరి రౌండ్ నిధుల సమీకరణ కోసం ముఖ్యంగా చివరి దశ డీల్స్ విషయంలో కంపెనీ సహ వ్యవస్థాపకుడు, సిఇఒ విదిత్ ఆత్రే నిరుత్సాహంగా ఉన్నారు. అయితే ప్రస్తుతం మీషో ఒక రౌండ్ నిధుల కోసం ఈక్విటీ మార్కెట్ నుంచి సేకరించే అవకాశం ఉందని ఆత్రే అన్నారు. అయితే వీలైనంత త్వరగా లాభదాయకత సాధించాలనేది కంపెనీకి 2023లో ఉన్న లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఇది జరిగితే బయటి నుంచి నిధులను సేకరిం ప్రయత్నించాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. 2021లో తమకు అవసరమైన దానికంటే ఎక్కువ డబ్బును సేకరించడం తమ అదృష్టమని ఆయన వెల్లడించారు. కావాల్సిన దానికంటే ఎక్కువ నిధులు బ్యాంకుల్లో ఉన్నాయని, వాటితో వ్యాపారాన్ని ఆరోగ్యకరంగా నిర్వహించగలమని స్పష్టం చేశారు. రానున్న కాలంలో తదుపరి రౌండ్ నిధులను ఐపిఒ రూపంలో చాల్సిన అవసరం చాలా తక్కువగా ఉంటుందని వివరించారు. ఇ-కామర్స్ స్టార్టప్ మీషో దేశీయ, గ్లోబల్ ఇన్వెస్టర్ల నుంచి అత్యధి కంగా ఒక బిలియన్ డాలర్ల వెంచర్ కేపిటల్‌ను సేకరించిన స్టార్టప్‌లలో ఒకటిగా ఉంది. ఆగస్టు 2019-సెప్టెంబరు 2021 మధ్య కాలంలో కంపెనీ విలువ 700 మిలియన్ డాలర్ల నుంచి 4.9 బిలియన్లకు చేరుకుంది. అయితే కంపెనీ ప్రస్తుతం లాభదాయకంగా మారినవెంటనే ఐపిఒకు వెళ్లేందుకు సిద్ధంగా ఉందని సమాచారం. రానున్న కొన్ని నెలల్లోనే కంపెనీ లాభదాయకతమైనదిగా మారుతుందని యాజమాన్యం ఆశిస్తోంది.

# టెలికంలోనూ ఉద్యోగుల కోత షురూ

**ముంబై, ఫిబ్రవరి 26:** ఆర్థిక మాంద్యం భయాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు కూడా ఉద్యోగులను తొలగించక తప్పని పరిస్థితి నెలకొందని చెబుతున్నాయి. ఖర్చులను తగ్గించుకునేందుకు కంపెనీలు నానా బాధలు పడుతున్నాయి. ఐటి సంస్థలే కాకుండా ఇతర రంగాలకూ ఈ ట్రెండ్ విస్తరిస్తోంది. తాజాగా ఈ లిస్టులోకి మరో కంపెనీ వచ్చి చేరింది. 8వేలకు పైగా సిబ్బందిని సాగనంపనున్నట్లు ప్రకటించింది. భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించనున్నట్లు టెలీకమ్యూనికేషన్ పరికరాల తయారీ సంస్థ ఎరిక్సన్ తెలిపింది. ఖర్చులు తగ్గించుకునే చర్యల్లోభాగంగా ప్రపంచవ్యాప్తంగా 8,500 మంది సిబ్బందిని ఇంటికి పంపనున్నట్లు వెల్లడించింది. ఇందులో అదనంగా స్వీడన్‌లోని తన శ్రామిక శక్తిలో దాదాపు 1,400 మందిని తీసివేయాలని చూస్తున్నట్లు చెప్పింది. ఇప్పటివరకు టెక్ కంపెనీల నుంచి ఎక్కువగా వింటున్న లేఆఫ్‌లు, ప్రస్తుతం టెలికం పరిశ్రమకూ వ్యాపించినట్లు అర్థమవుతోంది. 'ఆయా దేశాల్లోని స్థానిక చట్టాలను అనుసరించి ఉద్యోగుల తొలగింపు కొంత భిన్నంగా ఉంటుంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లోని సిబ్బందికి విషయం తెలిపాం' అని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్జే ఎఖోల్మ్ తన మెమోలో తెలిపారు. వరుసగా నాలుగవ త్రైమాసికం లోనూ సంస్థ ఆదాయం అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. 5జి పరికరాల అమ్మకాల్లో అధిక మార్జిన్ ఉన్న అమెరికాలోనూసేల్స్ మందగించాయి. తద్వారా ఈయేడాది చివరి నాటికి 880 మిలియన్ డాలర్ల ఖర్చు తగ్గించుకోవాలని కంపెనీ చూస్తోంది. ఇందులో భాగంగానే లేఆఫ్‌ల నిర్ణయం తీసుకుంది. ఖర్చులను తగ్గిం చుకోవడం కోసం ఉద్యోగుల సంఖ్యను కుదించడంతో పాటు కన్సల్టెంట్లు, రియల్ ఎస్టేట్ విభాగాల్లోనూ పొదుపు చర్యలు ప్రారంభించినట్లు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కార్ల్ మెల్లాండర్ గతంలో తెలిపారు.




# వాణిజ్యం


# ఇన్వెస్టర్లకు లాభాలు పంచిన మల్టీబ్యాగర్

**ముంబై, ఫిబ్రవరి 26:** స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లు, స్టాక్ స్ప్లిట్, మధ్యంతర డివిడెండ్ వంటివి అందిస్తుంటాయి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు బలమైన లాభాలను అందిస్తాయి. అలాంటి కోవకు చెందినదే జ్యోతి రెసిన్స్ అండ్ అడెసివ్స్ లిమిటెడ్ స్టాక్. ఈ స్మాల్‌క్యాప్ కెమికల్ స్టాక్ ఇటీవల 2:1 నిష్పత్తిలో బోనష్ షేర్లను జారీచేసింది. అంటే ఒక్కో షేరుకు రెండు బోనస్ షేర్లను అందించింది. యేడాది కాలంలో భారతీయ స్టాక్ మార్కెట్ సృష్టించిన మల్టీబ్యాగర్ స్టాక్‌లలో జ్యోతి రెసిన్ షేర్ కూడా ఒకటి. ఈ స్మాల్‌క్యాప్ కెమికల్ స్టాక్ ధర ఈ కాలంలో రూ.535 స్థాయి నుంఇచ రూ.1281 స్థాయికి పెరిగింది. దీంతో పెట్టుబడిదారులు 140శాతం రాబడిని పొందారు. గడచిన ఐదేళ్ల కాలాన్ని గమనిస్తే స్టాక్ ధర రూ.22.55 నుంచి రూ.1281 స్థాయికి చేరుకుంది. అంటే ఈ కాలంలో ఏకంగా 5600 శాతం రాబడిని అందించింది. అలాగే దశాబ్దకాలాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లయితే స్టాక్ ధర రూ.3.25 స్థాయి నుంచి రూ.1281 స్థాయికి పెరిగింది. అంటే దీర్ఘకాలం పెట్టుబడినికొనసాగించిన వారికి స్టాక్ 39,300 శాతం రాబడిని అందించింది. బిఎస్ఇ అధికారిక వెబ్‌సైట్ సమాచారం ప్రకారం కెమికల్ మల్టీబ్యాగర్‌స్టాక్ సెప్టెంబరు 8, 2022న 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను జారీచేసింది. 10యేళ్ల కిందట ఎవరైనా ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో లక్షరూపాయలు ఇన్వెస్ట్ చేసే దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉంటే వారికి రూ.3.25 చొప్పున 30,769 షేర్లు ఉండేవి. దానిపై కంపెనీ ఇచ్చిన బోనస్ కలుపుకుంటే మొత్తం షేర్ల సంఖ్య 92,307కి చేరుకుంటుంది.



# భారత్‌లోకి మరో ఇ-కామర్స్ దిగ్గజం

**ముంబై, ఫిబ్రవరి 26:** భారత్‌లోకి మరో ఇ-కామర్స్ దిగ్గజం అడుగుపెట్టిం ది. లిస్బన్ కేంద్రంగా నడిచే జూమ్ భారత్‌లోని ఎనిమిది నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించింది. ముంబై, న్యూఢిల్లీ, ఇండోర్, సూరత్, జైపూర్, రూర్కీ, లుథియానాలలో స్థానిక వ్యాపారులు, ఎగుమతిదారుల కోసం ఒక వేదికను ప్రారంభించింది. ఇందులో ఇప్పటికే 350 మందికిపైగా వ్యాపారులు నమోదు చేసుకున్నారు. వీరిలో సగం మంది డైరెక్ట్ టు కస్టమర్ వ్యాపారాల్లో ఇంతకుముందు ఎప్పుడూ తమ ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్‌లో విక్రయించలేదు. వారంతా ఇప్పుడు జూమ్ ద్వారా మొదటిసారి అంతర్జాతీయ మార్కెట్‌లను చేరుకోగలిగారని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఫ్యాషన్, జ్యుయెల్లరీ, క్రిస్టల్ హీలింగ్, హెల్త్ అండ్ బ్యూటీ, హెల్త్ సప్లిమెంట్స్, స్కిన్ కేర్, హెయిర్ కేర్, ఉమెన్స్ ఫ్యాషన్, యాక్సెసరీస్ వంటి విభాగాల్లో ఉత్పత్తులను అందిస్తోన్న




ఈ జూమ్ కంపెనీ భారత్‌లో హెల్మెట్‌లు, కవచాలు, తేనెటీగల పెంపకందారుల ఉత్పత్తులు, గుర్రాలకు జీనులు, వివిధ రకాల రత్నాలు, తివాచీలు, సాంప్రదా య వస్త్రాల వంటి ఉత్పత్తుల విక్రయాలను ప్రారంభించింది. తాము 2022 ప్రారంభం నుంచే భారత్‌లోని వ్యాపారులతో అనుసం ధానం కోసం ప్రయత్నిస్తున్నామని, ఇందులో పూర్తిగా విజయవంతం కాకపోయినప్పటికీ టాప్-5 కొత్త కంపెనీలలో ఒకటిగా నిలిచామని కంపెనీ ఆసియా-పసిఫిక్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ తెలిపారు. జూమ్ ఇ-కామర్స కంపెనీని 2016లో లాట్వియాలో స్థాపించారు. 2023 నాటికి భారత్ ఈ సంస్థకు టాప్2 గ్లోబల్ మార్కెట్‌గా నిలుస్తుందని, దీని బీటూసీ ఇ-కామర్స్ మార్కెట్ విలువ 2023 నాటికి 25.8 శాతం వృద్ధితో 5.57 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని గ్రాండ్‌వ్యూ రీసెర్చ్ అంచనా వేసింది.

# 2వేల మంది ఉద్యోగులను నియమిస్తున్న మెట్రో బ్రాండ్స్!

**ముంబై, ఫిబ్రవరి 26:** దేశీయంగా ఉద్యోగుల తొలగింపుల ట్రెండ్ కొనసాగుతున్న వేళ ప్రముఖ ఫుట్‌వేర్ కంపెనీ మెట్రో బ్రాండ్స్ వేలాది మంది ఉద్యోగులను నియమించుకోనున్నట్లు ప్రకటించింది. అందులో భాగంగా 2025 నాటికి కంపెనీ ప్రారంభించబోయే కొత్త స్టోర్లలో కంపెనీ 1500-2000 మంది సిబ్బందిని తీసుకుంటామని మెట్రో బ్రాండ్స్ సిఇఒ ఓ ప్రకటనలో తెలిపారు. గతేడాది చివరి నాటికి తాము దేశవ్యాప్తంగా 720 స్టోర్లను, సుమారు 4000 మంది ఉద్యోగులను కలిగి ఉన్నాం. కొత్తగా ఏర్పాటుచేసే స్టోర్ల కోసం ఎక్కువ మంది బ్యాక్ ఆఫీస్ సిబ్బంది అవసరం ఉంటుందని సిఇఒ నిస్సాన్ జోసెఫ్ అన్నారు. అధిక ఖర్చుకు వెనకాడని వినియోగదారులు, వారి వ్యయం పెరగడం వంటి అంశాలు మెట్రో బ్రాండ్ అమ్మకాల వృద్ధికి దోహదపడుతున్నాయని ఆయన తెలిపారు. గత డిసెంబర్ ఆఖరు నాటికి ఈ ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల కాలంలో కంపెనీ ఆదాయం 68శాతం పెరిగింది. దేశీయంగా మధ్యతరగతి కుటుంబాల ఆదాయంలో పెరుగుదలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో వినియోగదారుల నుంచి కొనుగోళ్లు పెరుగుతాయని, అందుకు అనుగుణంగా కొత్త స్టోర్ల ఏర్పాటు ప్రణాళిక వేగవంతం చేయాలని భావిస్తున్నట్లు జోసెఫ్ వెల్లడించారు. ముఖ్యంగా చిన్న నగరాలపై తాము దృష్టిసారిస్తామని ఆయన పేర్కొన్నారు.




# ఎస్‌బిఐ యోనో యూజర్లపై సైబర్ హ్యాకర్ల నజర్

**ముంబై, ఫిబ్రవరి 26:** భారతీయ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తమ వినియోగదారులపై సైబర్ నేరగాళ్లు వల విసురుతున్నారు. ముఖ్యంగా ఎస్‌బిఐ యోనో యాప్ వాడుతున్న వారిని టార్గెట్ చేశారు. యోనో విషయంలో వచ్చే సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి)సూచించింది. ప్రియమైన ఎస్‌బిఐ వినియోగదారుడా, మీ యోనో ఖాతా బ్లాక్ అవుతుంది. పాన్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవాలని ఈ కింద లింక్‌ను క్లిక్ చేయండి అంటూ మోసపూరిత సందేశాలను పంపుతూ ఎస్‌బిఐ వినియోగదారులను సైబర్ మోసగాళ్లు టార్గెట్ చేస్తున్నారని పేర్కొంది. ఇటువంటి సందేశాలు, ఇ-మెయిల్స్‌కు స్పందించవద్దని సూచించింది. సైబర్ నేరగాళ్లు పంపే ఈ సందేశాల్లోని లింక్స్ ఓపెన్ చేస్తే ఖాతాలో డబ్బులు మాయం అవుతాయని తెలిపింది. ఇలాంటి సందేశాలు వస్తే వెంటనే రిపోర్ట్‌డాట్‌పిషింగ్‌ఎస్‌బిఐడాట్‌కామ్‌డాట్‌ఇన్‌లో రిపోర్ట్ చేయాలని పిఐబి ప్రజలకు సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఖాతా నంబర్, పాస్‌వర్డ్‌లు, ఒటిపి సహా ఇతర సున్నిత, వ్యక్తిగత సమాచారిన్న మెసేజ్‌ల రూపంలో పంపొద్దని ఎస్‌బిఐ చెబుతోంది. సైబర్ నేరగాళ్లు తమ లింక్స్ ద్వారా ఖాతాదారుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి మోసం చేస్తారని తెలిపింది. ఏదైనా సైబర్ నేరం గురించి నేరుగా ఫిర్యాదు చేయాలంటే 1930 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పవచ్చని తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.